# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

A Literary Magazine
from The Telugu Fine Arts Society, Inc.





Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage



March 1994



**Address Correction Requested**

# తెలుగు జ్యోతి

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

******************************
సంపుటి:11 మార్చి 1994 సంచిక:3
******************************

తెలుగు కళా సమితి



**Board of Trustees 1993 & 1994**

*President*
Mr. Satyam Srikonda
26 Taylor Ave.
Hawthorne, NJ 07506
P: (201) 427-4047
F: (201) 423-4459

*Vice President*
Dr. Sri Sailam Vardha
P: (908) 780-5642
F: (908) 780-6401

*Secretary*
Dr. Srinivasa K. Rao
1579 Rhinelander Ave. #4P
Bronx, NY 10461
P & F (718) 792-6210

*Treasurer*

**Committees**

*Annual Events*
Mr. Manohar N. Rao
(908) 382-8481

*Membership Services*
Mr. Vaikunta M. Gulivindala
(718) 956-5973

*Special Programs*
Dr. Krishnamurthy Guda
(908) 921-2455

*Community Affairs*
Mrs. Nirmala Kocherlakota
(908) 302-1063

*Youth Activities*
Mr. Ramakanth P. Rao
(201) 691-6959

*Editor, Telugu Jyothi*
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


గీతోపదేశం

## మామాట

పశువులను శిశువులను కూడా ఆనందింపజేసేది సంగీతం అని నానుడి. రాగ లయ తాళబద్ధమైన పాటగాని, పద్యంగాని పది కాలాలపాటు నోట్లో నానుతుంది. నలభై ఏళ్ళ క్రితం తెలుగు మాస్టారు కంఠతా పట్టించిన ఉత్పలమాలలు, మత్తేభాలు, శార్దూలాలు ఇప్పటికీ జ్ఞాపకం ఉన్నాయి – వాటికొక గమకం, పలికేతీరు, ఉంది కాబట్టి. అలాగే బైజూ బావరా పాటలు ఎప్పుడూ కర్ణపేయంగానే ఉంటుంది. అయితే వాటిని అర్థం చేసుకోవాలంటే, కొంత ప్రయత్నం తప్పదు. ఇక్కడివాళ్ళు ఇంగ్లీషు తరహాలో మాట్లాడాలని తహతహ పడుతూ సాధించడంలేదూ, అలాగే సంగీతం కూడా సాధనవల్ల వంటపడుతుంది. కర్ణాటక సంగీతం పాండ్యరాజుల చలువ వలన దక్షిణభారతంలో నిలద్రొక్కుకుంది. త్యాగరాజస్వామికన్నా ముందే ఈ సంగీతం వ్యాప్తిలో ఉన్నా, ఆయన ఈ సంగీతానికి రూపమునిచ్చి, గ్రహణసాధ్యము చేశారు. ఆయన పూర్వీకులు తెలుగుదేశం నుండి వలసవెళ్ళిన కారణంగానో, లేక తెలుగు అజంతభాష కావడం వల్ల సంగీత బాణీకి సరిపోవడం చేతనో, కర్ణాటక సంగీతంలో తెలుగుభాష గట్టిగా చోటుచేసుకుంది. సంగీతానికి భాషతో ప్రమేయంలేదని, రాగయుక్తంగా పాడుతే మనసుకు మార్దవంగా ఉంటుందని తెలుగేతరులు చక్కగా నిరూపించారు. భాష రాకపోయినా, అర్థం కాకపోయినా కనీసం ఒక త్యాగరాజుని కీర్తన ఆలాపించని, వినని తమిళులు ప్రపంచంలో ఎక్కడా లేరంటే అతిశయోక్తి కాదేమో! ఈ సంగీత ప్రక్రియ తమిళదేశంలో వ్యాప్తి చెందటంమూలాన తమది కాదు అనిపించటంవల్లనో, చాలా సంవత్సరాలు మహమ్మదీయ పరిపాలనలో ఉండడం వల్లనో, ఎన్నోయేండ్లుగా సంయుక్త మద్రాసు రాష్ట్రపరిపాలనలో ఉండి వారిని కొంచెం సవతి దృష్టితో చూడడంవల్లనో తెలుగువారికి ఈ సంగీత ప్రక్రియమీద మోజుపోయింది. తెలుగేతర వాగ్గేయకారులు చాలామంది తెలుగు నేర్చుకుని అందులో కీర్తనలు రచించారు. అయితే నవీన ఆంధ్రదేశంలో ఈ సంగీతానికి పోషణ లేదు. అమెరికాలోనూ అంతే. సంగీత కచ్చేరీలలో తెలుగువారిని వ్రేళ్ళమీద లెక్కపెట్టుకోవచ్చును. తెలుగుగాయకుడు ఎంత గొప్పగా నేర్చుకుని పాడినా, తమిళుల ఆదరణలేనిదే కీర్తి సంపాదించుకోలేడు. ఇంతకుముందు కచ్చేరీ త్యాగరాజుని కీర్తనలేనిదే ఉండేదికాదు. ఇప్పుడు పూర్తి తమిళకచ్చేరీలు (అందులోకూడా త్యాగరాజుని కీర్తనలను తమిళములో అనువాదంచేసి, మకుటం తీసేసి కూడా పాడుతున్నారు) ఏర్పాటవుతున్నాయి. అందులో తప్పులేదు. ఎంతకాలమని భాష రాకపోయినా, అర్థంకాకపోయినా ఆదరిస్తారు? అసలు వాళ్ళకే పట్టనప్పుడు. ఇలా ఆలోచించినప్పుడల్లా ఏదో అపురూపవస్తువు చేజారిపోతున్నదనిపిస్తుంది. ఈ సంచికలో వ్యాసాలను చదివి కొంతమందైనా 'క్రొత్త' తెలుగువారు ఈ సంగీతవ్యాప్తికి దోహదంచేస్తారేమోనన్న తాపత్రయం మాది.

ఇట్లు,....

మీ నేస్తం...కి.ర.

## విషయ సూచిక


1. మామాట ........................................ 2
2. వీణ....వ్యాసం...అంబరావు ........................ 3
3. From the President ................................ 5
4. జారుడు మెట్లు..కథ..దేవరకొండ గంగాధరరామారావు ..... 7–9
5. ఆరాధన..గేయం...ఎన్.ఎస్.ఎన్. మూర్తి ................ 9
6. నా అశక్తత..గేయం...టి.ఎస్. లక్ష్మీ మోహన్ ............ 9
7. 20 qns. of the month....KVR ........................ 11
8. సంగీత త్రిమూర్తులు....వ్యాసం..ఎన్.సి. త్రివేణి ......... 12,13
9. మెఱపులు.....వేమూరి వేంకటరామనాథం ................. 15
10. వాగ్గేయకారులు....వ్యాసం....శొంఠి శారదాపూర్ణ ........ 16,17
11. మంచి మనిషి...గేయం...డి. రామకృష్ణయ్య ............. 16
12. వజ్రాలరేఖ...గేయం...రాజ్యలక్ష్మీ రంగారావు ............. 16
13. అంతా మిథ్య...గేయం....సుదర్శన్ రాజ్ ................ 17
14. A Step in the Right Direction ...................... 19–22
15. నాటిక పోటీలు ................................... 23
16. శ్రీ ద్వారం నాయుడుగారు....శొంఠి శారదాపూర్ణ ......... 24,25
17. పాటల పిచ్చి (పిచ్)....స్కెచ్...బేతనపల్లి బోస్ ......... 26,27
18. మంచు ముత్యాలు....గేయం.....టి.వి.యస్. క్షీరసాగర్ ....... 27
19. వేగేశ్న స్కూలు విశేషాలు ........................... 29
20. త్రిమూర్తుల కీర్తనలు ................................ 29
21. Matrimonials ....................................... 31
22. తిరుపతి....గేయం....శ్రీనివాస్ ......................... 31
23. వెన్నెల ఏడ్చింది....గేయం....ఆకెళ్ళ సత్యమూర్తి ......... 31
24. వ్యర్థత్యాగం....కథ...మల్యాల పుష్పలత .................. 32
25. Application Form .................................. 32
26. కానుక...కథ...సత్యం శంకరమంచి ..................... 35
27. నా పాట.....గేయం....దూసి ధర్మారావు ................ 35
28. నేర్చుకో....గేయం....సన్నపురెడ్డి ............... 36 – 38
29. భీషణ ప్రతిజ్ఞ...గేయం...కనకారావు సలాది .............. 38
30. Answers to 20 Questions .......................... 39



**EDITORIAL COMMITEE:** Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.


================================

# వీణ

అంబ రావు, Hyderabad, AP

వీణ భారత దేశం వాయిద్యం. సరస్వతీదేవి చేతిలో అందరూ చూసేవుంటారు. వీణ పనసచెక్కతో చేస్తారు. మొత్తం ఏడు తీగల వాయిద్యం. వీణ వాయిద్యము వేదఘోషతో సమానము. ధ్యానమునకు చాలా చేయూతనిచ్చును. సాధారణంగా దేవాలయములోను నాట్యమునకు ఎక్కువ వుపయోగించేవారు.

ఏడు తీగలలో మూడు తాళమునకు,

మొదటి తీగ సారణి (స) జ్ఞానశక్తిని ఇచ్చేది – ఋగ్వేద.

రెండవ తీగ పంచమ (ప) క్రియాశక్తి – యుజుర్వేద.

మూడవ తీగ మందర ఇచ్ఛాశక్తి – సామవేదం యొక్క శక్తి

నాలుగవ తీగ అనుమందర – అథర్వణ వేద

మొత్తం 83 రకముల వీణల్లో దక్షిణభారతంలో సరస్వతీవీణ మాత్రం వాయిస్తారు.

వీణలో దశవిధ గమకాలు వున్నవి.

కంపితం

లీన

ఆంధోళిత

తీరుపు (స్వరభావ,)

ప్రత్యాహత: అవరోహణ త్రిప్పి వాయించేది

ఖండింపు అవరోహణనే మధ్య స్వరాన్ని కొంచెం పలికించడము

(మగరి) (పరి) (పగరి)

వాలి: ఒక స్వరంలోంచి ఇంకొక స్వరం లాగటం

అవరోహణ జారు: మొదటి స్వరం నుండి అదే మెట్టు మీద 'ప ద ని

స' పలికించటం పైనుండి 'స' కు జారటము

ఆరోహణ జారు: – ఒకే మెట్టులో 'రి మ గ రి'

స్ఫురిత: 'సస రిరి' వేళ్ళు మెట్టుమీద స్పష్టంగా వేయటం

వీణ టెక్నిక్

మీటలు:

కొట్టు మీటు

కత్తిరి మీటు

స్వర మీటు

రంజక మీటు

వీణ యొక్క విశేషము – నాలుగు వేదములలో సమానము. బొబ్బిలి, నూజివీడు, తంజావూరు, మైసూరు, తిరువనంతపురము వీణ చేసే చోట్లు. అఖండ వీణ ఒకే ముక్కతో చేస్తారు. వీణకి తానం చాలా ముఖ్యము. శ్రావ్యంగాను వుంటుంది. తానంలో కూడా అనేకరకాలు వున్నవి. చక్రతాన, వక్రతాన, గంభీరతాన, అశ్వతాన, గజతాన, మర్కటతాన ( చంచల బుద్ధి), మయూరతాన, కుక్కటతాన యింకా కొన్ని తానాలు వున్నవి.

తానం పైకి తెచ్చినవారు: మైసూరు శేషన్న, విజయనగరం వెంకట రమణ దాసు, సంగమేశ్వర శాస్త్రి, తిరువాన్‌కూరు కల్యాణ కృష్ణ భాగవతార్. కారైకూడి సుబ్బరామయ్యర్, వీణ ధనంబాళ్ తానం బాగా వాయించేవారు.

మనుష్యునియొక్క శిరస్సే వీణ శిరస్సు. మనుష్యునకు జిహ్వ యుండు ప్రదేశమే వీణ యందు వాదనము చేయబడును. నాభిస్తానం వీణ మేరువు. వెన్నెముకయే వీణా దండము. దేహమందలి నాడులే తీగలు, మనుష్యుని పోలి వీణ నిర్మాణము జరిగినదని వేదముల యందలి చెప్పెదురు. అందువల్లనే వీణకి అగ్ర స్థానము. వీణ గురుముఖముగా గమకములలో నేర్చుకొనవలెను. గమకము లేనిదే టైపుమిషన్ కొట్టినట్లుండును. వీణ మెట్లపైన ఒక్కొక్క దేవత వుండెదెరని చెపుతారు. దేవతలకు ప్రీతికరమైన వాయిద్యము. ●






# DAMA VENKAIAH ASSOCIATES



## TAXES, INSURANCE & PENSION SERVICES (T.I.P.S)

## EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

**FROM THE PRESIDENT....** **March 1994**

**Dear Members/Guests:**

We finally had our first trustees' meeting on February 19, 1994 and different committees were formed to carry out the various responsibilities. We need members who can volunteer their services for a few hours a month or at any of our functions. On April 2, the annual Sangeeta Murthy Traya Dinotsavam and on April 16, the Ugadi function are scheduled. We need volunteers to help us with various activities on these days also. Please contact Manohar Rao, Annual Events Chairman or any of our trustees if you can help us.

The Community Affairs Committee chaired by Nirmala Kocherlakota is planning a get-together for senior members on April 9, 1994 at 5.30 PM in Piscataway. A flyer is sent to all members. Please call any of the members in the flyer to obtain more information on this.

As I mentioned in the February 1994 Telugu Jyothi, the tenth anniversary celebration of this magazine is planned for the summer. Complete details will be available as soon as they are finalized. This is a major project and we urge all members for cash contributions in meeting the additional expenses involved in printing and mailing.

It has also been decided by the trustees to utilize the services of an outside caterer for food in the Ugadi function. At the same time, we are also reducing the price of admission to $7.00 per member with the hope that we will attract more attendance at the function. We are aware that the expenses for the food and the hall may exceed the admission price. But, we would like to experiment with this concept and analyze the whole issue after the function. Of course, home-cooked food is always inexpensive, but we are not getting enough volunteers to do the cooking. No new persons are coming forward and the same volunteers have been cooking over and over again. The Ugadi flyer will be mailed in the third week of March along with an advance registration form. Please complete the form and return it with payment so that we can plan better with the caterer. We welcome your comments and suggestions.

The last trustees meeting was attended by our past president Murty Bhavaraju and our editor, Kidambi Raghunath. We appreciate their presence, help and suggestions. As I stated last month, all of the trustees meetings are open to any member who wants to attend. They are conducted on every second saturday of the month. Please contact either me or our secretary should you decide to attend.

**Satyam Srikonda**
**President-TFAS**

**Trustees Meetings:**

| | | | |
|---|---|---|---|
| **April** | **09** | **September** | **10** |
| **May** | **14** | **October** | **08** |
| **June** | **11** | **November** | **12** |
| **July** | **09** | **December** | **10** |
| **August** | **13** | | |

## TELUGU FINE ARTS SOCIETY

with pomp and pride celebrates
BHAVA UGADI DAY
at New Brunswick High School
Livingston Ave. New Brunswick, NJ 08901
on APRIL 16, 1994, SATURDAY, at 5.00 PM

Program: 5.00 - 6.30 PM Delicious Dinner
6.30 - 7.00 PM Business Meeting
7.30 - 9.30 PM Variety Entertainment with Play, Dance & Songs

Those interested in participating in the above program, please contact (till Mar 19, 1994),
Mr. Manohar Rao (908) 382-8481
Mr. Sathyam Srikonda (201) 423-4444
Dr. Srinivas K. Rao (718) 792-6210
Your participation is welcomed.

COME AND ENJOY THE TELUGU HOSPITALITY

---

**THE TELUGU FINE ARTS SOCIETY**
in cooperation with the
**TELUGU CULTURAL CENTER**
cordially invites you to celebrate

## SANGEETA MURTHY TRAYA DINOTSAVAM

(in honor of Sarvasri Thyagaraja, Syama Sastry & Muthuswamy Dikshitar)

**ON SATURDAY, APRIL 2, 1994, AT 8.30 A.M.**

at Conerly Road Middle School
Conerly & Drake Roads, Somerset, NJ 08873
Public Phone: (908) 246-9392

Program

8.30 - 9.00 AM - Pooja
9.00 - 10.15 AM - Group Singing of Vatapi, Pancharatnams & Swarajathi
10.15 - 12.30 PM - Instrumental & Vocal Music by Children
12.30 - 1.00 PM - Lunch
1.00 - 1.40 PM - "Pilgrimage of Thyagaraja"- A Sangeeta Rupakam by Junior Members of CMANA - Organized by Ms. Vijaya Venkatesh
1.40 - 6.00 PM - Instrumental & Vocal Music by Children & Adults

For Participation please call by MARCH 26, 1994 any one of the following. WE RECOMMEND AND ENCOURAGE SINGING IN GROUPS SO THAT MORE PARTICIPANTS COULD BE ACCOMMODATED. Only one Kriti of the Trinity for not more than 5 minute duration ( for both groups and individuals) should be presented without swaram or alaapana.

Murty Bhavaraju (201) 334-4586, Ramakrishna Chalikonda (908) 937-6991, Sankara Rao Polepalli (908) 264-7422, Prabha Raghunath (908) 463-0876, Nirmala Kocherlakota (908) 805-0674, Srinivas K. Rao (718) 792-6210, Manohar Rao (908) 382-8481, Sathyam Srikonda (201) 423-4444, Lakshminarayana Tangirala (908) 254-6430.

**Directions to Conerly Rd. Middle School:**FROM RT.1 N. OR S. TO RT. 18 N.**, 2. NJTP TO EXIT 10 TO RT. 287 N.*, 3. GSP S.TO EXIT 130 TO RT. 1 S. TO RT. 287 N.*, 4. BQE 278 W. TO VERRAZANO-NARROWS TO RT. S. TO 287 N*

*RT 287 N. OR S. to Rt. 527 S. (Exit 6, Easton Av.) towards New Brunswick. After 5th light right into JFK Blvd before 6th light.**

RT 18 N. to George St.,Easton Av. Exit - At light left onto Franklin Blvd. - 1st light right onto Easton Ave., - 2nd light jughandle left on JFK Blvd.**

RT. 18 S. to rt. onto Franklin Blvd. - 2nd lgt. Rt. onto Easton Ave.- 2nd lgt. jughandle left to JFK Blvd.**

RT. 27 N. or S. turn into Franklin Blvd. towards Somerset Business District. At 3rd light left on Easton Av. - At 2nd light - Jughandle left onto JFK Blvd.**

** On JFK Blvd. Pass 1 light and then left onto Winston Dr. - Right onto Drake Rd. -After ¼ mile find school on the left (Driveway after Conerly Rd.)



When you journey home, discover the India you've never seen.
India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.
India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.
Srinagar
Delhi
Agra
Jaipur
Khajuraho
Varanasi
Ahmedabad
Kanha National Park
Nagpur
Orissa
Calcutta
Bhubaneswar
Puri
Bombay
Panaji
Goa
Bangalore
Madras
Mysore
Cochin
Trivandrum
india
Experience the adventure
☐ Yes! Please send me information on the India I've never seen before.
Name
Address
City State Zip
Mail to: Government of India Tourist Office 30 Rockefeller Plaza, 15 North Mezzanine Dept. MH, New York, NY 10112
Or call: New York 212-586-4901 Los Angeles 213-380-8855

ఈ వారం కథ



# జారుడు మెట్లు

దేవరకొండ గంగాధర రామారావు

రామం సందిగ్ధావస్థలో పడ్డాడు. సందిగ్ధం క్రమంగా జీవిత సమస్యగా మారింది. సమస్య మానసిక పోరాటం అయింది. కొన్ని సాంప్రదాయాలకి, కట్టుబాట్లకి లోబడి నడిచిన రామం జీవితం తిరగబడుతోంది. కోరికల కొరడాలతో దండిస్తూంది. నిలువెత్తుగా ముందు నిలబడి ప్రశ్నిస్తోంది. కవ్విస్తోంది.

ఎం.ఎ. పరీక్షలకి చదువు కోసం వచ్చి ఈ చిన్న పెంకుటింటి గది అద్దెకు తీసుకున్నాడు. అదే అతన్ని చదువుకు దూరం చేసి కొత్త పరీక్షకు గురి చేసింది.

రామం జీవితాన్ని ఇంత బలంగా తల క్రిందులు చేసింది ఆ యింటివాళ్ళ అందమైన అమ్మాయి, రాగిణి. ఆమెలో యౌవనం పొంగులు వారుతూంది. ఆమెసోగ కన్నుల అంచుల నుండి సంగీతం వినిపిస్తోంది. ఆమె అందమైన వంపులు ఖజురాహో శిల్పాలను గుర్తు చేస్తున్నాయి. ఆమెబారెడు నల్లని జడ సుందర స్వప్నంలా, చీకటి తప్పలా మురిపిస్తోంది. ఆమెలోని స్త్రీత్వపు ఆకర్షణ అతని చుట్టూ విద్యుద్వలయంలా ఆవరిస్తోంది. ఇది ప్రకృతి శక్తి! రామం చదువు, నియమాలు, ఆదర్శాలు గాజు తలుపుల్లా ముక్కలు కావడానికి సిద్ధంగా వున్నాయి.

కాలేజిలో చదువుకునే రోజుల్లో రామం ఆడపిల్లలు కనబడితే తల వంచుకు నడిచేవాడు. 'రామం మంచి పిల్లవాడు. బుద్ధిగా వుండును' అని ఓ పెద్ద మనిషి బోర్డు మెడకు కట్టుకు తిరిగాడు. అందువలన కాలేజిలో ఆడపిల్ల లెవరూ అతడిని పట్టించుకోలేదు. కనీసం అతని వైపు ఓర చూపులైనా విసరలేదు. విసిరినా అవి అతని వంచిన తల మీద నుంచి దూసుకు పోయాయి. అతని కాలేజి జీవితం మర్యాదగా ముగిసింది.

రామానికి ఆడపిల్లలంటే ఇష్టం లేకకాదు. అతని గుండెలలోనూ కోరికల అగ్నిపర్వతాలున్నాయి. చెలియలి కట్టలు దాటి ముంచెత్తే ఉద్విగ్న సముద్రాలున్నాయి. కాని అతను పెరిగిన ఇంటి వాతావరణం, సంస్కారం అతనికి కొన్ని బాధ్యతలు నేర్పింది. కొన్ని పరిధులు గీసింది. విచ్చల విడితనంలో వినోదం వుందని తెలుసు. కాని దాని వెనుక దాగి వున్న విషాదాన్ని కూడా గమనించాలి. ఈ అవగాహనే రామాన్ని కళ్ళెం పట్టుకు లాగుతూంది.

ఒకరోజు రామం స్నేహితుడు మధుమూర్తి రామం గదికి వచ్చాడు. అతని జీవితపుటవగాహనే వేరు. జీవితంలో అందం, ఆనందం ఆఖరి చుక్క వరకు ఆస్వాదించాలన్నదే అతని సిద్ధాంతం. ఈ శృంగారాన్వేషణలో ఎవరుఎంత మూల్యం చెల్లించాలి అన్న ప్రశ్నలు అతనికి అప్రస్తుతం. మధుమూర్తి ఇంటి వాళ్ళమ్మాయి రాగిణిని చూసి ముగ్ధుడై పోయాడు. రామాన్ని మందలిస్తూ అన్నాడు.

"ఇంత అందాల గనిని



ఇంత సమీపంలో పెట్టుకుని నువ్వు ఏం సాధిం చినట్టు? నీకు రాత్రులు నిద్ర పడుతోందా? అయితే నువ్వసలు మనిషివే కావు!"

రామం సిగ్గు పడ్డాడు. తనను వేధిస్తున్న సమస్య వివరించాడు. "చూడు మధూ, ఆమెను నేను భార్యగా స్వీకరించలేను. మా మధ్య అంతస్తుల తేడాలున్నాయి. ఆమెతో వివాహం మా తల్లిదండ్రులు హర్షించరు. ఆమెను వివాహం చేసుకునే ధైర్యం లేని నేను ఇప్పుడు ఆమెతో ఏ ముఖం పెట్టుకుని శృంగార లీలలు సాగించమంటావ్?"

మధుమూర్తి విరగబడి నవ్వాడు. రామం దగ్గర నుంచి ఇలాంటి సమాధానమే వస్తుం దని అతను ముందే ఊహించాడు. "చూడు రామం, ఆదర్శం పిరికితనానికి మరో పేరు! కోరికల ప్రమాదాల నుండి జీవితం భీమా చేసుకుంటే వందేళ్ళ జీవితం సైడుకాలవలో కలిసిపోతుంది. జీవితంలో కొత్తదనం కావాలి. సాహసం కావాలి. శృంగారాన్ని నీతిశతకా ల్లోనూ, పెళ్ళి మంత్రాలలోనూ, పాతివ్రత్యపు ఇనుప కచ్చడాల్లోనూ బిగించకు. నీ చుట్టూ ప్రపంచం మారింది. ఒక్కసారి కళ్ళుతెరచి చూడు. రేపొకసారి నా గదికిరా!" అని చెప్పి మధుమూర్తి వెళ్ళిపోయాడు.

మధుమూర్తి ఉపదేశం రామాన్ని కలవర పెట్టింది. అతను నిలబడిన నేల బీటలు వారి నట్టనిపించింది.మధుమూర్తి మాటలు భయ పెడుతూనే ఊరించాయి. రామానికి కొత్త ఉత్సాహాన్నిచ్చాయి. ఆ సాయంత్రం రామం అలా షికారుగా వెళ్ళాడు.

రోజూ చూసే రోడ్లూ, బజారు, షాపులు అన్నీ కొత్తగా కనిపించాయి. ఈ ప్రపంచం అందరికీ అన్నీ ఇస్తుంది. కాని ఎవరికావా లసింది వాళ్ళు గుర్తు పట్టాలి.ఇన్నాళ్ళురామం పట్టించుకోనివి, తప్పకు తిరిగినవి ఇవాళ కావా లని చూస్తున్నాడు. హోటల్లో కాఫీ తాగి వచ్చి సిగరెట్టంటించాడు. ఎప్పుడో వదిలేసిన అలవాటు బాల్య మిత్రుడిలా పలకరించింది. ఆ కొట్టులో వేలాడే అనేక పత్రికలు, ఫోటోలు అతణ్ణి ఆకర్షించాయి. ఓ కొత్త ధైర్యంతో వాటిని పరిశీలించాడు. ఓ పత్రిక ముఖచిత్రం చాలా ఆకర్షణీయంగా వుంది. అర్ధనగ్న భంగిమలో ఓ సినీతార చిత్రం. ఆ పత్రికలో యువతరాన్ని మురిపించి, కవ్వించే శీర్షికలు చాలా వుంటా యని రామానికి తెలుసు. అది కొని ఇంటికి నడిచాడు.

రామం గదికి వెళ్ళి, మరో సిగరెట్టంటించి, పత్రిక తెరచి ఉత్కంఠతో చదవడం ప్రారంభిం చాడు. అతనికి కావలసిన మసాలా అంతా వుంది. ప్రశ్నలూ, సమాధానాలు, డాక్టరు సల హాలు, తారల ప్రేమ పురాణాలు, ఇలా అనేక రూపాల్లో, ముసుగులలో నరాలు వేడెక్కించే రచనలతో నిండి వుంది. బహుళ ప్రాచుర్యం పొందిన ఓ శీర్షికలో కథ చదవడం ప్రారంభిం చాడు.

ఒక గృహిణి. పాతికేళ్ళుంటాయి. భర్త ఉద్యో గరీత్యా ఇంటి పట్టున ఉండక ఊళ్ళు తిరు గుతుంటాడు. ఆమె విరహంతో వేగి పోతుం టుంది. ఇంటికొచ్చిన ఒక పరిచయస్తుణ్ణి ఆకర్షిస్తుంది. అతడిని తన పడక గదికి ఆహ్వానిస్తుంది. ఇద్దరూ గదిలోకి వెళ్ళి తలు పులు బిగిస్తారు. లైటార్పుతారు. ఆ తర్వాత? రచయిత పాఠకుడి ఊహకు వదలకుండా ఆ ప్రేమికుల ప్రతి కదలికనీ వర్ణిస్తాడు. "...నతనా భిన్ నవలానొకానొక మరున్నారీ శిరోరత్నమున్" అంటూ నాభి వరకు మాత్రం వర్ణించ సాహ సించిన పెద్దన్నను దద్దమ్మనుచేసి ఆ రచయిత సెక్స్‌ని ఎక్స్‌రేలో చూపించాడు.

కథ చదివిన రామం నరాలు వేడెక్కిపో యాయి. వివేకం నశించింది. కిటికీలోంచి పెరట్లోకి చూశాడు.

రాగిణి మొక్కలకు నీళ్ళు పోస్తూంది. మోకాళ్ళ పై వరకు చీర దోపుకుంది. నీ రెండలో ఆమెకాళ్ళు బంగారు ఛాయతో మెరుస్తున్నాయి. పమిట జారి వుంది.రామం ఇంతకు ముందుచూడని సౌందర్యం ఎదుట బడి ముగ్ధుణ్ణి చేసింది. ఉన్మత్తంగా రామం తన గదిలోంచి బయటకు వచ్చి ఆమెను సమీపించబోయాడు. తనవైపు వస్తున్న రామం చూపులు ఆమెను భయపెట్టాయి. ఆమె ఒక్క గంతులో ఇంటిలోకి పోయి గడియ వేసుకుంది. రామం హతాశుడై వెనక్కు మర లాడు. ఆ రాత్రంతా తన తొందరపాటును నిందించుకున్నాడు. మరో వారం రోజులైనా రాగిణి అతని కంటబడలేదు.

ఒకరోజు రామం మధుమూర్తి గదికి వెళ్ళాడు. మధుమూర్తి మధువు సేవించడానికి అన్ని ఏర్పాట్లు చేసుకుని కార్యక్రమం ప్రారంభించ బోతున్నాడు. రామంరాక అతనికి మరింత ఉత్సాహాన్నిచ్చింది. మరో గ్లాసులో విస్కీ సోడావేసి రామానికందించాడు. రామం కాదన లేకపోయాడు. ఓ కొత్త సాహసం, అవగాహన రామంలో పురి విప్పుకుంటున్నట్లుంది. మంటగా, మత్తుగా జీవితానికి ఓ కొత్త రుచి చూపిస్తూ గొంతులోకి జారింది మధువు. ఆ తర్వాత మరో గ్లాసు! మొదటిది మొదలు పెట్టడం కష్టం,ఆ తర్వాత ఆపడం కష్టం.

రామం తను చేసిన సాహసం, అంత లోనే ఎదురైన పరాభవం, నిరాశా మధుమూ ర్తికి చెప్పాడు. మధుమూర్తి రామానికి ధైర్యం చెప్పాడు. "ఫలితం కన్నా ప్రయత్నం గొప్పది. ఏ ఆడదే తనకు తానుగా వచ్చి నీ వళ్ళో వాలదు. ప్రయత్నం మానకు.ఆమె నీకు తప్పక వశమౌతుంది. ఇది ప్రకృతి సహజం. మనం కట్టుకున్న నాగరికత అడ్డు తెరలుజారిపడిపో తాయి. జీవితంలో ఆనందమంతా కలిసి 'ఎక్స్' అనుకుంటే ఆ 'ఎక్స్' ఈజీక్వల్ టు 'సెక్స్' అని సమాధానం వస్తుంది. ఇది మధు మూర్తి మతిలేని సిద్ధాంతం కాదు. నీ చుట్టూ చూడు. ప్రపంచం అంతా అదే ఘోషిస్తూంది. ముందుకు సాగిపో! విజయం నీది!" మధు మూర్తి ఉత్సాహంగా సాగనంపాడు రామాన్ని.

రామం ఊగుతూ, తూగుతూ నగర వీధుల్లో నడుస్తూన్నాడు. దీపాల కాంతిలో వీధులు కళకళలాడుతున్నాయి. ఆ వెలుగులో సినిమా పోస్టర్‌లలో చిత్రాలు కోరికల కోరల్లా గుచ్చు తున్నాయి. అర్ధనగ్న జవ్వనుల వొంపులువింత, వింత కోణాల్లో దర్శనమిస్తున్నాయి. స్త్రీ పురు షుల కౌగిళుల రహస్యాలను వివరించే భంగి మలు, మరో ప్రక్క నుంచి వారి పరిష్వంగా లలో నలిగిన గులాబీల, మల్లెల మూలుగుల కలస్వనాలు వినిపిస్తూ గీతాలు. కసి, కసిగా రాసిన గీతాలు. వాటికి భాష్యం చెప్పే సంగీ తాలు! మహాకవుల కలాల్లోంచి, మహానుభా వుల గళాల్లోంచి వెలువడుతున్న వింత సందే శాలు. యువతకు మార్గదర్శకాలు. సర్కారు వారి సమ్మతిని, సెన్సార్‌వారి ఆమోదం, ఆశీ ర్వాదాలతో దారికి ఇటూ, అటూ ఆడియో, విజ్యు అల్ సెక్స్ ఎడ్యుకేషన్!

ఒక్కొక్క చిత్రం ఒక్కొక్క పెగ్.

ఒక్కొక్క పాట ఒక్కొక్క ఊపు!

ఇప్పుడు తెలిసింది రామానికి తన చుట్టూ ప్రపంచం ఎటువెళ్ళమని హెచ్చరిస్తోందో. ఆ రాత్రి ఇంటికి చేరిన రామం కొత్త మనిషి!

అతడిని ఇన్నాళ్ళూ పీడించిన శంకలూ, భయాలు పటాపంచలైపోయాయి. తనక్కావలి సింది, తను చేయవలసింది దృఢంగా నిశ్చ యించుకున్నాడు. రామానికి రాగిణి కావాలి. ఇంకా నిజాయితీగా, పచ్చిగా చెప్పాలంటే రామా నికి ఓ స్త్రీ కావాలి! అతని మనసు మీద, శరీరం మీద పడుతున్న ఒత్తిడిని ఇక భరించ లేదు.

'రామానికా, ఇంత దారుణమైన ఆలోచనా' అని అతని అంతరాత్మ ఎక్కడో మూలిగింది. ఈ రామం దేవుడు కాదు. ఓ వంద త్రిశూ లాలు గుచ్చుకుంటుంటే భరించగల ధీరుడు కాదు రామం. పత్రికలు, సినిమాలు, పాటలు పిచ్చెక్కిస్తుంటే నిలబడలేదురామం. రామం వాటి బరువుకి కూలి పోయాడు.

ఆ రాత్రంతా రామానికి నిద్రలేదు. రాత్రంతా సిగరెట్లు కాలుస్తూ కూర్చున్నాడు. ఓరాత్రివేళ ఇంటివాళ్ళ వాటా నుండి ఏవో వాదనలూ, ఘర్షణలూ వినిపిస్తున్నాయి. మధ్యమధ్యఇంటా విడ ఏడుపూ, మధ్య, మధ్య రాగిణి వెక్కి, వెక్కి ఏడవడం స్పష్టంగా వినిపించింది. ఎప్పుడూ

ప్రశాంతంగా వుండే ఈ ఇంట్లో యివాళ యింత రాద్ధాంతం, ఏడుపులూ ఎందుకో రామానికి అర్థం కాలేదు.అలా ఆలోచనలతో ఎప్పటికో రామానికి నిద్ర పట్టింది.

ఎవరివో అరుపులకి రామం ఉలిక్కిపడి లేచాడు. తెల తెలవారుతూంది.ఇంటావిడ గొంతు చించుకు అరుస్తోంది. "అమ్మాయి నూతిలోపడింది బాబూ. రండి నాయనా, రక్షించండి" ఆమె అరుపులు రామం గుండెలను చీల్చినట్టయింది. లేచి ఒక్క దుముకులో పెరట్లోకి వెళ్ళాడు. 'రాగిణి నూతిలో పడింది బాబూ, రక్షించు నాయనా, నీ కాళ్ళు పట్టుకుంటాను!" ఆమె మాటలు పూర్తవకుండానే రామం వెళ్ళి నూతిలోకి దూకాడు.

రాగిణి అప్పటికే మునకలువేస్తూంది. రామం, నూతి ఒరలకి కాళ్ళుతొక్కి పెట్టి రాగిణిని బలంగా ఎత్తి బుజాన వేసుకున్నాడు. ఇంతలో చుట్టుపక్కలవాళ్ళు చేరి నూతిలోకి నిచ్చెన దింపారు. జారిపోతున్న ఆమెను బలంగా అదిమి పట్టుకుని రామం పైకి వచ్చాడు. రాగిణికి ప్రథమ చికిత్స చేశారు. బ్రతికే వుంది. అక్కడకు చేరిన జనం రామంచూపిన చొరవకూ, త్యాగానికీ వేనోళ్ళ ప్రశంసించారు. మరి కాసేపటికి రాగిణిని ఆసుపత్రికి తీసుకెళ్ళారు. రామంకూడా వెళ్ళాడు.

రామం మర్నాడుదయం మళ్ళీ రాగిణిని చూడ్డానికి ఆసుపత్రికి వెళ్ళాడు. కాని రాగిణిని మరోవార్డుకు మార్చారనీ,ఎవరూ ఇప్పుడామెను చూడకూడదని చెప్పారు. రామం, విషయం అర్థంకాక ఇంటికి తిరిగి వెళ్ళబోతుంటే రాగిణి తల్లి ఎదురైంది. రామాన్ని పక్కగా తీసుకెళ్ళి గుడ్ల నీరు కుక్కుకుంటూ చెప్పింది. "అందరూ నీ లాంటి మంచి వాళ్ళే వుంటారా బాబూ! నీ ముందర ఆ గదిలో ఓ పోకిరి వెధవ దిగాడు. వయసులో వున్నపిల్ల ! ఏం మాయమాటలు చెప్పాడో ఏమో దాని జీవితం కాస్తా నాశనం చేశాడు. అది నెల తప్పిందని మొన్న రాత్రే తెలిసింది. మేం తిట్టి పోశామనీ ఈ అఘాయిత్యం తల పెట్టింది. ఆ గర్భం కాస్తా పోయింది. పీడ విరగడైంది. అదీ మన మంచికే. మనిషంటూ దక్కింది. నీ మేలు జన్మలో మరిచిపోం బాబూ' అని వెళ్ళిపోబోతూ వెనక్కు తిరిగి పొంగివస్తూన్న దుఃఖాన్ని ఆపుకుంటూ అంది. 'బతికిందని సంతోషమేగాని, ఇక ఈ జన్మలో దాని పెళ్ళవుతుందా? మా పరువు, మర్యాదా గంగలో కలిశాక మేం బతికేం లాభం నాయనా" అని కళ్ళు ఒత్తుకుంటూ వెళ్ళిపోయింది.

ఈ వార్త విన్న రామం శిలలా మారిపోయాడు. కొద్ది క్షణాల వరకు అతనికి చైతన్యం రాలేదు. "ఎవడో దుర్మార్గుడు రాగిణి జీవితంతో ఆడుకుని వెళ్ళిపోయాడా! వాణ్ణి హతమార్చాలి!" రామం ఆవేశంతోకంపించి పోతూ గదికి చేరుకున్నాడు."అయినా ముద్దరాలనుకున్నరాగిణి ఇంత నాటక మాడిందా? తల్లి దండ్రుల నింత బాధ పెట్టిందా? ఛీ!" రామం తలలో నరాలు తెగిపోతున్నట్టనిపించింది. గదిలో ఒక్కసారి కుప్పగా కూలిపోయాడు రామం.

మరి కొద్ది నిముషాలకి తేరుకున్నాడు. ఆవేశం తగ్గింది. ఆలోచన మొదలైంది. ఎవరో రాగిణిని మోసం చేశారని ఎందుకూ ఉద్రేకపడటం? తను చేయబోయిందీ, చేయాలనుకున్నదీ అదేగా? ఆ పాపం తనకి చుట్టుకోకపోవటం కేవలం యాదృచ్ఛికం. ఏ పరిసరాలు తనని రెచ్చగొట్టాయో, వాటి ప్రభావానికి రాగిణి, ఆమె ప్రియుడూ లొంగిపోయారు.పురుషాధిక్య సమాజం కనుక ముందుగా రాగిణి జీవితం బలైపోయింది. కాని పురుషుడూదీనికి ఎప్పుడో మూల్యం చెల్లించాల్సి వస్తుంది. ఈ దిగజారిపోయే విలువలని రక్షించే సంస్కర్త ఎవరూ మన మధ్యలేడు!

యువత అంతా ఈ పాకుడు మెట్ల మీద నిలుచుంది. ఎవరికి వారే అప్రమత్తులై,ఆత్మశక్తితో గట్టు చేరాలి! లేదా, యీ జారుడు మెట్ల మీద నుండి ఎంత అధోగతి పాలవుతామో ఎవరికి తెలుసు?

రాగిణి ప్రాణం నిలబెట్టాడు. మరి ఆమెజీవితాన్ని కూడా నిలబెట్టగలడా? రామం తనని తను ప్రశ్నించుకున్నాడు. అంతటి సాహసం చేయగలిగిననాడే తిరిగి ఆమె ముఖం చూడగలడు. అంత వరకు ఆమెకు దూరంగా వెళ్ళిపోవాలని నిశ్చయించుకున్నాడు.

రామం గది ఖాళీ చేసి వెళ్ళిపోయాడు. ◆




## ఆరాధన

ఓ ప్రేయసీ! నా అజంతా సుందరీ!
నా అనురాగవల్లీ!
భరించలేని నా హృదయావేదనను నీకు నివేదించనీ
నీవులేని నా జీవితం వెన్నెలలేని రాత్రి
నీ పొందులేని నా అందం అడవినికాచిన వెన్నెల
నువ్వు వయ్యారంగా నడస్తుంటే నీజడలోంచి
జారిన విరజాజులు నన్ను ఏరుకోనీ
నువ్వు గలగలా నవ్వినపుడు రాలిన నవరత్నాలను
నన్ను పోగుచేయనీ
నీ ముగ్ధమోహన వదనారవిందాన్ని నన్ను కనులారకాంచనీ
నీ మధురమంజులవాణిని నన్ను విననీ
నీ చెదరిన ముంగురులను నన్ను సవరించనీ
ఎర్రగులాబీలను మరపించే నీ లేలేతబుగ్గలను
నన్ను స్పృశించనీ
నీ వడిలో నన్ను వాలనీ
నీమీద ప్రేమజల్లు వాలుగా నన్ను చల్లనీ
నీ కుసుమకోమల హృదయఫలకానికి నా వలపు
తూపులను తాకనీ
నన్ను నీతో ఏడు అడుగులు నడవనీ
నువ్వు పదిలంగా దాచుకున్న నీ సోయగాలను
నన్ను దోచుకోనీ
నీ సుమధుర అధరామృతాన్ని నన్ను గ్రోలనీ
నా పిల్లలకు నీవు తల్లికావాలన్న ఆకాంక్ష తీరనీ

—ఎన్.ఎస్.ఎన్. మూర్తి
*Lexington, KY*

## నా అశక్తత

కవిత్వం రాదు పోనీ గీతం పాడలేను
కథలు అసలు రానేరావు
మనోభావాలు తెలుపలేని అశక్తురాలిని
ఎన్నెన్నో ఏవేవో
చెప్పాలనే నా మనస్సు
ఏవేవో ఇంకా ఏవేవో
చెప్పలేని నా చేతకానితనం
ఈ కలముతో ఈ కాగితము మీద పెట్టలేని
నా అశక్తత!
కనీసం ఈ కాగితము మీద అక్షరములోనైనా
నా భావన నా మనస్సు
నాప్రేమ నీకందించ కలిగితేనో
నీ కళ్ళు నా మనోభావం ఆకట్టుకుంటేనో
నా ప్రయాశ విఫలం కాదుసుమా
కానేకాదు!

— టి.ఎస్. లక్ష్మీ మోహన్
*Stillwater, OK*

'స్పందన' , 1987 బొంబాయి నుండి--

# A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

## 'Non-Resident (Non-Repartriable)' (NRNR) Deposit Scheme.

Our interest rates on NRNR Fixed deposits (w.e.f 4th February, 1993)

| | | |
|---|---|---|
| **6 Months to less than 1 year** | - | **17% p.a.** |
| **1 Year and above but upto maximum of 3 years** | - | **18% p.a.** |

* Deposits maintained in Indian Rupees.
* Deposits accepted at any of our branches in India.
* Interest paid monthly (discounted), quarterly or reinvested for better yield on quarterly basis.
* Contracted rate of interest continues even after depositor becomes resident, till maturity of the deposit.
* Exemption from Gift Tax for one time gifting to NRIs.
* Can also be gifted to close relatives or any charitable trust in India.
* Free from Indian Income Tax.

बैंक ऑफ़ इंडिया **Bank of India**
(भारत सरकार का उपक्रम) (Government of India Undertaking)

**HEAD OFFICE:** Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies
FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS
PLEASE CALL OUR TOLL-FREE NO: 1-800-232-2828

---

### INVESTMENT SERVICES

# DISCOUNT COMMISSIONS ON STOCKS AND BONDS



**VAIKUNTA MURTY GULIVINDALA**
**VICE PRESIDENT**
**WESTMINSTER SECURITIES CORPORATION**
**MEMBER**
**NEW YORK STOCK EXCHANGE, INC. & SIPC**
**19 Rector Street 11th floor**
**New York, NY 10006**
**1(800) 553-6428**
**1(212) 480-2503**
**Fax: (212) 480-2549**

**SERVICES INCLUDE:**

* Stocks and Bonds
* Bonds for Children
* Mutual Funds
* Treasuries and Tax Exempt Bonds
* IRA and Pension Plans
* Portfolio Management

* Accounts insured up to 10 million dollars.
* Commissions less than Schwab and Fidelity.
* The growth of your money is our primary interest.

* Clearing agent: Pershing/DLJ Securities

Youth Forum K.V. Rao.

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, Telugu Jyothi publishes 20 interesting questions and provides answers elsewhere in this issue.

This month's subject is The Amazing Birds.

And here are the questions :

1. Which is the most dangerous bird in the world?
2. Which is the poisonous bird in the world?
3. Where do you find the 'flying dragon'?
4. Which bird can fly stright up like a helicopter?
5. Which is the biggest owl?
6. Which is the smallest of all birds?
7. Which is the fastest bird?
8. Which 'wild' bird is the pet of the kings/Maharajahs?
9. Which is the heaviest bird?
10. Which bird has the widest wingspan?
11. How high can birds fly?
12. Which bird has the biggest eyes?
13. Which is the only bird that comes in different colors?
14. Which bird is the best fishcatcher?
15. Is there a'scorpion fly'?
16. Are birds capable of kidnapping babies?
17. Is there a bird which has claws on its wings?
18. Which is the most commonly 'petted' bird (uncaged)?
19. Which birds have the fiercest fight?
20. Which is the most beautiful bird?

Answers on page no. 39


# For Financial Planning

## Contact Sekhar Vemparala

Our mission is to help clients achieve
their financial objectives
-prudently and thoughtfully-
through a long term relationship
with a trusted and
knowledgeable adviser.

Financial plans - Investment Portfolio Analysis
Tax Planning - Estate Planning - Pension Plans
Mutual Funds - Insurance - Life, Health, Disability

Contact Sekhar Vemparala for a complimentary
discussion of your needs

(800) 437-8526
(201) 447-3330

IDS
An American Express company
AMERICAN EXPRESS ®

955 Lincoln Ave
Glen Rock NJ 07452

# సంగీత త్రిమూర్తులు

ఎస్. సి. త్రివేణి, Hyderabad, AP

అతి ప్రాచీన కాలము నుండియు సంగీతము మన దేశమునందు ముక్తి రక్తి సాధనముగా పరిగణింపబడుచున్నది. వేదకాలముననుండియే వేదములు గానము చేయబడుచుండెడివి. తదుపరి సామవేదము పూర్తిగా వాడబడుచుండెడిది. అప్పటినుండి సప్తస్వరములు ఏర్పడినవి. వేదములతో సమానమగు సంగీత శాస్త్రము పుట్టి అభివృద్ధి పొందినది. అందుచేతనే సంగీతమునకు గాంధర్వవేదమనియు, ఉపవేదమనియు పేర్లు గలిగినవి. క్రీ.శ. 13, 14 శతాబ్దముల వరకు హిందూ దేశమునందంతట ఒకే పద్ధతి సంగీతము పాడబడుచుండెడిది. కాని ఉత్తర హిందూదేశమును తురుష్కులు జయించి పరిపాలింప మొదలుపెట్టినప్పటినుండియు నిది వేరుగా అభివృద్ధిచెందుచూ వచ్చి నేటి హిందుస్థానీ సంగీతపద్ధతిగా వ్యాప్తిలోనికి వచ్చినది.

ప్రాచీనముగానున్న సంగీతము కర్ణాటకసంగీతము. ఇది వింధ్య పర్వతములకు దక్షిణమున గల భారతదేశమునందు అభివృద్ధి పొందినది. కర్ణాటక సంగీతమునకు జీవము పోసినవారు ఆంధ్రులు. ఆటు రణవీరులుగను ఇటు కళాకారులుగను ప్రాచీన కాలమునుండి ఆంధ్రులు పేరువడసియున్నారు. ప్రత్యేక నాగరికత, ప్రత్యేక సంస్కృతి కలిగి ఆంధ్రులు విదేశములందు కూడ అఖండ ఖ్యాతినార్జించుకొన్నారు. అసలుఆంధ్రులు జన్మతః కళాప్రియులు. సంగీతము, నృత్యము, కవిత్వము, శిల్పము, చిత్రలేఖనము వీటన్నింటిలోను తమ ప్రజ్ఞాపాటవములను జరిపి కళలను ఉన్నతస్థాయికి గొనిపోయిరి. అందును సంగీతము నత్యున్నత స్థాయికి గొనిపోయిరి. ఒక్క సంగీతజ్ఞానము వలన ధర్మార్థకామమోక్షములు నాలుగును కలుగుచున్నవి. అట్టి సంగీతము ద్వారా తరించిన మహానుభావులెందరో మన దేశములో నున్నారు. భద్రాచల రామదాసు, త్యాగరాజు, శ్యామశాస్త్రి, అన్నమాచార్యులు సంగీతము ద్వారా యిష్ట దైవములను ఆరాధించి తరించిన మహాపురుషులు. వీరు తెలుగులో కీర్తనలు చేసి వాగ్గేయ సంగీతమును పరాకాష్ఠకు గొంపోయి తమకు, మనకు, మన దేశమునకు విశేషఖ్యాతినార్జించి పెట్టియున్నారు. అందు త్యాగరాజు, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితులు, సంగీతరత్న త్రయమని రూఢీనామము పొందినారు. వీరు ముప్పురు 18 – 19 శతాబ్దముల మధ్యకాలములో వెలసినవారు.

అసలు కర్ణాటక సంగీత చరిత్రములోనేగాక ప్రపంచ సంగీతచరిత్రలో కూడ 1750 నుండి 1850 వరకు అతిముఖ్యమైన యుగము. తమ అసాధారణ విద్యాకౌశలములతో సంగీతమునత్యున్నత స్థాయికి గొనిపోయిమ వాగ్గేయకారులందురు. ఈ కాలముననుద్భవించినారు. యూరోపులో బీథోవెన్, మోజార్ట్, మెండల్‌సన్, షోపేన్, ష్యూబర్ట్, వెబర్ అను గొప్ప సంగీతకర్తలు ప్రసిద్ధికెక్కిరి. వీరందరు జంత్రములమీద (ఆర్కెస్ట్రా) ఉపయోగింపదగిన సంగీత రచనలను అద్భుతములగు క్రొత్త రచనా పాటవముతో వెలయించి ప్రఖ్యాతి నొందియున్నారు. అదే సమయములో దక్షిణ హిందూ దేశములో సంగీత త్రిమూర్తులని ప్రసిద్ధినందిన శ్రీ త్యాగరాజు (1767–1847), శ్యామశాస్త్రి (1762–1827), ముత్తుస్వామి దీక్షితులు (1776–1835) నివసించి అపూర్వములైన తమ రచనా విశేషములతో కర్ణాటక సంగీతమునకొక విశిష్ట స్థానము చేకూర్చియున్నారు. వీరు సంగీతములోనే పుట్టి సంగీత రాజ్యములోనే మహారాజులుగా విహరించినారు. వారు ముప్పురు సంగీతవిద్వాంసులేగాక సంగీతరచనాదురంధరులు. వారు రచించిన కృతులు రాగస్వతికములు మెరుగులుదిద్దిన సంగీతము మృదుమధురములను గుణ్యమునకు భాషతో కూడిన సంగీతప్రపంచములో శాశ్వతస్థానమును ఆక్రమించుకొనినారు. మనస్సును స్పందింపజేయు రాగ విస్ఫూర్తి అపూర్వ రాగములలో కల్పనాచాతుర్యము, ఒకే రాగములో వివిధకృతులతో వివిధపోకడలు ప్రదర్శించుట భావానుగుణ్యమైన భాష పొంది తీవ్రపకర్ష మున్నగు అంశమునన్నియు వారిని సంగీత మూర్తులుగా ప్రసిద్ధినందుటకు కారణమైనవి.

ఈ ముప్పురులోను కొన్ని సమానము, అద్భుతము ఆశ్చర్యకరములైన గుణములు కాననగును. ఈ ముప్పురు సంస్కృతాంధ్రముల రెండిటియందు పాండిత్యము కలవారు వేదవేదాంగములు, శాస్త్రములు కడకు జ్యోతిష్య శాస్త్రము, మంత్ర శాస్త్రము అన్నింటిని బాగుగా అభ్యసించినావారు. ముప్పురు తంజావూరు జిల్లాలోని తిరువారు నందు జన్మించినవారే. అందు చేతనే తమిళములో 'తిరువారూరులో జన్మించిన వారికందరకు మోక్షము లభించు'నని ఒక సామెత ఏర్పడినది. నారదమహర్షి మారువేషములో సన్యాసిలా వచ్చి స్వరార్ణవమను గ్రంథమును త్యాగరాజునకనుగ్రహించి సంగీత రహస్యములను తెలియజేసి వాని ద్వారా సంగీత వ్యాప్తి గావించెను. చిదంబరనాధయోగి ముత్తుస్వామికి, సంగీత స్వామి శ్యామశాస్త్రికి సంగీత కళా మర్మములనుపదేశము కావించిన యోగిపుంగవులు. వారు తాము రచించిన కృతులలో తమ తమ ప్రత్యేకతను జూపి సంగీత స్వరూపమునకు సంపూర్ణత్వమును సిద్ధిని కలుగ జేసిరి. వారు రచించిన కృతులను ఇంకను రాగవిస్తారము గావించి పెంపొందించుటకెవరి తరమును కాదు. ప్రతియొక్క కృతియందును రాగస్వరూపమునింపి వారి గానకళా కౌశలము చాటుచుందును. ఉపదేశకులు, నీతి భాదకులు వేదాంత పరులైన లోకమునకు సత్య విషయముల నెరిగించి సంగీత నిజతత్వం నాకళించిన మహానుభావులు, కడకు తమ అంత్య సమయము నెరిగి నిర్ణయించిన దినమున సరిగా తమ భౌతిక కాయములను వీడిన ధన్యులీ త్రిమూర్తులు.

తంజావూరును పాలించిన నాయక రాజులు తెలుగు సాహిత్యమును సంగీతము నెంతయో అభివృద్ధి పరిచిరి. తరువాత ఆ దేశమును మహారాష్ట్రులు ఆక్రమించి పరిపాలించిరి. వారు కూడా సంగీత సాహిత్యములందభినివేశము కలవారై ఆ కళను ఎంతో ఆదరించిరి. అట్టివారిలో సహభూపాలుడొకడు. అతని ఆస్థానమున వాగ్గేయకారుడుగా ప్రసిద్ధినొంది నాడు గిరిరాజ కవి. ఈతని దౌహిత్రుడే త్యాగరాజు. రామబ్రహ్మము శాంతమ్మలకు త్యాగయ్య 1767 సర్వజిత్ నామ సంవత్సరమున వైశాఖ శుద్ధ షష్ఠి నాడు జన్మించెను. బాల్యమునుండి త్యాగయ్య భక్తిపరుడై తండ్రిగారి వద్ద సంస్కృతాంధ్ర భాషలనభ్యసించి పాండిత్యము సంపాదించినాడుట. రోజూ పూజా సమయములో పెద్దలు నేర్పిన కీర్తనలు పాడి పాడి చివరకు స్వయముగా కీర్తనలు రచించి పాడుచుండెడివాడట. ఆయన మొదట రచించిన దివ్యనామ సంకీర్తన 'నమో నమో రాఘవాయ'. రామ బ్రహ్మము తన కొడుకును విద్యాధురీణునిగా చేయుటకు తన కుటుంబమును తిరువాయ్యూరుకు మార్చి అక్కడ పేరు మోసిన విద్వాంసులకడ త్యాగయ్యను చదువవేసెను. అక్కడ త్యాగరాజు వేదవేదాంగములు తక్కిన శాస్త్రములన్నింటిని నభ్యసించుచు వాటిలో అద్భుతమైన తెలివితేటలు ప్రదర్శించెను.

చిన్నతనములోనే త్యాగయ్య తండ్రిని పోగొట్టుకొనెను. అన్నదమ్ముల ఆస్తి పెంపకములోనే వారి యిలవేల్పులయిన సీతారామలక్ష్మణుల విగ్రహములు త్యాగరాజు వంతునకు వచ్చినవి. వాటిని అతడెంతయో భక్తి శ్రద్ధలలో నిరాడంబరము జీవితము గడుపుచుండెను. ప్రతి దినము రామనామ జపమొనర్చు తుదకు 96 కోట్ల రామనామ మొనర్చి అతని దర్శనమొంది రామానుగ్రహ పాత్రుడయ్యెను. ఆయన తన కాలమునంతయు తన యిష్టదైవమగు శ్రీరామచంద్రుని మీద కీర్తనలు రచించుచు శిష్య బృందమునకు వినిపించుచు గడుపుచుండెను. త్యాగరాజు వీణావాదనలో కడు ప్రజ్ఞావంతుడు. శ్రావ్యమైన కంఠము గలవాడు. ఈతడు 24,000 కృతులను రచించెనని ప్రతీతి కలదు. వాల్మీకి మహర్షియే తన రామాయణము క్రొత్త రకముగా కీర్తనలుగా రూపొందించవలెనని త్యాగరాజుగా నవతరించెనని చెప్పుదురు. వాల్మీకి రామాయణములో 24,000 శ్లోకములను రచించగా త్యాగయ్య 24,000 కృతులను రచించెను. ఈయన కీర్తనలనేకాక

ప్రహ్లాద భక్త విజయము, నౌకా చరిత్రము అను సంగీత నాటకములను రచించెను. ఈయన పుణ్య క్షేత్రములను దర్శించుటకై బయలుదేరి తాను వెడలిన చోటనెల్ల అక్కడి దైవములపై అనేక కీర్తనలు రచించెను. నీతి బాధకములు, తత్వ బోధకములు, సామెతలు, హితోపదేశములగు విషయములపై కూడ నీయన కొన్ని కీర్తనలను రచించెను. వీరి దివ్యనామ కీర్తనలు మధుర మంజరి శైలిలో వ్రాయబడి దక్షిణ హిందూ దేశమంతటయు గానము చేయబడుచుండెను.

త్యాగరాజు కీర్తనలన్నియు రాగ పూరితములు రసార్ద్రములు భావ బోధితములునై శాస్త్రీయ సంగీతమున కాలంబనములైనవి. కృతులలో మొట్టమొదటిగా సంగతులు నేర్పరిచి ఒక రాగము ఎన్ని విధములనెంతగా విస్తరింపగలదో యా తీరులన్ని చూపించి ఘనతనొందినాడు. తననాటికున్న రాగములలోనే గాక అనేక అపూర్వ రంగాలలో కృతులను రచించి సంగీతజ్ఞులకు వానిని బాగుగా పరిచయము గావించెను. ఒకే రాగములో వివిధ కృతులను వివిధ నడకలలో ఆ రాగములలో గల జీవము, స్వరములలో గమకములతో మనోరంజకములగు సంగతులతో రచించి యారాగ ప్రస్తారమును కళ్ళకు కట్టినట్లు చేయును. ఇది ఆయనకు సంగీత శాస్త్రములలో కల ప్రతిభావైదుష్యము రచనాశక్తిని వెల్లడిచేయును.

త్యాగరాజు భార్య పార్వతి. ఆమె భర్తకంటే ముందుగనే గతించినది. వారికి సీతామహలక్ష్మియను నొక కుమారిత కలదు. త్యాగరాజు తిరువయ్యూరులో ఎనుబది ఏండ్ల ప్రాయమున 1847 జనవరి 6వ తేది పుష్య బహుళ పంచమినాడు పరమపదించిరి. నాటినుండి నేటివరకు ఆయనారాధనా మహోత్సవము తిరువయ్యూరులో వాగ్గేయకారుల చేతను, భక్తుల చేతను ఘనముగా జరుపబడుచుండును. ఈయన కనేక మంది శిష్యులు కలరు. వారి మూలముననే ఆయన రచనలు, సంగీతము ప్రాణ ప్రతిష్టములై మూల స్వరూపములై, దేశ వ్యాప్తములై నిలచియున్నవి.

తిరువారూరులో 1762 సంవత్సరములో విశ్వనాథయ్యరుకు ఒక కుమారుడు జన్మించెను. అతడు కృత్తికా నక్షత్రమున పుట్టుటచే తల్లితండ్రులు వాడికి వెంకట సుబ్రహ్మణ్యం నామకరణ చేసిరి. కాని వానిని ముద్దుగా 'శ్యామకృష్ణ' అని పిలువదొడిగిరి. ఆ బాలుడు దిన దిన ప్రవర్ధమాననగుచు క్రమముగా సంస్కృతాంధ్ర భా,లు నేర్చుకొనుచుండెను. 18వ యేట ఆ బాలునితో తల్లితండ్రులు తంజావూరునకు వచ్చివేసిరి. సంగీత నృత్యములలో పేరుగాంచిన సంగీత స్వామి అను యోగి తంజావూరేగుట సంభవించెను. శ్యామాశాస్త్రి తండ్రిగ అతనిని పిలిచెను. అతను శ్యామాశాస్త్రిని దీవించెను. సంగీతస్వామి శ్యామాశాస్త్రిని రాగ తాళ ప్రస్తార క్రమముల మూలమట్టు మెరిగించి సంగీతములో చక్కని శిక్షణనొసంగుచు వానిని తీర్చి దిద్దెను. శ్యామశాస్త్రి బుద్ధి కుశలత గ్రహణశక్తి చూసి సంగీతస్వామి చాలా సంతోషించి గంధర్వ విద్య రహస్యములను తెలుపుకొని అపురూప సంగీత గ్రంధములు వానికి బహూకరించెను. వాని యింట యిలవేల్పు అయిన బంగారు కామాక్షి నాతడు దినమును శ్రద్ధా భక్తులతో నర్చన చేయుచుండెడివాడు. ఆమె వానికి చాలా పర్యాయములు ప్రత్యక్షమై వానిని దీవించుచుండెడిది. చక్కని శరీర ఛాయ, హుందాయైన రూపము, లేసులంచు కలిగిన తెల్లని ధోతి, కుంకుమ బొట్టు, రుద్రాక్షమాల, వజ్ర కుండలాలు, ఎర్రటి కండువా, వెండి బెత్తము కలిగి ఆయన రూపమొక ప్రత్యేక ఆకర్షణ కలిగియుండెడిదట. శ్యామాశాస్త్రి రచనలు త్యాగరాజు వలె సరళముగా కాక, ముత్తుస్వామి దీక్షితులవలె కఠినముగా కాక మధ్యస్తములై వుండును.

సంస్కృతములోని తెలుగులోను కూడ ఈయన కీర్తనలను రచించెను. 'శ్యామ కృష్ణ' అని ఆయన రచనలో ముద్రలుండును. ఇతనికి ఆనందభైరవి రాగము అభిమానమానదగుటచే ఆ రాగములో చాలా కీర్తనలను రచించెను. రస భావములతో త్యాగరాజు కృతులు ద్రాక్షాపాకమును, ముత్తుస్వామి కృతులు నారికేళ పాకములోను, శ్యామాశాస్త్రివి కదళీ పాకములోను ఉండునని చెప్పవచ్చును. అతడు త్యాగరాజింటికి అప్పుడప్పుడు వెళ్ళి సంగీత చర్చలు చేయుచూ ఒండొరులూ తమ నూతన రచనలను గూర్చి ప్రసంగించుకొండేవారు. కడకు శ్యామశాస్త్రి 1827 వ సంవత్సరం తన 64వ ఏట నిర్ణీత సమయమున భౌతిక కాయమును విడెను.

సంగీత త్రిమూర్తులలో చివరివాడు ముత్తుస్వామి దీక్షితులు (1775–1835 ఈయన పేరు గాంచిన గాయక వంశములో జన్మించినాడు. ఈయన పూర్వీకులైన వెంకట మఖి గోవింద దీక్షితులు కర్ణాటక సంగీతములో శ్వాసితములైన క్రొత్త విషయములను కనిపెట్టి లక్షణ గ్రంధములను రచించి ప్రసిద్ధికెక్కెను. హంసధ్వని రాగమును కనిపెట్టిన రామస్వామి దీక్షితులు ఈయన తండ్రి. ఇతను కావ్యనాటకాలంకార శాస్త్రములు అభ్యసించి పరిపూర్ణ పాండిత్యమును సంపాదించెను. మంత్ర శాస్త్రము, యోగ శాస్త్రము కూడా వేదవేదాంగములన్నింటిని, క్షుణ్ణముగా నేర్చుకొని ప్రావీణుడయ్యెను. ఆ రోజులలో మణలి చిన్నయ్య మొదలియారు సంగీతసాహితీపరులందరికి ఆశ్రయమిచ్చి గౌరవించుచుండెడివారు. ముత్తుస్వామి దీక్షితులటుకుపోయి నివశించుచుండగ, వానికి చిదంబరనాథ యోగితో పరిచయమయ్యెను. దీక్షితులు భక్తి శ్రద్ధలకు, విద్యాగరిమకు మెచ్చుకొని ఆ యోగి మహామంత్రమునుపదేశించెనట. పిమ్మట నిరువురు కలసి కాశీ క్షేత్రమున ఆగిరి. అచ్చట దీక్షితులు వేదాంత శాస్త్రోపదేశములను, అష్టమహాసిద్ధులను సంపాదించి సంగీత శాస్త్రములో కూడా ప్రావీణ్యము గడించి దక్షిణమునకు తిరిగి వచ్చెను. నవగ్రహ కీర్తనలు, నవావర్ణ కీర్తనలు, పంచలింగ కీర్తనలు అతని పాండిత్య ప్రతిభ విశేషములను చాటును. కీర్తనలన్నియు సంస్కృతములో రచింపబడి విలంబ కలములో సాగుచు చాలా చరణములు కలిగి పెద్దవియై రాగభావములలో మొదటినుండి చివరకు చిప్పిలుచుండును. వీరి కీర్తనలలో వాడిని ధాతువు మరియొక సారి రాదు. 'గురు గుహ' అనుచు వీరి ముద్ర. వీరు 1835 లో తులకృష్ణ చతుర్దశినాడు భౌతిక కాయమును వీడిరి.

(Extract from : Telugu Vani, monthly journal of The International Telugu Institute, Vol. VI - Dec. 81-Jan. 82: Number 12-1 Vivekananda Printers, Hyderabad, A.P.)



# The Fastest Way For Your Savings To Grow...

# STATE BANK OF INDIA

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non-Resident (FCNR) or Non-Resident External (NRE Rupee) accounts.

## Multi-Currency option

FCNR deposits are available in a choice of 4 currencies - US Dollars, British Pounds, Deutsche Marks and Japanese Yen.

## Foreign Currency (Ordinary Non-Repatriable) Deposit Scheme

5-year dollar denominated FCNR deposits repayable in non-repatriable rupees are available with attractive features such as high interest rate and the facility of gifting.

## Fast, efficient service

You are a valued customber at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## Branches where you need them

When you bank with India, it is not good enough to have branches only in Calcutta, Bombay, Delhi and Madras. Your choice is not restricted to these 4 centers. You can choose from a wide choice of branches where you can open accounts.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; Low service charges for various services
* FCNR and NRE deposits are fully repatriable in dollars

CALL TOLL-FREE 1-800-227-4309
(for deposit schemes)

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57th St.) New York, NY 10022
1-800-227-4309/1-212-735-9600
42-08 Main Street, Flushing, NY 11355 - 1-718-445-3900
**CHICAGO:** 19 South LaSalle Street, Suite 200, Chicago, IL 60603 • 1-800-621-1299/1-312-621-1200
**WASHINGTON:** 2001 Pennsylvania Avenue, Suite 625, Washington DC 20006 • 1-202-223-5579
**(CALIFORNIA SUBSIDIARY)**
**LOS ANGELES:** 707 Wilshire Blvd., 19th Floor, Suite 1995, Los Angeles, CA 90017 • 1-213-623-7250
**ARTESIA:** 17127 Pioneer Boulevard, Suite A, Artesia, CA 90701 • 1-213-865-5009

# మెఱుపులు: "ఒక పరి కొకపరి"

వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ

చాలా నెలలక్రింద 'మెఱుపులు' అన్న శీర్షికను తెలుగుజ్యోతిలో నేను ప్రారంభించాను, ప్రతినెల కొన్ని తలపులు లిఖితం చేయవలెనన్న ఉత్సాహంతో. ఆ ఉత్సాహానికి మించిన తిరుగుడుతో పని ఎద్దడితో అది కుంటుపడ్డది. తిరిగి ప్రారంభించదలచాను, ఈమారు ద్విగుణీకృతదీక్షతో.

ప్రభ (అనగా మన రఘునాథ్‌గారి సతీమణి) అగుపడినప్పుడల్లా 'ఒకపాట పాడండి' అని నేనడిగితే, 'మీకు ఇష్టమయిన పాటే పాడతాను లెండి' అని – నా వయసుపైని జాలిచేతనో తనకూ ఆపాట ఇష్టమయ్యో – అన్నమాచార్యులవారి 'ఒకపరికొకపరి ఒయ్యారమై' అన్నపాట శ్రావ్యంగా వినిపిస్తుంది, సుబ్బలక్ష్మిగారి కాసెట్‌లోని మధురసంగీతం గుర్తుచేస్తూ.

ఆమె తటాలున నాకాపాట ఇష్టమన్నదే అన్న ఊహ మనస్సులో నాటుకపోయి, నాలో నేనే తర్కించుకోదొడగాను, ఆ పాటలోని వైశిష్ట్యం ఎలా ప్రచురించవలెనా అని. ఆ ప్రయత్న ఫలితమే (తిరిగి) యీ మెఱుపు.

తొలుదొల్త ఒక మనవి: అన్నమాచార్యులు మీద ఆదరణ, వేంకటేశ్వరునిమీద భక్తిభావన గాఢంగా ఉన్న పాఠకులకు ఈ వ్యాసం ప్రత్యేకంగా స్పందింపజేస్తుందనుకుంటాను. ఇతరులు కూడ ఇది కేవలం సారస్వతప్రయోగమన్న దృష్టితో చదివి సమీక్షించవచ్చును.

ఈ పాటలోని సంగీతమాధుర్యం – అది పాడేవారి కొలదిగదా – అలా ఉంచి, రచనాప్రతిభను పరిగణించుదాం. ఇది రెండు అంశాలుగా విశదీకరిస్తాను.

మొదటిది కవనంలోని చాతుర్యం. వేంకటేశ్వరుని మేన చల్లిన కర్పూరధూళి దిగకొని నలువంక చిందగా, పొగరువెన్నెల దిగబోసినట్లుండెనది. చిమ్మిన కర్పూరధూళియొక్క బాహుళ్యం, ధావళ్యం ఈ ఉపమానానికి దోహదమిచ్చాయి. ఇక రెండవ చరణంలోని అలంకారం కవితకే అలంకారం. 'జలజాక్షి వేంకటేశు మేన సింగారముగాను సరసైన సొమ్ములు ధరియించగా, మెఱుగుబోడియు అలమేలుమంగయు తాను మెఱుపు మేఘము కూడి మెఱసినట్లుండెనట'. ఈ భావనిరూపణకు ప్రాతిపదిక యిది. ఆయన శ్యామలాకారుడు, ఆమె పసిమి వన్నెల రూపసి. మేఘము ఉరములో ధగధగ మెఱసే శంపారోచిస్సు అమ్మవారు. ఈ భౌతిక సాధారణతను మించిన భావం ఇందులో నిగూఢంగా ఇమిడిఉన్నది.

మేఘము, మెఱుపు అన్యోన్యంగా ఉండాలి, ఫలవంతంగా వర్షం కురియవలెనంటే. మెఱుపులు ధగధగలేని మబ్బులు కేవలం 'భోగాపురి బొల్లి మబ్బు'లే అవుతాయి, వానచినుకులకు కల్లై. ఈ అన్యోన్యము విష్ణువుకు లక్ష్మికి గల అవినాభావసంబంధం స్ఫురింపచేస్తుందిచ; మరో విధంగా చెప్పవలెనంటే, పురుషునకు స్త్రీకి గల సంయోగస్థితిలోని సంపూర్ణత్వం సూచిస్తుంది. భూదేవికి జీవనాలు సిద్ధించే ప్రకృతి సత్యం ఈ విధంగా ఉత్ప్రేక్షించబడింది.

ఇక రెండవ అంశం ఈ పాటలోని అనభూతి నిరూపణ. వేంకటేశ్వరుని విగ్రహం చూచినదే. తిరిగిచూస్తూ, ఎన్నిమార్లు చూచినా తనివితీరకపోవటమేకాదు, ప్రతి తడవ వెనుకటి కన్న మిన్నగా ఏదో సౌందర్యం, గాంభీర్యం, పరమత్వం ఉన్నట్లు మన మనసుకు, హృదయానికి తట్టుతుంది. భౌతికంగా చూస్తే, 'మున్నును దేవళమ్మదియె, మూర్తియు నీవదె, భూషణాళి సంపన్నత గొల్పు వెల్గులవె, ప్రక్కల విగ్రహపంక్తి యద్దియే;' 'అవే కనులవేపదముల్ కరపంకజమ్ములున్, ముందుకు మొగ్గు నీ యభయముద్రయు శంఖము చక్రమున్ సదా యందములీను గడ్డమున కంటిన మచ్చయు మున్ను కన్నవే.' అయినను, 'క్రిందటిమాటి కన్నను సమృద్ధ కృపామతిగా స్ఫురించెదీ వెందులతో' యన్న నా 'సన్నుతి' కావ్యములోని పద్యభాగాలను ఇక్కడ స్పృశించినందుకు మన్నించండి. సందర్భ సాన్నిహిత్యం కారణంగా అలా చేశాను.

ఈ అనుభూతి ప్రతియొక్కరికి సమాన ప్రాబల్యంతో కలుగుతుందా అన్నది నాకు మించినప్రశ్న. దీనికి ప్రాతిపదిక ఆ బొమ్మలోని నవ్యత్వం కాదు, ఆనాడు పూజారులు చేసిన అలంకరణం కాదు. చూచినవారి హృదయఫలకంలో క్రమేపి అభివృద్ధి చెందుతున్న దివ్యసందర్శనోత్సుకత దీనికి కారణం. తమలోని పరిపక్వత ఒక సోపానంపైకి ఒరిగినకొలది ఆ వెంకన్నమూర్తిలో మఱొక మెట్టు ఎదిగిన దివ్యాకర్షణ అనుభవమవుతుంది. భౌతికంగా ఇది కన్నులకు కల్గిన మనోహరతర దృశ్యంగా తోచినా, వర్ణించినా, ఇది వాస్తవంగా హృదయాంతరసిద్ధికి, శుద్ధికి చెందిన విశేషం. చూచినకొలది కలకళలన్నీ మఱింత ఒయ్యారంగా ఆయన మొకంలో స్ఫురించటం దివ్యత్వానికి మన హృదయం సమర్పించే నిశ్చలాంజలికి చిహ్నం. ప్రకృతిలోగల సమస్తకళల కలయికలోగల సంపూర్ణతకు మించిన దివ్యత్వం ఏముంటుంది? అలాంటి కలయికే వేంకటేశ్వరుని మొగము అని అన్నమాచార్యులు వర్ణించారు. అది తడవ తడవకు ఎంత హృదయంగమంగా స్ఫురిస్తుందో, అది మన హృదయం మీద ఆధారపడివుంటుంది.

ఈ పాటలోని పల్లవిలో ఉన్న పరమార్థం నాకీవిధంగా అవగాహనమవుతుంది. అన్నమాచార్యుల కృతులు కేవలం భగవత్‌స్తోత్రపదాలేకాదు, కవితా సౌందర్యం అనుభూతి నైర్మల్యం కలిపి కరగించిన తెలుగుపలుకులు, ప్రణవనాదానికి ప్రతిస్వనంగా.

---

ఖరహరప్రియ - ఆది

ఒకపరి కొకపరి కొయ్యారమై
మొకమున కళలెల్ల - మొలచినట్లుండె

జగదేకపతిమేన జ - ల్లిన కర్పూరధూళి
జిగిగొని నలు వంక - జిందగాను
మొగి చంద్రముఖి నుర - ముననిలిపెగనుక
పొగరు వెన్నెలదిగ - బోసినట్లుండె

పొరిమెరుగు జెక్కుల - బూసిన తట్టు పునుగు
కరగియిరుదెసల - కారగాను
కరిగమనవిభుడు - గనుక మోహమదము
తొరగి సామజసిరి - దొలకినట్లుండె

మెరయ శ్రీవేంకటేశు - మేన సింగారముగాను
తరచైన సొమ్ములు - ధరియించగాను
మెరుగు బోడి అల - మేలు మంగయుదాను
మెరుపు మేఘముగూడి - మెరసినట్లుండె

# వాగ్గేయకారులు

– శొంఠి శారదాపూర్ణ

గేయాన్ని గానరీతిని సృష్టించువారు వాగ్గేయకారులు. వీరిని 'బయకారులు' అనడం వాడుకలో వున్నది. 'పాట వ్రాయటం', 'భావరాగ తాళయుక్తంగా, లయబద్ధంగా, మనోధర్మప్రపూరితంగా పైవ్రాయబద్ధ పాటను పాడడం' – ఈరెండు విశిష్టక్రియలను సమానధర్మంగా చేయగలగడం వాగ్గేయకారత్వం. మానవ జీవిత పరిణామ దశలన్నీ బయకారత్వంలో సాక్షాత్కరిస్తాయి.

'కన్నులకుఁ జల్వ చెవులకుఁ గమ్రతయును
శ్వాస సంస్తంభనమున నాసకును బలిమి
గాత్రమున రోమహర్షణ కలన మరియు
మనసునకుఁ దాండవంబు నాత్మకును శాంతి
సర్వరోగ సంహారణము జనుల కిచ్చు
గానకళ సర్వకళలలో మానితంబు'

శ్రీపానుగంటి వారు తమ 'మాలతీమాధవము' నందీవిధముగా నిర్వచించారు గానకళనుగూర్చి. సంగీత సాహిత్యములు గంగా యమునలవలె స్వకీయహృదయంలో సంగమించిన పండిత మూర్ధన్యులు, 'శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తిగానరసం ఫణి:' అని ప్రవచించారు, 'సంగీతమాపాత మధురం, సాహిత్య మాలోచనామృతమ్' అని వ్యాఖ్యానించారు.

సంగీత కళ వసుధైక భాష మాత్రమే గాక సకల ప్రాణ సమాన భాష. విశ్వజనీనమైనకళ. దీనికి 'గాంధర్వము' పర్యాయపదము. భౌమ్యావరణమును సులభముగా అతిక్రమింప చేయునట్టిది, భక్తియోగ సాధనం సంగీతసాహచర్యము, గానకళ। సంగీతరత్నాకరం గాంధర్వకళ నిట్లు స్తుతించింది, 'ధర్మార్ధ కామ మోక్షాణాం ఇదమేకైక సాధనం'.

పూర్వజన్మ సంసారవాసనలు, సృష్టిలో చలనశీలానికి, భూభ్రమణ గుణానికి కారణమైన భగవత్కృప, గురుశుశ్రూషచేత ఆగర్భ నైసర్గిక శక్తితో వాగ్గేయకారత్వం నెరపి, జగతికి ఆరాధ్యులైన గానకళోపాసకుల సంస్మరణ ఇది। అతిప్రాచీనకాలంనుండి క్రమేణవికసనమునొందిన భారతీయసంగీత కళలో లక్షణ గ్రంధములనేకములు. ఉమావతము, వీణాలక్షణము, సంగీత చూడామణి, సంగీత సుధాకరము, సంగీతోపనిషత్సారోద్ధారము, రసకౌముది, సంగీత దర్పణము – మొదలయినవి.

శారదాతనయుడు, శార్ఙ్గదేవుడు, భరతముని, శుభంకరుడు, దామోదరుడు, శ్రీకంఠుడాదిగాగల లక్షణగ్రంధకర్తల తర్వాత స్మరింపవలసిన అర్వాచీన వాగ్గేయకారులు సంగీతమూర్తి త్రయము, పదకవిత పితామహుడన్నమయ్య మొదలయినవారు. వాగ్గేయకారులు సాహిత్యము రచించునపుడు ప్రత్యేకతా సాంకేతికముగ, ఒకనిర్దిష్ట స్థలమున విధిగ ప్రయోగించే పదవిశేషం 'ముద్ర' అని పిలువబడుతుంది. ద్వాదశ ముద్రలు వాడుకలో ఉన్నవి. వాగ్గేయకారుల ముద్రలు ద్వివిధములు. తమ సాహిత్యంలో తమనామమునే వ్యవరరించిన 'స్వనామముద్ర' జయదేవ, మీరాబాయి, త్యాగరాజాదుల ముద్రలు.

అభీష్టదేవతనామము ఉపయోగించిన 'అన్యనామముద్ర' ముత్తుస్వామి దీక్షితుని 'గురుగుహ'; స్వాతితిరునాళ్ 'పద్మనాభ'. సంగీతకళలో ఆంధ్రత్వం గూర్చి, తెలుగు గూర్చి ప్రస్తావన। సంగీతరచనకన్నివిధముల అనువైనభాష అజంతభాష. సంగీతనాదం వెలార్చే శక్తి అచ్చులకున్నట్లు హల్లులకి లేదు, అనునాశికశబ్దాలకు తప్ప. దృతాంతములయిన పదములు స్వాదువులు, వీలు. దక్షిణభాషలలో తెలుగు అజంతభాష. పూర్వోక్తములైన ఉపపత్తుల చేత సంగీతకళాభినివేశము సరితరించుకొన్న భాష తెలుగని చెప్పవచ్చును. ఆంధ్రుల అదృష్టం కృషి ఎన్నదగినది. సౌష్ఠవము-సౌకుమార్యము-సౌందర్యము. ఈ సకారత్రయము తోడుగా 'తెలుగు' వాగ్గేయకారుల ఉపాసనలో చక్కని 'వెలుగు' సంతరించుకున్నది. సంగీతత్రిమూర్తులాదిగాగల తెనుగు వాగ్గేయకారుల ప్రస్తావన తరువాతి అంశం.

త్యాగరాజస్వామి: (1767–1847) త్రిమూర్తులలో ప్రధములు. శొంఠి వేంకటరమణయ్యగారి వద్ద శిష్యరికం. 24,000 రచనలు చేసినట్లు చరిత్రకారులమాట శ్రీరామభక్తుడు. స్వనామ ముద్రతో దివ్యనామ కీర్తనలు, ఉత్సవసంప్రదాయ కీర్తనలు రచించిరి. ప్రహ్లాదభక్తవిజయము, నౌకాచరిత్రము సుప్రసిద్ధములు. వీణకుప్పయ్య, సుబ్బరామభాగవతార్ వీరిశిష్యులు.

## మంచి మనిషి

నాకు కులము లేదు
అయినా వుంది గుణము
నాకు మతము లేదు
అయినా వుంది మానవత
నాకు అమ్మ లేదు
అయినా వుంది అమ్మలగన్న
అమ్మ భారతమ్మను
చూడలేదు నాతండ్రిని
అయినా చూశాను దేశపితను
చదువలేదు నేను
అయినా చదివాను కుల
మదాంధుల కుట్రలను
కళ్ళు లేవు నాకు
అయినా చూశాను మత
పిశాచములు రేపు మంటలను
చెవులు లేవు నాకు
అయినా మాట్లాడాను మలినము
లేని మహాత్ముల జీవితాల
మాధుర్యమును గూర్చి

— డి. రామకృష్ణయ్య
*Hyderabad, India*

## వజ్రాల రేఖ

ప్రాపంచిక బంధాలు
పదుగురి మనస్తత్వపు మాటలు
పరిపరివిధాల మనస్సును
పరుగులు తీయిస్తూ, కృంగిస్తుంటే,
బాదరబందీ అంటే యిదే కాబోలు!
బాధ్యతలు తీరేదెప్పుడోనని
బేలనై, విచారంగా
బయటకువచ్చి కనులెత్తిచూస్తే,
ఆకాశంలో ఒక వెలుగురేఖ
ఆశ్చర్యంగా అలవోకగా
వళ్ళు ఝులధరించేటట్లు
అందంగా కనిపించింది.
కలనా? ఇది భ్రమనా?
అని సంశయాత్మను
కోటి చల్లనికిరణాలతో
కరుణామృతంతో
ఆపాదమస్తకం కౌగలించుకుని
వజ్రాలకాంతికన్నా మిన్నగా
వెలుగులపుంజమై
నన్ను ఆవరించావు ప్రభూ!
నా అజ్ఞానాన్ని తొలగించిన
నీకేమివ్వను ప్రభూ!!

— పి.రాజ్యలక్ష్మి రంగారావు
*Madras, TN, India*

ముత్తుస్వామిదీక్షితులు: (1776-1835) హంసధ్వనిరాగకర్త. తండ్రి రామస్వామిదీక్షితులు. సుబ్రహ్మణ్యస్వామి భక్తుడు. అవ్యనామముద్ర 'గురుగుహ'. నవగ్రహ కృతులు, షోడశగణపతి కృతులు, నవార్ణవ కృతులు మొదలుగా 300 కీర్తనలు రచించారు. వీరి కృతులలో రాగముద్ర, క్షేత్రముద్ర, ప్రబంధముద్ర కనబడతాయి.

శ్యామాశాస్త్రి: (1762-1827) సంగీతత్రిమూర్తులలో మూడవవారు. మధుర మీనాక్షి పై వీరల్లిన 'నవరత్నమాలిక' ప్రసిద్ధము, రచన కదళీపాకము. ఆనందభైరవి రాగముపై మక్కువ. చాపుతాళములో రచనలు మెండు.

అన్నమాచార్య: (1424-1503) తాళ్ళపాక గ్రామవాసి. పదకవిత పితామహుడు. తిరుపతి శ్రీనివాసుని భక్తుడు. 32,000 సంకీర్తనలు వ్రాసినారని ప్రతీతి. 60 వరకు రాగములలో కీర్తనలు రచించారు. వీరి అమరసింధు సామంతం, తెలుగు కాంబోది రాగాలీనాడు వాడుకలో లేవు

స్వాతితిరునాళ్: (1813-1846) 'బాలరామభరతం' నాట్యశాస్త్ర గ్రంధకర్త. శ్రీబాలరామవర్మ పుత్రుడు సహజనామం 'శ్రీపద్మనాభదాస వంచిపాల శ్రీరామవర్మ పెరుమాళ్'. 13 భాషలలో విద్వాంసులు. వీరు అబ్జనాభ, పంకజనాభ, జలరుహనాభ ముద్రాంకితులు. వీరి స్వరజతులు తానవర్ణములు, జావళీలు, పదములు, కీర్తనలు ప్రసిద్ధములు.

క్షేత్రయ్య: సహజనామం వరదయ్య. దివితాలూకా కూచిపూడి సమీపంలోగల మొవ్వగ్రామవాసి. 45,000 పదములు క్షేత్రయ్య పదములుగా ప్రసిద్ధి. మువ్వగోపాల ముద్ర. శృంగారరస ప్రధానాలు.

తీర్థనారాయణస్వామి: (1700-) గోదావరిజిల్లా కూచిమంచి అగ్రహారనివాసి. వీరి 'కృష్ణలీలాతరంగిణి' సంస్కృతభాషలో శ్రీకృష్ణపరంగ వ్రాయబడ్డది. నృత్యానుకూలమైన శబ్దాలుగల సాహిత్యం. 'పారిజాతాపహరణ' యక్షగానకర్త.

సారంగపాణి: వీరివి యక్షపదాలు హాస్యరస శృంగారరస ప్రధానాలు 'వేణుగోపాల' ముద్ర. తెలిసెనే (మోహన), ఇందుకానికు పంచాంగం (సౌరాష్ట్ర) ప్రసిద్ధం.

రామదాసు: (1620-1688) భద్రాచల నివాసి. అసలు పేరు కంచర్ల గోపన్న, శ్రీరామభక్తుడు. 'స్వనామ' ముద్ర రచనలలో కలదు. భక్తిరసప్రధానం.

ఘనం శీనయ్య: ఘనరాగాలలో రచన చేసి, పాడి పేరొందినవారు. 'మన్నారు రంగముద్ర'. మగవాడు వలచె, శివదీక్షా పరురాలను సుప్రసిద్ధం.

వేంకటమఖి: లక్షణ గీతములు వ్రాసిన వాగ్గేయకారులు. వీర 'చతుర్దండి ప్రకాశిక' 1660లో వ్రాయబడ్డది.

వీణకుప్పయ్యర్: 'గోపాలదాస' ముద్ర. కీర్తనలలో 'వరదవేంకట' ముద్ర పదాలలో కనిపిస్తుంది. (1845-1917). శ్రీత్యాగరాజస్వామి శిష్యులు. గానచక్రవర్తి బిరుదాంకితులు. వేణుగోపాలస్వామి భక్తులు. శ్రీవేంకటేశ్వర పంచరత్నములు, శ్రీకాళహస్తీశ్వర పంచరత్నములు, త్రిపురసుందరీ కృతులు ప్రసిద్ధములు.

జయదేవుడు, మీరాబాయి, తులసీదాసు, ఆదిగాగల మహాకవుల రచనలలో గానకళ యశః పూర్ణమై, అపూర్వదశననుభవించినది.

ఈశతాబ్దంలో గానకళ రూపమెత్తినట్లు ఆంధ్రదేశంలో అవతరించిన అభినవ వాగ్గేయకారుడు శ్రీమంగళంపల్లి బాలమురళీకృష్ణ. 'మురళి' వీరి ముద్ర. వీరి అపూర్వతిల్లానాలు, 72మేళకర్త రాగాలో రచనలు, తెలుగువారికి భగవత్ప్రసాదాలు.




## అంతా మిథ్య

సూర్యోదయం తూర్పుదిక్కున
సూర్యాస్తమయం పశ్చిమాన
భూభ్రమణం కల్పించిన భ్రమయే అది
పామరుడా! ఇదంతా ఒక మిథ్య.

వెన్నెలనిచ్చిన చందమామయే
కాలు పెట్టిన వ్యోమగామికి
రాళ్ళుతప్ప వెన్నెలేది?
పామరుడా! ఇదంతా ఒక మిథ్య.

నిశారాత్రిలో కనబడే నక్షత్రాలు
పట్టపగట్లో పారిపోయాయా!
సూర్యకాంతి కల్గించిన భ్రమయే అది
పామరుడా! ఇదంతా ఒక మిథ్య.

ఎప్పుడా చూడని ఒక ఆడపడచు
మూడుముళ్ళుతో భార్యాగా మారి
పెళ్ళికిముందు ఆ కుమారే చెల్లిగా చలామణీ
పామరుడా! ఇదంతా ఒక మిథ్య.

పిచ్చిదాచి, పెళ్ళిచేస్తే
పిచ్చి కుదర్లేదు సరికదా
వచ్చింది పిచ్చి మంచివనితకి
పామరుడా! ఇదంతా ఒక మిథ్య.

భర్తపోషణలో పెరిగిన 'హౌస్‌వైఫ్'
ఉద్యోగం రాగానే మార్చింది 'లైఫ్'
ఏడాదిలోగా 'డైవర్సుకి ఫైల్'
పామరుడా! ఇదంతా ఒక మిథ్య.

కూతురు లేచిపోయినా ఒక ప్రక్క
పరులతప్పుల నెంచేటి అమ్మలక్కల
స్వలోపాలను కప్పుకొనుటో లెఖ్ఖా!
పామరుడా! ఇదంతా ఒక మిథ్య.

అనుభవించా పేదరికం కొన్ని దశాబ్దాలు
అకస్మాత్తుగా వచ్చాయి 'లాటరీ'లో లక్షలు
అమాంతంగా వచ్చాయి ఆప్యాయతలు
పామరుడా! ఇదంతా ఒక మిథ్య.

డబ్బున్న రోజుల్లో చుట్టూరా 'జనానా'
ఖాళీ అయింది ప్రస్తుతం 'ఖజానా'
స్ఫురించింది చెయ్యాలని దేవుడికి భజన
పామరుడా! ఇదంతా ఒక మిథ్య.

దేవుడా దెయ్యమా అన్న ప్రబుద్ధుడే
మిసిసిప్పి వరదల్లో ఆస్తిపోగానే
'ఫుడ్‌బాంక్ లైన్'లో నిలబడి చెప్పిన సందేశం.
పామరుడా! ఇదంతా ఒక మిథ్య.

—డా. సుదర్శన్ రాజ్
*Gwelf, ONT, Canada*

# NORTH SOUTH FOUNDATION
# SPELLING AND VOCABULARY NATIONAL CONTEST 1994

As a service to the Indian community, the NORTH SOUTH FOUNDATION, in cooperation with many organizations across the US, is conducting a spelling and vocabulary contest for children. This contest is open to **all** Indian American children. The purpose of this competition is to recognize and promote excellence, and to foster friendship among our children.

Children are invited to register in the following categories: 1) Spelling competition for children in grades 3 to 7 and of ages 8 to 11 yrs.. 2) Spelling and vocabulary contest, Level I for children in grades 7 to 9 and of ages 12 to 14 years. 3) Spelling and vocabulary contest, Level II for children in grades 9 to 11 and ages 15 to 17 years. Younger children are allowed to participate in the older age categories on an equal basis. However, each contestant is allowed to participate in only one category and in only one regional center.

The New Jersey regional contest is scheduled to take place on **23rd & 24th of April '94** at the AT&T Bell Lab auditorium in Murray Hill, NJ. **The last date for registration for the NJ regional contest is April 10, 1994.** The winners in each category and region will be invited to compete in the **championship finals scheduled to take place in New Jersey on September 10, '94.** If you need further information please send a stamped and self-addressed envelope for a detailed brochure. Registrations received after April 10th should be accompanied by a late registration fee of $25.

The following scholarships will be awarded to winners of the championship finals in each category. These scholarships are redeemable in his/her freshman year in college:

❁1st Prize..$2,000 ❁2nd Prize..$1,000 ❁3rd prize..$600

## REGISTRATION FORM

Contestant's Name

-----------------------------------

Age D.O.B

------- -------------

**Reg. fee $10 Check#. Date**
**Late Registration fee $25**

-----------------------------------

Contest Category Check one below

Spelling under 12 yrs. of age* ( )

Spell & Vocabulary Level I ( )
Under 15 yrs. of age*

Spell & Vocabulary Level II ( )
Under 18 yrs. of age*

*age as of 10th September

## PARENT FILL IN BELOW

Father's Name

-------------------------------

Occupation

-------------------------------

Mother's Name

-------------------------------

Occupation

-------------------------------

Address

-------------------------------

-------------------------------

Telelphone# (Res)

-------------------------------

I wish to donate money
$100 ( ) $50 ( ) $20 ( )

## INFORMATION CALL

Ram Rao 201-691-6959
Usha Raghunath 908-463-0876
Satyam Srikonda 201-427-4047
Rama Chalikonda 908-873-3773
Madhavi Polepalli 908-264-7422
Nirmala Kocherlakota 302-1063
Kocherlakota Krishna 957-0404
Lakshmi Kamalakar 908-548-5587
K. V. Rao 718-886-4647
Aruna Dasika 201-533-1653
Pullaiah Sannuthi 908-257-1358
Ranjani Pothuri 908-308-1709
Dama Venkaiah 718-961-3654
Murali Gavini 908-464-4159

***Mail all completed applications with check for $10 payable to North-South Foundation to:***

**North South Foundation**
**58 Crane Circle**
**New Providence, NJ 07974**
Deadline: April 10, 1994

# A STEP IN THE RIGHT DIRECTION

Namaste.
Welcome to the first ever Chinmaya Mission Tristate Center Youth Group. We, Karthik and Sunitha, are very excited about this group. This is a completely YOUTH run organization. It's success depends totally upon each of us. In order to make this work we all need to put in lots of input and ideas.

Thanks to Swamiji's generosity and lots of hard work by everyone, our first camp was a huge success and loads of fun. All the funds raised during the camp go to the treasury of the Youth group. We have many budding ideas and activities planned which we have included in this newsletter. Take a look at them and give us feedback.

We are very optimistic and look forward to a flourishing year. With all our members actively participating, we will easily achieve our goals. We will shortly be mailing out a questionnaire. Kindly take the time to fill it out and RETURN it. We really value your opinion.

Since the problems we face are not always black and white, the CMTC Youth group is something we can always turn to for guidance and reassurance as Hindus. Lets realize the opportunity we have and make the most of it.
Hope to hear from you soon...

Sincerely,
Karthik and Sunitha

*Special Thanks to...*

* Swami Shantanandaji
* Br. Sri Krishnamoortiji
* Our Yoga and Japa inspirational speakers: Ms. Lauri and Ms. Uma
* The Ottawa Youth camp members
* Our group discussion leaders
* The many parents who contributed in inumerable ways and made this camp possible

Our most heart felt thanks to H.H.Swami Chinmayanandaji for his eternal love and guidance, and for making all this possible. We hope to make him proud of his youth. Hari Om.

Return all responses to: CMTC Youth Group
11 Stanford Place
Princeton Jct., NJ 08550

Here are some of our plans for the Youth Group:

* Need to form a Board of Trustees for the Youth Group. Please contact us if you are interested.
* Trip to Ottawa for their Youth Camp in April
* Setup a second Youth Camp around June 20 Need lots of input and help to arrange it.
* Start a series of lectures/discussion groups on Hindu culture and Self-unfoldment Give us topic ideas that you are interested in.
* Need volunteers to help out for the CMTC lecture series during July 23-30
* Form a sub committee composed of high school students for which representatives are needed. If interested please contact us.

We want to form a Bhajan Group.
So we'll need your help, cooperation, and talent. We need people who can play:

* Tabla (Indian drum)
* Keyboard
* Harmonium
* Flute, Violin, or any other instrument you can play,

AND, of course,

* Lots of SINGERS!

We may be able to provide a few of the instruments if you don't have access to them.
Any and all help will be appreciated.
Please contribute your favorite bhajans.
We can make it happen, but ONLY if we do it together.

Think of a name for our Youth Group. It must be something that is based in Hindu philosophy and is concise or can be abbreviated, preferably, to a pronounceable word. Have fun with it!! Come on...get those creative juices flowing and write to us with your ideas!!

# INDIA IN THE RECORDS

**Gul Mohammad** of old Delhi entered the 1991 Guinness Book as the shortest man in the world. Gul, (b. 1957) is only 57.15 cm tall and weighs 17 kg.

**Human Computer:** Mrs. Shakuntala Devi demonstrated the multiplication of two 13-digit numbers 7,686,369,774,870 x 2,465,099,745,779 picked at random by the Computer Department of Imperial College, London, on 18 June 1980, in 28 sec. Her correct answer was 18,947,668,177,995,426,462,773,730.

**Longest Hair:** Swami Pandarasannadhi, the head of the Tirudaduturai monastery, Tanjore district, Madras, was reported in 1949 to have hair 26 ft. (7.92 m) in length.

**Crowds (Largest):** The greatest recorded number of human beings assembled with a common purpose was an estimated 15 million at the Hindu festival of Kumbh-Mela, which was held at the confluence of the Yamuna (formerly called the Jumna), the Ganges and the invisible 'Saraswati' at Allahabad, Uttar Pradesh, on Feb 6, 1989.

**Greatest Rainfall:** 930 cm (366.14 in.) Cherrapunji, Meghalaya, (July 1861)—12 months: 2646 cm (1,041.78 in.) Cherrapunji, Meghalaya (Aug 1860—July 31, 1861).

**Largest Kitchen:** The largest kitchen ever set up has been the Indian Government field kitchen set up in April 1973 at Ahmadnagar, Maharashtra, in the famine area. The kitchen daily provided 1.2 million subsistence meals.

**Balancing on one foot:** The longest recorded duration for balancing on one foot is 34 hours by N. Ravi in SathhAmangalam City, Tamil Nadu, April 17-18, 1982. The disengaged foot may not be rested on the standing foot nor any sticks be used for support or balance, but 5-minute rest breaks are allowed after each hour.

**Most Recordings:** Miss Lata Mangeshkar (b. 1928) between 1948 and 1985 has reportedly recorded not less than 30,000 solo, duet and chorus backed songs in 20 Indian languages. She frequently had 5 sessions in a day and has backed more than 2000 films.

**Longest Finger Nails:** Shridhal Chillal, (b. 1937) of Pune. The aggregate measurement, by 19 March, 1991 was 452.5 cm. for the 5 nails on his left hand (thumb 102.5 cm). He last cut his nails in 1952.

**Standing:** The longest period on record that anyone has continuously stood is for more than 17 years in the case of Swami Maujgiri Maharaj when performing the Tapasya or penance from 1955 to 1973 in Shahjahanpur, Uttar Pradesh. When sleeping, he would lean against a plank. He died aged 85 in Sept. 1980.

**Wing Commander M. Dutt,** an IAF helicopter pilot, won a place in the record book in 1990 for the largest-ever high-altitude rescue operation by helicopter anywhere in the world. He did the feat from November 14-18, 1986 by flying a record number of 75 rescue sorties to save 145 people from the jaws of icy death.

**VRP Rahman,** a ground engineer of the Air Force in Chandigarh won a place by his 20 days non-stop dancing.

continued

# The Psychological Causes of Human Problems of Yoga

Every individual encounters difficulties in the course of his existence. Quite apart from physical and psychological illnesses, there are many problems in our lives. Doctors, psychologists and psychiatrists all try to solve them, but in fact, it is we ourselves who solve them by becoming conscious and co-operating with the natural forces of life to be found inside us.

Fear, hostile attitudes, inferiority and guilt complexes are the causes of such problems, while faith, love, confidence and tolerance are positive, constructive forces. We must therefore rid ourselves of negative mental states by certain specific affirmations, i.e., transform the negative into positive attitudes. Once we have done so we have eliminated all our problems and difficulties, thus improving our entire life by living in a state of happiness and harmony.

'Where there is a problem, there is a solution', says an ancient Hindu proverb. Whenever we have a problem, we must correct the cause, for in this way the difficulty disappears. To achieve this, absolute mental discipline is required, i.e., we should train the mind to remain totally conscious of what it is thinking, saying and doing.

This is why all ancient texts on Yoga continually repeat that disciplining of the mind is absolutely indispensable, and the practice of Asanas and Pranayama will help to achieve the required results.

*To conclude, as already stated, Yoga is not just a system of physical postures or breathing exercises, beneficial to health, youth and longevity—as certain people believe—but an art of living harmoniously and creatively on the basis of a complete experience of the whole being.* It is a method which aims at opening the source of creative inspiration hidden inside the human psyche. It is an act of self-manifestation and the multiplicity of our being. Yoga lays the foundations for a higher form of self-development and a deeper consciousness of self, eliminating the undesirable psychological causes of all human problems.

Three main points will serve to help the reader become more aware, in his attempt to eliminate various personal problems. He should:

(1) Completely eliminate the negative states of consciousness.
(2) Bring them into harmony by positive, constructive mental attitudes.
(3) Practise the Asanas and Pranayama.

In the following pages, the reader will find a number of examples taken from among the most common human problems. I have had many years' experience of them with my pupils, and thanks to Yoga discipline, have produced surprising results.

## Indecision

**Causes**

Timorous attitude, weakness, absent-mindedness, lack of purpose and ideals, inability to concentrate, lack of assurance, sloth and lack of initiative.

**Attitudes to be adopted**

Courage, firmness, will-power, aims and ideals, disciplined thought, self-confidence, initiative.

**Pranayama**

Rhythmic breathing, Nadi-Sodhana (alternate breathing,) Kumbhaka (retention of the breath).

**Asanas**

Yoga-Mudra (The Symbol of Yoga), Uddiyana (Raising of the Diaphragm), Supta-Vajrasana (The Supine Pelvic Posture), Vakrasana (Spinal Twist), Bhujangasana (The Cobra Posture), Viparitakarani (The Inverted Posture), Savasana (Complete Relaxation Posture).

## Haste

**Causes**

Impatience, lack of organization, disorder, nervousness.

**Attitudes to be adopted**

Patience, organization, order, calm.

**Pranayama**

Rhythmic breathing, Kapalabhati (breathing that revitalizes the body), Nadi-Sodhana (alternate breathing).

# INDIA IN THE RECORDS

**Capt. Nivedita Bhasin,** of Indian Airlines at 26 became the youngest pilot in civil aviation history to command a jet aircraft when she piloted IC-492 (Bombay-Aurangabad-Udaipur) on January 1, 1990.

**Operations (Most):** Padmabhushan Dr. M. C. Modi, a pioneer of mass eye surgery in India since 1943, has performed 833 cataract operations in a single working day and a total of 595,019 till Jan. 1987.

**Lowest Murder Rates:** In the state of Sikkim, in the Himalayas, murder is practically unknown, while in Hunza area of Kashmir, in the Karakoram, only one definite case by a Hunzarwal has been recorded since 1900.

**Milind Deshmukh,** a Pune youth walked his way into the Guinness Book by covering 65 km, with a full milk bottle balanced on his head.

**Longest Palindromic Words:** The longest in the English language is 'redivider' (9 letters). The 9-letter word, 'Malayalam', is the name given to the language of the Malayali people in Kerala.

**Classical Concert attendance:** An estimated 800,000 attended a free open-air concert by the New York Philharmonic conducted by Zubin Mehta, on the Great Lawn of Central Park, New York, on 5th July 1986, as part of the Statue of Liberty Weekend.

**Longest Moustache:** Masuriya Din (b. 1908), a Brahmin of the Partabgarh District in Uttar Pradesh. His moustache grew to an extended span of 8 ft 6 in (259 cm) between 1949 and 1962.

**Largest Funeral:** The funeral of the charismatic C. N. Annadurai (died 3 Feb. 1969) T. Nadu Chief Minister was, according to a police estimate attended by 15 million.

**Driving Test:** The most driving tests by Mrs Git Kaur Randhawa (b. 1937) of Midde Sex, UK, who triumphed at her 48th attempt in 1987.

**Largest Bank:** The bank with the most branches is the State Bank of India which had 12,462 branches on January 1, 1991 with assets of £22 billion. (Rs. 1,10,000 crore)

**Milk Yields:** A 15-year-old goat owned by Mrs. Nanbui Meghani of Bhuj, Gujarat, was reported in November 1984 to have lactated continuously for 12 years.

**Highest Bridge:** The highest road bridge is at an altitude of 5602 m (18,380 ft) near Khardung La, Ladakh, built by the Indian army in Aug. 1982. This Bailey Bridge is only 30 m (98.4 ft) long.

**Whistling:** Vanka Ravindra Kumar of Guntur, Andhra Pradesh whistled for 45 hrs 20 min from 10 - 12 March 1990.

**Chest expansion:** Surinder Singh Azad, a Superintendent in Customs Department established two amazing records. He can expand his chest by 9 inches. He claims to have driven his scooter only in the fourth gear since 1979 which he demonstrated by riding for 534 km on the top gear.

**Busiest Bridge:** The world's busiest bridge is the Howrah Bridge across the River Hooghly in Calcutta. In addition to 57,000 vehicles a day it carries an incalculable number of pedestrians across its 457 m (1,500-ft)-long 22 m (72-ft)-wide span.

**Highest Filling Station:** The highest petrol filling station in the world is at Leh, Ladakh, India at 3658 m (12,000 ft) operated by Indian Oil.

MANORAMA YEAR BOOK 1994

**Asanas**

Vakrasana (Spinal Twist), Supta-Vajrasana (The Supine Pelvic Posture), Dhanurasana (The Bow Posture), Mayurasana (The Peacock Posture), Sarvangasana (Shoulder-stand), Sirshasana (Head-stand), Savasana (Complete Relaxation Posture).

## Nervousness

**Causes**

Haste, irrationality of thought, useless conflicts, agitation.

**Attitudes to be adopted**

Poise, order, appeasement, calm.

**Pranayama**

Rhythmic breathing, Nadi-Sodhana (alternate breathing without retention of the breath).

**Asanas**

Paschimottanasana (Stretching of the back and leg), Viparitakarani (The Inverted Posture), Sarvangasana (Shoulder-stand), Matsyasana (The Fish Posture), Sirshasana (Head-stand) Savasana (Complete Relaxation Posture).

## Excessive Touchiness

**Causes**

Inferiority complex, lack of understanding, egocentricity, guilt complex.

**Attitudes to be adopted**

Peace of mind, self-confidence, understanding and tolerance, selflessness.

**Pranayama**

Rhythmic breathing, Bhastrika (Bellows), Nadi-Sodhana (alternate breathing).

**Asanas**

Uddiyana (Raising of the diaphragm), Yoga-Mudra (The Symbol of Yoga), Ardha-Matsyendrasana (Simplified version of the Yogi Matsyendra Posture), Halasana (The Plough Posture), Sarvangasana (Shoulder-stand), Savasana (Complete Relaxation Posture).

## Nightmares

**Causes**

Fear, guilt, depression and anxiety, lack of self-confidence, tension.

**Attitudes to be adopted**

Faith, serenity, calm and peace, self-confidence, relaxation

**Pranayama**

Kapalabhati (breathing that revitalizes the body), Ujjayi (energy-renewing Pranayama), Bhastrika (Bellows).

**Asanas**

Uddiyana (Raising of the diaphragm), Supta-Vajrasana (The Supine Pelvic Posture), Mayurasana (The Peacock Posture), Paschimottanasana (Stretching the back and legs), Viparitakarani (The Inverted Posture), Sirshasana (Head-stand), Savasana (Complete Relaxation Posture).

## Disharmony

**Causes**

Sudden changes of mood, pettiness, hostility to others, emotional conflicts, selfishness, anxiety.

**Attitudes to be adopted**

Evenness of temper, tolerance and generosity, kindness, inner peace, selflessness, faith.

**Pranayama**

Rhythmic breathing, Kumbhaka (retention of the breath), Nadi-Sodhana (alternate breathing).

**Asanas**

Yoga-Mudra (The Symbol of Yoga), Vakrasana (Spinal Twist), Mayurasana (The Peacock Posture), Paschimottanasana (Stretching the back and legs), Sarvangasana (Shoulder-stand), Savasana (Complete Relaxation Posture)

"The distant mountains seem easy of access and climbing, the top beckons, but, as one approaches, difficulties appear, and the higher one goes, the more laborious becomes the journey and the summit recedes into the clouds. Yet the climbing is worth the effort and has its own joy and satisfaction. Perhaps it is the struggle that gives value to life, not so much the ultimate result. Often it is difficult to know which is the right path; it is easier sometimes to know what is not right, and to avoid that is something after all. If I may quote, with all humility, the last words of the great Socrates: 'I know not what death is - it may be a good thing, and I am not afraid of it. But I do know that it is a bad thing to desert one's past, and I prefer what may be good to what I know to be bad.'"

- Jawaharlal Nehru

## Wonders of the Sky

I often lie on the grass
And look up at the pale blue sky
And think of things like the stars
Which stare down at me
With a bright glow.
How they twinkle and how they glitter
Oh! there comes the moon, big and round
with a shine that makes me smile.
How I wish I could reach the sky
To see all the wonders!!

*Sagarika Koka (Age 9)*

SEND YOUR QUESTIONS, REACTIONS, AND ARTICLES TO:
A STEP IN THE RIGHT DIRECTION
C/O TFAS
1061 VAIL ROAD
PARSIPPANY, N.J. 07054

## Obsession

**Causes**

Mistrust, anxiety, guilt complex, fear, superstition, lack of self-confidence.

**Attitudes to be adopted**

Confidence, relaxation, understanding, faith.

**Pranayama**

Rhythmic breathing, Nadi-Sodhana (alternate breathing), Bhastrika (Bellows).

**Asanas**

Uddiyana (Raising of the diaphragm), Vakrasana (Spinal Twist), Halasana (The Plough Posture), Paschimottanasana (Stretching the back and legs), Sarvangasana (Shoulder-stand), Sirshasana (Head-stand), Savasana (Complete Relaxation Posture).

## Melancholy

**Causes**

Lack of a sense of humour, fear, moroseness, negative attitudes, pessimism, depression.

**Attitudes to be adopted**

Sense of humour, faith, gaiety, positive attitudes, optimism, liveliness and enthusiasm.

**Pranayama**

Breathing that purifies, Nadi-Sodhana (alternate breathing), Bhastrika (Bellows).

**Asanas**

Supta-Vajrasana (The Supine Pelvic Posture), Trikonasana (Triangle Posture), Ardha-Matsyendrasana (Simplified version of the Yogi Matsyendra Posture), Halasana (The Plough Posture), Sarvangasana (Shoulder-stand), Sirshasana (Head-stand), Savasana (Complete Relaxation Posture).

## Frustration

**Causes**

Lack of interest in life, narrow-mindedness, excessive reserve, lack of courage, inhibitions, selfishness.

**Attitudes to adopt**

Enthusiasm and interest in life, open-mindedness, interest in others, fulfilment, selflessness.

**Pranayama**

Rhythmic breathing, Nadi-Sodhana (alternate Breathing), breathing that purifies.

**Asanas**

Baddha Konasana (Yoga-Mudra, feet joined), Halasana (The Plough Posture), Vakrasana (Spinal Twist), Sarvangasana (Shoulder-stand), Savasana (Complete Relaxation Posture).

FROM THE COMPLETE BOOK OF YOGA by SRI ANANDA



"I called in sick today—but as soon as I hung up the phone, I felt a lot better."

కళాకారులకు మరియు కళాభిమానులకు ఆహ్వానము

# డెలవేరు లోయ తెలుగు సమితి

వారు ఏప్రియల్ 30, 1994 న ఉగాది సందర్భమున నిర్వహించు

## ద్వితీయ ఉత్తర అమెరికా
## సాంస్కృతిక ప్రదర్శనల పోటీలు

అంశములు: నాటికలు, జానపద నృత్యములు(Solo & Group)

### పాల్గొనువారు:

Tri -State Telugu Assn (Chicago)
Ottawa Telugu Assn.
Telugu Fine Arts Society (NJ)
Yedavalli Nagesh & Co., (NY)
Telugu Assn. of Greater Washington
T.L.C.A. of New York
Telugu Samithi (Pittsburg)
Telugu Assn. of Connecticut
Telugu Associaton of Greater Delaware Valley

Place: Junior High School, Lansdale, PA
Date: Apr 30, 1994 ( Saturday)
Time: 12:30 P.M.

Admission: Family $ 20
Single $ [illegible]
Students [illegible]

Pre-Registration Available; Send Your name and Check (Payable to TAGDV) to:
Mr. Sambasiva Rao Kotapati, 2466, Jodi Sue Lane, Colmar, PA 18915

For Further Details About the Program Contact:

| | |
|---|---|
| Anand Kuchihotla (Cultural Chair) | (610) 622-6060 |
| Sambasiva Rao Kotapati (President) | (215) 822-9629 |

Directions: From PA Tpk. (276) or 476 N. - take **Exit # 25 to Rte. 9** (N.E. Ext'n to Allentown) **to Lansdale (Exit 31)** . After Exit at T.L. make left onto **Rte. 63 East.** Follow 63 East & Drive Approx. 4mi. and **Make [illegible] onto Church Road.** The School is onto the right after 100 yards. (Rte. 63 is locally called MAIN STREET)

# శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారు

శొంఠి శారదాపూర్ణ, Flossmor, IL

సంగీతం ఒక కల్పవృక్షం. ఇది వెలార్చునది. సద్యోనిర్గతమైన సర్వభావ సంభారము. సంగీత భావంలో నాదంలో అర్థాలు పొరలు పొరలుగా వుంటాయి. భావుకుని భావయిత్రీ శక్త్యధికంగా, వ్యుత్పత్తి ననుసరించీ ఒక్కొక్క పొరలోని అర్థమూ ఆవిష్కృతమవుతూ వుంటుంది. ఇందున్న ఆధ్యాత్మిక రహస్యాలు సాధనచేత తపస్సుచేతను సాధ్యము.

'భక్తి యానంద మావేశ భయము లాత్మ
తనువు పుట్టగా రాని ప్రేగును ఘటిల్లి
ఒక విలక్షణమౌధ్వని యుద్భవిల్లె
కంఠమున, నది కేదారగౌళ యయ్యె'

ఆ రాగము:

కలువపూలోని పచ్చల దిమ్మెచుట్టును
ముసరి తుమ్మెద గమి మ్రోసినట్లు—
మెల్లన యిసుకలమీది సన్నటి నీటి
పొరజాలు ముర్మర పుట్టినట్లు—
తల్లి లోరెక్కలో దాగి వెచ్చగ నంచ
కూన క్రొమ్మెడ వంచి కూసినట్లు—

ఆ తానము:

అంతంత అంతంతలో గగనాదు
లన్నింటి దాటి బ్రహ్మమునెతాకు—

ఆ ప్రస్తారము:

ఎప్పటికప్పటి కాకసమున లీ
సమయి గుప్తమగు శబ్దమై ధ్వనించు—
కవి సామ్రాట్టు శ్రీ విశ్వనాథ 'కేదారగౌళ'—
రాగాన్నిట్లు వర్ణించారు. కర్త గాయకుడు
సంగీతకారుడు. వాగ్గేయకారుడు త్యాగరాజు!

మౌలికమైన ధర్మంలాగున కాలపు తాకిడికి నిలిచి ఒక తరం నుంచి మరొక తరానికి అనుస్యూతంగా సాగే ఒక సంగీతసంప్రదాయ స్రవంతి ప్రజలకందించిన గాయకుల వారసత్వాన్నిపొందిన వారిలో శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడు ఒకరు.

శుద్ధమైన శృతి సౌఖ్యమును శ్రోతలననుభవించేసి శ్రవణానందాన్నమితంగా ప్రసాదించిన సంగీత విద్వాంసుడు శ్రీ ద్వారం.

బహుముఖీనమయిన సంగీత వ్యక్తిత్వాన్ని, నాద పరివ్యాప్తమయిన సంగీత మూర్తిత్వాన్ని, ఏకముఖమై రసదృష్టి సమన్వయించుకున్న సంగీతాధికారాన్ని, సంప్రదాయ బంధురమైన పాశ్చాత్య సంగీత ప్రక్రియా వైశేష్యాన్ని, పరమ లక్ష్యమైన సంగీత రసోత్కర్షా మౌలికతని తదనంతరం వారికందించిన వ్యక్తి ద్వారం. 1893 లో కర్ణాటక రాష్ట్రంలో జననం.

నాయుడుగారి తండ్రి తాతలు మిలటరీ ఉద్యోగస్థులు. వృత్తి వలన సంక్రమించిన క్రమ శిక్షణ వీరికి ఆదర్శ ప్రాయమయిన దృక్పథం కల్గించింది. చిన్నతనంలోనే Lamellar Cataract ఏర్పడడం వలన దృష్టి చాలా వరకు సన్నగిల్లి పోయినా వీరి సంగీత సాధనకి, నిత్య జీవిత కార్యక్రమాలకి అవరోధం ఏర్పడలేదు. శారీరికంగానే కాక మానసిక బలానికి, క్రమశిక్షణకీ, ఏకాగ్రతకీ సాధకం వ్యాయామమని వీరి నమ్మిక.

అన్నగారు శ్రీ వెంకట కృష్ణయ్య నాయుడు గారు వీరికి ప్రథమ గురువులు. ద్వారం వారికి మార్గం చూపిన సంగీతవిద్వాంసుడు.

నూరుసంవత్సారాల తర్వాత (1893–1993) నాయుడుగారిని స్మరించ వలసిన బాధ్యత మనకుంది. 'ఆంధ్రదేశం, సంగీత ప్రియులు పూజింప వలసిన మహనీయుడు ద్వారం'— అని 20వ శతాబ్దపు వాగ్గేయ కారుడు శ్రీ మంగళంపల్లి బాల మురళీ ఒక గోష్ఠిలో పలికారు.

మన భారత దేశ చరిత్రలో ఆంగ్లేయులురాక చరిత్రనే మార్చింది. ఎన్నింటితోనో పాటుగా వారి సంగీతం వాయిద్యాలూ మొదట పాదం పెట్టి తర్వాత ఆక్రమించుకున్నాయి.

త్రిమూర్తులలో ఒకరైన ముత్తుస్వామి దీక్షితార్ పాశ్చాత్య సంగీత పద్ధతులలో పద రచన స్వర నిర్మాణం చేస్తే వీరి తమ్ముడు శ్రీ బాలుస్వామి దీక్షితుల వారు మొదటిసారిగా ఫిడేలు వాయిద్యాన్ని ఉపయోగించారు. శాస్త్రీయ సంగీత కచేరీలలో ఎందరీ వాయిద్యాన్నుపయోగించినా 'ఫిడేలు నాయుడు'గారు గా చిరంజీవులయినవారు శ్రీ ద్వారం.

తండ్రులు తాతలు కత్తిపట్టిన సైనికోద్యోగులుకాగా కుమారులిద్దరూ 'కమాను' పట్టిన వయొలిన్ విద్వాంసులయ్యారు.

అన్నగారి శిక్షణ వీరికి అనన్యమైన సామర్ధాన్ని ప్రసాదించింది. ప్రతి దినం ఎనిమిది గంటలపాటు త్రిస్థాయి, జంటలు, వర్ణాలు దీక్షగా సాధకం చేసి తనదైన బాణీ ఏర్పరుచుకున్నారు. సహస్ర త్రిస్థాయి (1000 సార్లు త్రిస్థాయి) వీరికి నిత్యానుష్ఠానం. భైరవిరాగ అటతాళ వర్ణం పంచమం మీద (మందంగా ఉండే ఉక్కు తీగ మీద) అతి సునాయాసంగా అద్భుతంగా ప్రేక్షకులని నిశ్చేష్ఠులని చేస్తూ వయొలిన్ మీద గారడీచేసిన ఘనత వీరిది.

ప్రముఖ సంగీత విద్వాంసులు శ్రీ సెమ్మంగుడి 'రామ నన్ను బ్రోవరా' మధుర మణి అయ్యర్ 'నాదా తను మనిశం', 'సరస సామదాన', ముసిరి సుబ్రహ్మణ్యం గారు 'నగుమోము' కీర్తనలను వ్యాప్తిలోకి తెచ్చి ప్రచారం చేశారు. ఆ కీర్తనలకు మారుపేరయ్యారు. కాపీ, బేహాగ్, సారమతి, కానడ రాగాల అందాలను ప్రస్ఫుటంగా చూపి రసిక జనానికి సంగీత జ్ఞానాన్ని ప్రసాదించారు ద్వారం. పట్నం సుబ్రమణి అయ్యర్ 'రఘువంశ' కదన కుతూహలంలో కీర్తన తనకోసం రచించారా అన్నంత విశిష్టమైన పద్ధతిలో వాయించి స్వంతం చేసుకున్నారు. జానపదాలు, లాలి పాటలు కచేరీలలో వాయించి ఆంగ్లేయుల పోక కల్గినో వారి వాయిద్యాన్ని కర్ణాటక సంగీత ప్రియుల స్వంతం చేశారు.

గోవింద స్వామి పిళ్ళై వంటి మహామహుల తర్వాత వాయులీనం మీద క్రొత్త రాగాలు వినిపించి సంగీతాన్ని స్వంతం చేసుకుంటున్న తమిళదేశంలో ప్రభంజనం పుట్టించారు ద్వారం.

కాంచీపురం నాయనార్ పిళ్ళై, వేణువు పల్లదం సంజీవరావుల మన్ననల పొందిన విద్వాంసుడు.

సమకాలీనులు, ఆనాటి ప్రముఖ విద్వాంసులు, సంగీత సీమలో వీర విహారం చేస్తున్న:

శ్రీ అరయక్కుడి రామానుజ అయ్యంగార్
మహారాజపురం విశ్వనాథ అయ్యర్
చెంబై వైద్యనాధ భాగవతార్
ముసిరి సుబ్రహ్మణ్య అయ్యర్

మొదలయిన వారికి ప్రక్కవాద్యం వాయించి, తనదైన బాణీని నిలుపుకుంటూ, సమాన ధర్మం నెరపి గాత్రానికి మెరుగుదిద్దారు ద్వారం.

1904 లో కాకినాడలో శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణమూర్తి గారు శ్రీ సరస్వతీ గాన సభ స్థాపించారు. నాటినుండి నేటికీ సంగీత సభలు జరుగుతూనే ఉన్నాయి. కేరళ, కర్ణాటక, తమిళ దేశాలనుంచి ప్ర ముఖులు పాల్గొనేవారు. 1920–29 ప్రాంతంలో శ్రీ మైసూరు చౌడయ్య, శ్రీ తిరుచ్చి గోవిందస్వామి పిళ్ళై వైలిన్ వాద్యంలోను, మృదంగ విద్వాన్ శ్రీ అళహనంచి, ఘటం శ్రీ సుందరం అయ్యర్ మొదలయినవారు ఆంధ్ర దేశంలో కర్ణాటక సంగీతాన్ని ప్రచారం చేస్తున్న కాలంలో శ్రీ ద్వారం సమ ఉజ్జీగా ప్రదర్శనలిచ్చి మహామహుల వాత్సల్యం పొంది తెలుగువారికి శాస్త్రీయ సంగీత సీమలో స్థానం కల్పించారు. 'ఆంధ్ర దేశానికి పట్టిన అదృష్టం ద్వారం' అని శ్రీ గోవింద పిళ్ళై వీరిని

ప్రశంసించారు. 'వాగధీశ్వరి', 'వకుళాభరణం' వంటి రాగాలను కరతలామలకం చేసుకుని ఆలాపన – సంచారం తాన ప్రక్రియలలో సమాన ధర్మం నెరపారు. తిరుకోడికావల్ కృష్ణయ్యర్, యహూదీ మెనూహిన్ వంటి సంగీత నిధులు ద్వారం వారికి ఆదర్శం. శ్రీ తుమరాడ సంగమేశ్వర శాస్త్రిగారి వీణా బాణీ వలె శ్రీ వెంకటస్వామి నాయుడు గారి వయొలిన్ బాణీ బహుధా ఆదర్శప్రాయం.

1920 ప్రాంతంలో మద్రాసులో 'స్వరాజ్య' ఆంగ్ల పత్రికలో సంగీత విలేఖరి విమర్శకారుడు శ్రీ సి. ఆర్ శ్రీనివాస అయ్యంగార్ ద్వారం గారి విశిష్ట వినూత్న ప్రక్రియల గూర్చి విపులంగా అనేకములైన వ్యాసాలు వ్రాశారు. శ్రీ ద్వారం వారి బాణీ చెప్పవలసి వుంది. వీరి వాయిద్యంలో ఒరవడిలో 'రవ', 'పొడి' అతి శ్రావ్యంగా ఉంటాయి. ఆవేశం ఆశ్చర్యం వినిపించినా పరాకాష్టంలో శాంతి ధ్వనిస్తుంది. నవరస వాదనలో శాంత రసమే చివరకు మిగులునట్టిది. లాల్ గుడిలో ' నాదస్వరం' గోపాలకృష్ణలో హిందుస్థానీ పద్ధతులు వినబడినట్లు ద్వారం పోకడలో 'పట్టు' ప్రధానం. వీరి వాయిద్యంలో ఉన్న శ్రావ్యత 1924 విజయనగరం మహారాజావారిచే 'గాంధర్వ విద్యా భూషణ' బిరుదు ప్రసాదింప చేసింది. 1941 లో మద్రాసు మ్యూజిక్ ఎకాడమి వారు 'సంగీత కళానిధి', 1946 మైసూరు మహారాజా వారు 'సంగీత రత్నాకర', 1950 ఆంధ్ర దేశం 'కళా ప్రపూర్ణ', 1957 లో భారత ప్రభుత్వం 'పద్మశ్రీ' బిరుదు లతో వీరిని సన్మానించారు. వీరి స్వర కల్పన విచిత్రం, విశిష్టం! ఐదుజాతులను నీటి జాలులా ప్రచారం చేస్తూ, 'రంజన' సాగిస్తూ ముక్తాయిలను ప్రయోగిస్తూ కల్పన చేసేవారు. సంగీతంలో చిత్ర మార్గం 'నాలుగు గళ్ళ చౌకం' లో పల్లవులని వెన్న ప్రాయం చేశారు. 'సంకీర్ణ గతిలో పల్లవి' వీరి ప్రత్యేకత. వీరి సంగీత వైదుష్యక స్వరానికి వీరి దృష్టి వైకల్యం అవరోధం కాలేదు. తనలో ఉన్న నిగూఢ మైన సృజనాత్మక సంగీత వైఖరులను సద్యోగంగ వలె బహిర్గతం చేసి నాదోపాసన చేసిన కళాతపస్వి.

శత సంవత్సరకాలం తర్వాత శ్రీ ద్వారం వారి ప్రతిభకి ఆంధ్ర దేశంలో గుర్తింపు కలిగింది. విశాఖ పట్నంలో బ్రహ్మశ్రీ సుసర్ల సూర్య భగవచ్ఛంకర శాస్త్రి గారు ప్రతిష్టించిన 'కళా భారతి' నిర్వాహకుల ఆధ్వర్యంలో శ్రీ గోపాలశాస్త్రి గారు తదితరుల కృషి వలన 'పద్మశ్రీ డా. ద్వారం వెంకటస్వామి నాయుడు స్ట్రీట్' నెలకొల్పబడి నాల్గు వీధుల కూడలిలో వీరి విగ్రహం ప్రతిష్టించ బడింది. వీరి స్మృతి చిహ్నంగా భారత తంతి తపాలో శాఖ వారు. 1993 నవంబరు 8న స్టాంపు వెయ్యడం జరిగింది.

శ్రీమాన్ ఎన్.సి.హెచ్. కృష్ణమాచార్యులు, అన్నవరపు రామస్వామి గార్ల వయొలిన్ కచేరీలు శ్రీ ద్వారం గారి కుమార్తె కుమారుడు ద్వారం మంగతాయారు, ద్వారం సత్యనారాయణ గార్ల జంట వాద్య కచేరీల సంగీత రస తరంగాలు ప్రవాసులమయిన మన వరకు ప్రసరించాయి. ఆంధ్రా యూనివర్శిటీ ప్రొఫెసర్ శ్రీ నేమాని కృష్ణమూర్తి గారు చిత్రించిన తైలవరణ చిత్రం పుష్పమాలాకృత మయింది.

చికాగోలో 1993 డిశంబరు 12న ద్వారం వారి సంస్మరణ సందర్భంగా శౌంఠి ఫౌండేషన్ వారు ' Literary Festschrift' అన్న వ్యాస సంపుటి గ్రంథం ఆవిష్కరించి తమ భక్తి ప్రకటించారు.

'క్రియాసిద్ధిః సత్వే భవతి మహతాం నోపకరణే' – భర్తృహరి

**********

( 1992లో మద్రాసులోని రాజాలక్ష్మి ఫౌండేషన్ వారు శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు ట్రస్టుకు 'రాజాలక్ష్మి అవార్డును' సమర్పించారు. ఆ అవార్డుకు అనుబంధంగా తెలుగు కళా సమితి ద్వారా, 'కే.వి.రావు–జ్యోతి రావు' అవార్డు, వాషింగ్టన్‌లో శ్రీ మొదలి శర్మ దంపతులు, కొలరాడో స్ప్రింగ్స్‌లోని శ్రీ సోమయాజులు చలపతిరావు దంపతుల బహుమానాలను అందజేయబడుతున్నాయి. ఆ సందర్భంగా ఆ ట్రస్టుద్వారా ఎన్నికకాబడ్డ కళాకారుల కచ్చేరీలను అమెరికాలో ప్రదర్శించుటకు తెలుగు కళా సమితి ప్రయత్నములు చేయుచున్నది....కి.ర.)


**Individual Asset Planning Corporation**
Registered Investment Advisors
103 Carnegie Center, Suite 100
Princeton, NJ 08540

మీ భవిష్యత్తుకు పునాదికోసం
మీ పొదుపు పథక రూపకల్పనకోసం
మీ పెట్టుబడులపై పెంపుదలకోసం
మీ రాబడుల అభివృద్ధికోసం
ఉచిత సలహాలు

రామ్ కొల్లూరి, సి.ఎఫ్.పి

"మీ ఆర్థిక క్షేమమే మా ఆకాంక్ష"

**1-800 637-9955**

# పాటల పిచ్చి (పిచ్చ్)

— **బేతనపల్లి బోస్, Fairlawn, NJ**

రాగం తీయని గొంతు, రోగంరాని మనిషి వుండరంటారు. నా విషయంలో ఇది నిజం. పాటలు విన్నా, పాట పాడే మనిషిని చూసినా, పాట పాడాలన్న కోర్కె గుండెల్లో తొలుస్తూనే వుంటుంది నాకు. పాట పాడటం ఎలా అను కొంటూనే కొన్ని పాటలు try చెయ్యడం, fail అవ్వడం మామూలు అయిపోయింది. ఇలా లాభం లేదని తేలిపోయింది. సలహా కావల్సిందే.

వెంకట్, మా మిత్రుడు పాటలు బాగానే పాడతాడు. ఒక రోజు సాయంత్రం time set చేసుకొని వాళ్ళ ఇంటికి వెళ్ళాను. మనసులో ఆత్రంగా వుంది ఏమి చెబుతాడో ఎలని. అలా కూర్చో అన్నాడు సాదరంగా. అప్పటికే వాడు CASIO ముందు పెట్టుకొని కూర్చొ న్నాడు. CASIOకి other side మఠం వేసుకొని కూర్చున్నాను CASIOకి stand లేదే అని మన సులో అనుకొన్నాను. ఇది వాడి సంగతి లెండి. క్రింద కూర్చొంటే నాకు నడుం పట్టేస్తుంది. ఇదీ అసలు సంగతి.)

Begin చేస్తూ వెంకట్ 'చూడూ, CASIOకి క్రింద తెల్లగా వున్న మెట్లని (ఇంటి మెట్లు కాదు) Flats అంటారు, పైన నల్లగా వున్న మెట్లని Sharps అంటారు అన్నాడు. Sharps అంటున్నావు వేలు గాని తెగదు కదా అని joke చేశాను.

ముందుగా scales తెలుసుకోవాలి, అన్నాడు. Scales అంటే అమాయకంగా అడిగాను. 'Scales' అంటే తెలుగులో రాగాలు అని చెప్పుకో వచ్చు. పాటకు పరిధి చెబుతుంది. పాట ఎక్కడ నుండి start అవుతుంది, ఎంతదూరం వెళ్ళుంది అనేది తెలుస్తుంది అన్నాడు. క్రింద Flatsతో ఒక scale పైన Sharp లో ఒక scale, Flats and Sharps తో కలిపి చాలా scales వుంటాయి.

శంకరాభరణం సినిమా చూసిన తరువాత, పాటలు పాడే మనుష్యులకు కోపం కూడా వుండి short fuse వుంటుందన్న నిర్ణయానికి వచ్చే శాను. అందుకని వాడికి కోపం రాకముందే నాకున్న సందేహాలు అడిగేస్తే బావుంటుందని, చెయ్యి ఎత్తాను doubt అంటూ. ఏమిటన్నట్లు చూశాను. 'సంగీతం అంటే చాలామంది చెవు కొసుకుంటారు, అని వింటూ వుంటాం, sharp scalesలో సంగీతానికి, చెవి కోసుకొనే దానికి సంబంధం వుందా? అని అడిగాను Sharp, చెవి అన్న పదాల మీద నొక్కి పలుకుతూ. అందుకు సమాధానం, పిచ్చొడా అన్నట్లు నవ్వాడు.

నవ్వాడు కదా అని రెచ్చిపోయి నాకున్న రెండవ సందేహం బయట పెట్టాను. 'పాటకు ముందు గాయకుడు గొంతు సవరించు కొంటు న్నారు.' అని వింటుంటాం. సంగీత పరంగా దీనర్థం ఏమిటి? అని ప్రశ్నించాను. అందుకు వెంకు, 'మనిషికొక పిచ్చి మహిలో సుమతీ' అన్నట్లు ప్రతి పాటకు ఒక pitch వుంటుంది (తెలుగులో పిచ్చి కాదు) set చేసిన pitch వరకూ గొంతును prepare చేసే విధానమే pitch. Set చేసిన pitch కంటే పాడే మనిషి గొంతు low లో వుంటే key తక్కువైన gramaphone record వింటున్నట్లు గా వుంటుంది. ఉప్పు లేని పప్పు అంటామే, అలా వుంటుంది. అలాగే set చేసినpitch కంటే పాడే మనిషి గొంతు HIGHలో వుంటే, ఆ మనిషికి ఊపిరి ఆడక ఆయాసం వచ్చి గొంతు చించుకు పాడినట్లు వుంటుంది. ఉదాహరణకు 'మిస్సమ్మ' సినిమాలో ANR పాట పాడినట్లు. సినిమా చూళ్ళేదా? అంటూ కొంచెం విసుక్కు_న్నాడు.

ఈ సారి joke తో doubt అడిగితే బాగుం టుందని మెల్లిగా చెయ్యి ఎత్తాను. ఏంటి అన్నట్లు చూశాడు. 'ఏరా సోమూ, మీ తాత తొడ అలా వాచి పోయింది ఏమిట్రా' అని రాము అడిగాడు. అందుకు సోము, 'మా తాత గత రాత్రి సంగీత కచేరీకి వెళ్ళి వచ్చాడులే, అన్నాట్ట. ప్రశ్న: తొగ వాచిపోవడానికి సంగీతానికి సంబంధం ఏమిటి? అందుకు వాడు నవ్వి good point అన్నాడు. గొంతు సవరించుకొని, 'మనిషికి pulse ఎంత ముఖ్యమో, పాటకు pulse అంత ముఖ్యం. సంగీతం time అనే చట్రంలో పరిగెత్తుతూ వుంటుంది. ఇది cyclesలో చాలా repeat అవుతూ వుంటుంది. Repeat అయ్యే టైమ్ (అంటే pulse) గమనించి కొంత మంది చప్పట్లు కొడుతుంటారు, కొందరు గాలిలో చేతులు వూపుతుంటారు, మరి కొందరు తల లూపుతుంటారు, మరి కొందరు మీ తాత లాగా తొడ మీద కొట్టేసుకొంటూ వుంటారు. తన్మయ త్వంలో నెమ్మదిగా కొట్టినటమలు వున్నా దెబ్బ మీద దెబ్బ, time ప్రకారం పడుతుండడంవల్ల, శరీరం మాత్రం, ఎంతని తట్టుకుంటుంది? అది కాస్తా next dayకి వాచి కూచుంటుంది. అంతే. Doctors ఎంత కష్టపడి చదివి pulse పట్టుకొని శరీర ఆరోగ్యం గురించి చెప్పినట్లు, కష్టపడి పాటల pulse కూడా పట్టుకొనేదానికి try చెయ్యి. కొన్ని పాటల్లో కొట్టొచ్చినట్లు pulse తెలుస్తుంది. అను కోకుండా మనం చిటికెలు వేస్తుంటాం. అలాంటి పాటలు ఎంచుకొని practice చెయ్యి అన్నాడు. Pulse ఎందుకు పట్టుకోవడం అంటూ అర్థం అయి సగం అర్థం కాలేదు అన్నట్లు అడిగాను. పిచ్చోడా పాటకు Tempo అంతా pulse వల్లె గదా వచ్చేది అని నవ్వాడు. నవ్వుతూ continue చేశాడు. మనిషి ఎంత క్రమబద్ధంగా వూపిరి తీసు కొంటాడో అంత క్రమబద్ధంగా voice control చేసుకోవాలి. అంటే అంతా time, time, time.

ఒక మంచి speaker ధారాళంగా మాట్లాడుతూ smoothగా, stream line లా, body contours లా, తను అనుకొన్న point వరకూ శ్రోతలను తీసుకొని పోగలడు. Music కూడా అంతే. Singer తన గొంతు music box (అంటే Harmonium పెట్టె అనుకో) లా మార్చుకొని, మధ్యలో Note కూడా miss అవ్వకుండా పాటను మెలికలు తిప్పుతూ ఎత్తు పల్లాలను smooth గా blend చేస్తూ, within time frameలో పాడగలిగితే ఆ singer నిజంగా singer అయినట్లే. సలహా. ప్రస్తుతానికి గొప్పగాయకులు పాడిన పాటలు కొన్ని select చేసుకో. ముఖ్యంగా, పాడే గాయకుల ఎగ శ్వాశలు వినీ వినిపించనట్లు వుండే records ఎంచుకో. వాళ్ళ శ్వాసలు వినీ వినిపించనట్లు వుండే records ఎంచుకో. వాళ్ల శ్వాసలు recordలో అపశృతులనుకోవద్దు. అవి నీ పాలిట వరాలు. పాట వ్రాసుకొని, tape recorder లో పాట వింటూ, కళ్ళతో చదువుతూ, నోటితో పాడుతూ (singer వూపిరే నీ వూపిరి అని గుర్తు పెట్టుకో) కొంత కాలం practice చెయ్యి. నీకు పాటల pitch తెలుస్తుంది. పాటల పిచ్చి కుదురుతుంది' అంటూ any doubts? అన్నాడు.

Doubting Tom కి doubts తక్కువా? మిత్రమా, 'పాటకు pitch అన్నావు, time frame అన్నావు, voice control అన్నావు, pulse అన్నావు మరి భాష ఉచ్చారణ గురించి ఏమీ చెప్పలేదు అని' అన్నాను. అందుకు వెంకు 'మనిషికి పాడాలన్నది ఒక కోరిక అయితే అందుకు శరీరం Neuro-muscularగా కూడా కల్సి రావాలి. భాష మీద శ్రద్ధ చూపకపోవడం వల్ల వచ్చే syndrome నవ్వులపాలు గావడం. నత్తివాడు పాడితే ఎలా వుంటుందో అది వేరా విషయం, ఊహించుకోవచ్చు. భాషలో ఉచ్చారణ problem వుంటే ఇంట్లో రెచ్చిపోయి వీధిలో తగ్గదు' అన్నాడు. అంటూ పాడటం మాత్రం ఆపొద్దు. It is your personal joy.

మరి గొంతులో మాధుర్యం మాట ఏమిచి, నా గొంతు బోగోదే అని గొణిగాను. అర్థం చేసుకొ న్నట్లు వున్నాడు. గొంతులో తీయదనం అంటేనా, అట్టే దాని గురించి బాధ పడకు. భాషరాని హీరో హీరోయిన్స్ ఎంత చక్కగా మెప్పిస్తున్నారు జనాన్ని. బయట బాగోకపోయినా cameraకు ఎంతో చక్కగా fit అవుతారు కొందరు originality లేని వాళ్ళు ఎంతో confidentగా ముందుకు వచ్చి performance ఇస్తున్నారు. నిన్ను నువ్వు check చేసుకొంటూ, confident గా, step by step practice చేస్తూ, ముందుకి సాగు అని భుజం మీద తట్టాడు ఆప్యాయంగా. You see progress that itself is a reward. అంతేనా

ఇంకేమైనా doubts వున్నాయా ఈ పూటకి అన్నాడు.

సరే అడిగాడు కదా అని ఆఖరు ప్రశ్న అన్నాను. ఒరేయ్ వెంకట్ 'పాటను నేను బాగానే వింటాను. నాకు చెముడు కూడా లేదు. వింటున్నంతసేపూ ఆహో ఓహో అంటు నట్లు వుంటుంది. పాట అయిన తరువాత తిరిగి పాడేదానికి నోరు రాదు. ఏమిటి లోపం అంటూ అడిగాను. అందుకు నవ్వి అది నీలో లోపంవల్ల కాదులే, possibly — అది సంగీతంలో వుండే గొప్పతనం కావచ్చు. సంగీతం నిన్ను జయిం చింది. నిన్ను అచేతనుణ్ణి చేసింది. నీ senses ని పనిచెయ్యకుండా చేసింది. తన్మయత్వంలో నిన్ను నీవే మరచిపోయావు. పాట అయిన తరు వాత నువ్వు మామూలు మనిషివి అయ్యావు ఏమిటి లాభం? రెడ్డిగారు వచ్చారు మళ్ళీ మొదలు పెట్టండి అన్నట్లయింది. ఇక రెండవవిషయం. ప్రతి మనిషి brain కొంత కొంత capacity తో విషయాన్ని గ్రహించి register చేసుకుం టూవుంటుంది. అందుకు మనిషి brain ని ఎలా feed చేస్తున్నాడా అన్న విషయం మీద వుంటుంది. తెలియని subject అయితే basics study చెయ్యాలి. Subject కొంత study చేసిన తరవాత గాని subject మీద అవగాహన రాదు. Rapid understanding రావడానికి కృషిచెయ్యా ల్సింది. Take your own time. Music పెద్ద subject. Art. కాస్త కాస్త చదవడం వ్రాయడం నేర్చుకొంటే అంచెలంచెలుగా మోక్ష ప్రాప్తి కలుగు తుంది అంటూ మహర్షులు అడవికి వెళ్ళి తపస్సు చేసి వరాలు పొందారు. నీవు ఇంటి దగ్గరే, క్రమం తప్పక practice చెయ్యి. విజయోస్తు అంటూ class dismissed అన్నాడు.

చతుర్వర్గ కళల్లో సంగీతమొక్కటే ముక్తి ప్రసాదించగలదు అన్న quotationలో ముక్తి మాట దేవుడెరుగు, రక్తి మాత్రం వుంది. కృషితో నాస్తి దుర్భిక్షం అనుకొంటూ మా friend కి thanks చెప్పి శలవు తీసుకొని ఇంటి ముఖం పట్టాను హుషారుగా.*******

# మంచు ముత్యాలు

శీతగాడ్పుకు జనువిందు సిద్ధపడగ
హిమమహీపాత హేమంతమెదురుపడియె
చలికి వెచ్చగ నెచ్చెలి పిలుపులేదు
బయటహిమరాసి కనుగీటి పలుకరించె!

మంచుతరకలు మొత్తముముంచ నింగి
ఊరుమొత్తము తెల్లగ మారిపోయె
ఇల్లువాకిలి సున్నంబు జల్లినట్లు
అలికి ముగ్గెట్టినట్లుండె వెలుపలంత!

మంచిముత్యాల జల్లులా మంచుకురిసె
నల్లరోడ్లన్ని గడియలో తెల్లనయ్యె
మంచుధరియించి నిగనిగమంచు చెట్లు
శ్వేత ముత్యాలసరములరీతి నొప్పె.

మంచు ఘనీభవించి అసమానవిలక్షణతంతు వైఖరిన్
అంచులనుండి లోలకము లందముచిందెడు శ్వేతకాంతిరా
యంచలమించు వర్ణమున అద్భుత సుందరతోరణాకృతుల్
కాంచెదమెందుచూడ హిమకంకణ పూరిత వస్తుసంతతిన్.

చూరులకునిండ్ల వేలాడు తోరణాలు
కారులకు చుట్టు జారెడు తోరణాలు
దూరసాధన తంత్రుల తోరణాలు
వస్తువాహనచ్యుత హిమపాతరీతి
మంచుముత్యాల తోరణాలెంచిచూడ!

మర్రి ఊడలు పోలిన మంచుధార
చెట్లచుట్టును కారుచు, చిన్నచిన్న
చిత్ర లోలకాకృతులను సృష్టిచేసె
అందమై ప్రకృతి కనువిందు కాగ!

గుబురు మొక్కల తలపైన గొడుగులేమొ
వజ్రపు కిరీటమన్నట్లు భాసిలంగ
మంచుపూతల సింగారమెంచిచూడ
బోడిమొక్కలు జనువిరిబోడులట్లు
వెండితెరతారలన్ మించు వేషపటిమ!

మంచుధారల తడిసి సమస్త వృక్ష
వితతి, దేవతావస్త్రాల విర్రవీగు
వెండివెలుగుల వలువల వెలదిరీతి
తళుకుబెళుకుల జిగిజిగి తారలట్లు
మెరిసె మిరుమిట్లుగొల్పెడు మెరుపుభంగి.

మానవుడొక వృక్షమును మంచి అలంకృతి తీర్చిదిద్ద ఎం
తైనఘనంబె క్లిష్టమసటంచును, వృక్షవితాన సర్వమున్
తా నిమిషంబు లోపలకదా! సుమనోహర రమ్యరూప సం
ధానము చేసె లీలగ విధాత, అనూహ్యము దైవకృత్యముల్!

ఇసుక, ఉప్పు ప్రభుత్వమువిసరి రోడ్ల
మంచు శీఘ్రగతిన్ తొలగించివేసి
త్రోవచేతురు కార్లకు పోవనిందు
ఎవరికై వారలే చేతురింటిముందు.

పట్టుకుచ్చును మీగడపాల పోలు
చూడటానికి హిమరాసి సొగసె, కాని
కరడుకట్టి భీష్మించిన కఠినహిమము
తవ్వితీయగ తెలియును దాని పసయు!

జబ్బ నడుమును పడిపోవు, చేయిలాగు
బద్ధకించిన తొలగింప, పడును ఎవడొ
అసలు సంగతి ఉండును అప్పుడింక
ముద్దుముచ్చట అంతయు సద్దుమణుగు!

వాయుపోకడ, మంచుతుఫానుగతియు
సకల రహదారిసౌకర్య సంగతులను
దూరదర్శనశ్రవణ ప్రసారగతుల
నిమిషనిమిషానికి తెలుపు నేర్పువలన
తెలిసి మసలుకొనువసతి కలుగునిందు.

— జ్ఞానవిజ్ఞానవికాసకవి

టి.వి.యస్. క్షీరసాగర్

*Franklin Square, NY*

ఇవి అముద్రిత అమెరికా ఖండకావ్యం లోనివి.




• **22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED
With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
**•CHAINS, COINS etc.**
**• PEARLS • CORAL**
**• JADE • GARNET**
**•CRYSTALS etc.**

**• FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

---

## Viswam Financial Services

*Thoga Viswam*

| | | |
|---|---|---|
| 826 Inman Avenue<br>Edison, NJ 08820 | (908) 396-4860<br>(908) 530-9312 | 25 Mechanic Street<br>Red Bank, NJ 07701 |

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

# హైదరాబాదులోని వేగేశ్న పద్మావతి స్కూల్ ఫర్ హ్యాండీ కాప్డ్ విశేషాలు

అమెరికాలోని తెలుగువారి పూర్తి సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లో నడుపబడుతున్న అత్యుత్తమ సేవాసంస్థ వేగేశ్న పద్మావతి స్కూల్ ఫర్ ఫిజికలీ హ్యాండీకాప్డ్. హార్ట్ అండ్ హాండ్ ఫర్ ది హాండీకాప్డ్ అందించిన విరాళంతో ఇప్పటికి 27మంది పోలియో బాధితులైన పిల్లలకు శస్త్రచికిత్సలు చేసి పునరావాసము కల్పించారు.

ఇప్పుడు ఈ పాఠశాలలో పోలియో వ్యాధిగ్రస్తులై అంగవికలులైన బాలబాలికలు నూటికి నూరు శాతం పునరావాసం కల్పించే కార్యక్రమంగా ఒకటవ తరగతి నుండి ఎనిమిదవ తరగతివరకు ఇంగ్లీషు మీడియంలో విద్యాబోధన, అంగవైకల్యాన్ని తొలగించే ప్రయత్నంగా ఫిజియోథెరపీ, వృత్తి విద్యాబోధన, సంగీతం, యోగాభ్యాసం మాత్రమేగాక ఉచిత మధ్యాహ్నభోజనం, పఠన, పాఠ్యపుస్తకాలు, యూనిఫారం పంపిణీ, అవసరమైన బాలబాలికలకు కాలిపర్స్ సరఫరా జరుతోంది. పాఠశాలకు అనుబంధంగా వున్న ఫిజియోథెరపీ యూనిట్, వృత్తివిద్యాబోధన యూనిట్, కాలిపర్స్ ప్రిపరేషన్ యూనిట్ అంగవికలులైన బాలబాలికల పునరావాస కార్యక్రమంలో తమవంతు పాత్రను నిర్వహిస్తున్నాయి.

మీరు హైదరాబాదు వచ్చినపుడు ఈ సంస్థను సందర్శించండి. పెద్దమనసుతో విరాళాలిచ్చి వారిని ఆశీర్వదించండి. ఈ పాఠశాలయొక్క సాంఘిక సంక్షేమ కార్యక్రమంలో భాగస్వాములుకండి. వికలాంగులైన బాలబాలికలకు పునర్జీవనం కలిగించండి. మీ విరాళాలు తెలుగు కళా సమితి ద్వారా పంపవచ్చును లేదా, Executive Director & Correspondent, Vegesna Foundation 6/91 Saroornagar, Hyderabad - 500 035, AP, India. Phone : (040) 875-884, Fax: (040) 661001 పంపించండి. Please contribute $10 and above.

## డా. వి. శ్రీశైలం వదాన్యత

తెలుగు కళా సమితి ఉపాధ్యక్షులు డా॥ వి. శ్రీశైలం వేగేశ్న పద్మావతి వికలాంగుల పాఠశాలను ఇటీవల సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు తిలకించి, సూళ్ళూరుపేటకు చెందిన బేబీ ప్రశాంతిని సురక్ష–సంరక్ష పథకం క్రింద దత్తత తీసుకున్నారు. హైదరాబాదు త్యాగరాయగానసభలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆయన బేబీ ప్రశాంతిని ఎత్తుకొని, 'ఈ రోజునుంచి ఈమె నా దత్తపుత్రిక' అని ప్రకటించినప్పుడు ప్రేక్షకులు హర్షధ్వానాలు చేశారు. ఈ పథకం క్రింద సంవత్సరానికి 10,000 రూపాయలు ఖర్చవుతుంది. ఇంతకుముందు ఆదిలాబాదుకు చెందిన మేఘన అనే పాపను లబ్బక్, టెక్సస్‌కు చెందిన డా॥ టి.ఆర్.ఎమ్.రామ్, గతంలో అమెరికా వచ్చి శ్రీకృష్ణుడి పాత్రవేసిన లక్ష్మీప్రియను న్యూజెర్సీకి చెందిన డా॥ అందవోలు హనుమంతరావుగారు ఈ స్కీము క్రింద దత్తతగా స్వీకరించారు.

## ప్రమీలా రెడ్డి ఉదారత

డోదాన్, అలబామాకు చెందిన డా॥ పులి గోపాలరెడ్డి సతీమణి శ్రీ ప్రమీలారెడ్డిగారు, వేగేశ్న పద్మావతి స్కూల్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆర్థికమంత్రి శ్రీ రోశయ్య, డా॥ అక్కినేని నాగేశ్వరరావుగారితో పాటు పాల్గొన్న సందర్భంలో ఆమె ఇలాంటి సేవా కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నందుకు ఆనందిస్తూ, 1000 డాలర్లు విరాళంగా ప్రకటించారు. అంతేకాకుండా ఆ విరాళంతో కంప్యూటర్ విద్యావిధానం ప్రారంభించవలసిందిగా మేనేజ్‌మెంట్‌ను కోరారు. 28-1-1994న స్కూల్‌వారు 32,500 రూపాయలతో కంప్యూటర్‌ను, ప్రింటర్‌ను కొనడం జరిగి ఆ విద్యావిధానం ప్రారంభించబడింది.

### ఆరభిరాగము – రూపకతాళము

పల్లవి ॥ నాద సుధారసం బిలను నరాకృతాయె మనసా ॥నాద॥
అనుపల్లవి ॥ వేద పురాణ శాస్త్రాదుల కాధారమౌ ప్రణవ ॥నాద॥
చరణం ॥ స్వరములు ఆరొకగంటలు వరరాగము కోదండము
దురనయ దేశ్యము త్రిగుణము నిరతగతి శరమురా
సరస సంగతి సందర్భములు గల గిరములు రా
ధరభజనే భాగ్యమురా త్యాగరాజు సేవించు ॥నాద॥

"నాదం వేద పురాణ శాస్త్రాలకు ఆధారమైనది. [సామవేదం సంగీతసంబంధి అని చాలామందికి తెలిసిన విషయమే. పురాణాలను కూడా సస్వరంగా పఠిస్తేనే విన సొంపుగా ఉంటుంది.]

స. రి, గ, మ, ప, ద, ని, అనే ఏడు [ఆరొకఏడు; ఏరాగానికైనా 'స' అనేస్వరం తప్పని సరి. మిగతావాటిల్లో ఒకటిరెండు విడిచిపెట్టవచ్చు. అందుకనే ఆరు+ఒక అని వాడబడింది] స్వరాలు చిరుగంటలుగా, శ్రేష్ఠమైన రాగము విల్లుగా (కోదండము) ఘన. నయ, దేశ్య. అనే మూడు రకాల రాగాలు మూడుపేటల వింటి నారిగా (గుణము), బాణమే తాళంగా, సమయానికి తగినట్లుగా సరసంగా తూచితూచి మాట్లాడే "సంగతులుగా" కోదండ రాముడు భాసిస్తున్నాడు. ఆతడి భజనే భాగ్యం।

రాముడు మూర్తీభవించిన సంగీతం అని ఈ కీర్తన సారాంశం. రామబాణానికి గల ప్రత్యేకత నిరతగతి (చకచకావదిలేయడం). సంగీతంలో ఇది తాళానికి వర్తిస్తుంది. రాముడి బాణం గురితప్పనిది. అలాగే మంచి సంగీతంలో తాళం తప్పుగా రాదు. 'సంగతి' అనేమాట నిత్యవ్యవహారంలో జ్ఞానాన్ని సూచిస్తుంది. సంగీతంలోని 'సంగతి'కి గల అర్థం రసజ్ఞులకు తెలిసిందే. రాముడు మాట్లాడే మాటలు (గిరములు) ఎంతో తూచి తూచి, సరసంగా, మితంగా ఉండేవి. [గాయకులు వేసేసంగతులు కూడా అదేవిధంగా ఉంటే సభ రక్తికడుతుంది అనే సందేశం కూడా ఈ కృతిలో లేకపోలేదు:]

— త్యాగరాజు

### మనోహరి రాగము – ఆదితాళము

ప. కంజదళాయతాక్షి కామాక్షి కమలామనోహరి
త్రిపురసుందరి.

అ. కుంజరగమనే మణిమండిత మంజులచరణే మామవ
శివపంజరశుకి పంకజముఖి గురుగుహారంజని దురితభంజని
నిరంజని

చ. రాకాశశివదనే సురదనే రక్షితమదనే రత్నసదనే
శ్రీకాంచన వసనే సురసనే శృంగారాశ్రయ మందహసనే
ఏకానేకాక్షరి భువనేశ్వరి ఏకానందామృతఝరి భాస్వరి
ఏకాగ్ర మనోలయకరి శ్రీకరి ఏకామ్రేశగృహేశ్వరి
శంకరి ॥కంజ

— దీక్షితార్

### శంకరాభరణ రాగము    29 వ మేళకర్తరాగము    ఆదితాళము

ప. సరోజదళనేత్రి హిమగిరిపుత్రి
నీపదాంబుజములే
సదా నమ్మినానమ్మా శుభమిమ్మా శ్రీ మీనాక్షమ్మా ॥స

అ. పరాకుసేయక వరదాయకి నీవలె
దైవము లోకములో గలదా
పురాణి శుకపాణి మధుర వేణి
సదాశివునికి రాణి ॥ స

— శ్యామశాస్త్రి

చ. కోరి వచ్చిన వారికెల్లను
కోర్కెలొసగే బిరుదు గదా అతి
భారమా నన్ను బ్రోవ తల్లి
కృపాలవాల నే తాళజాలనే ॥ స

ఇందుముఖి కరుణించుమని
నిన్నెంతో వేడుకొంటిని నా
యందు జాగేల నమ్మ మర్యాద
గాదు దయావతి నీవు ॥ స

సామగానవినోదిని గుణ
ధామ శ్యామకృష్ణ వినుత శుక
శ్యామలాదేవి నీ వేగతి రతి
కామకామ్యద కావవే నన్ను ॥ స

Independent Travel Services

Prabha Maruvada

1111 Independence Court
West Lawn, PA 19609
(215) 670-2668
Fax No: (215) 670-9115

BURGdORff
REALTORS

TRIVENI GURIKAR, CRS, GRI
SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990
EVENINGS: (201) 335-0118

176 ROUTE 46 ■ DENVILLE, NJ 07834
(201) 625-9300 Fax: (201) 625-8255

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**

PEDIATRICS

Infants, Children and Adolescents

Office Hours By Appointment

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

Livingston Pediatrics
(Limited to infants children & adolescents)

RAMALAKSHMI YERRAMILLI M.D.

By Appointment

345 Livingston Ave.
New Brunswick
NJ 08901
(908) 246-7171

85 Brunswick Wood Dr.
East Brunswick
NJ 08816
(908) 238-6644

**Weekend and Evening Hours Available**

**MATRIMONIALS...MARCH 1994**

**F94019403:** Alliance invited from well settled, electrical or computer engineer Arya Vysya boy for a fair-good looking, 24 yrs., 5'4½", B.Tech working girl in India.Swagothram-Ananthakula, Uncle's gotram - Elisetla. Pl.cl at (919) 469-4175 and ask for Madhavi.

**F94025902:** Seeking a Telugu Christian well settled groom for university professor's daughter, 24 yrs./155cm, fair, slim, convent educated, M.Sc. (Zoology) 1st class and presently in India. Interested parties may contact Prof. P.D. Prasada Rao, 9 Deotale Layout, Nagpur-440 010, India. Also Dr. T.C. Job, (203) 349-8401.

**F94026002:** A compatible, well settled or about to settle in US/Canada bridegroom for a fair, 31 yrs, 5'2" Andhra Brahmin girl (brought up in Bombay) doing Ph.D in Pharmaceutical Chemistry in Canada. Canadian Immigrant. Write to the foll. Address.

**F94036101:** Brother invites matrimonial correspondence for 34 yr. old (widow with a 6 yr. old daughter) sister. Please call (718)792-6210.

**M94036201:** Father invites correspondence from brahmin boys, Dr or Engr, subject no bar, for a 5'4 1/2", 28 yr,s software engr in US. Pl.call (801) 484-7876.

**M94013903:** Correspondence invited from Andhra Brahmin girls, Students/Greencard Holders, here/India for 37 yrs., 5'7", Systems Analyst working on H Visa. Planning to visit India Shortly. Pl. w. to the follwing address.

**M94024002:** Looking for a suitable matrimonial match for Telugu/MBBS/27/5'7"/Padmashali boy from Telugu/Greencard bride (Caste no bar). Pl.Cl.(405)-372-5386 or E Mail to Sjaya @ Master.Ceat Okstate.Edn.

**M94024102:** Parents seeking alliance for 27 yrs. well settled Pharmacist, from Arya Vysya Girls (Professionals/Dr.) Pl.Cl. (201) 886-7375

**M94034201:** Father invites alliance from brahmin girls, doctors from US or India, for a 6', 32 yrs., doctor. Pl.Cl.(801) 484-7876.

******************************

Address for Correspondence: 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent to be sent to the advertiser. **Please note that TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

******************************

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to continue the ad for three times in a batch a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family. Please request them to become members.**

******************************

**Coding: 1st ltr. M or F. Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No. of times appeared.**

******************************

## తిరుపతి

బాగుండక విష్ణుమూర్తి గృహస్థితి
విడిచి వెళ్ళెనాయనను తన ప్రియసతి
స్థిరము ఇల వెలయగా నెంటె ఆ 'సిరి'పతి
ఎంచుకొన్న స్థలమేగా నేటి తిరుపతి

— శ్రీనివాస్
*Hyderabad, India*

## వెన్నెల ఏడ్చింది!

పశ్చిమంలో...ప్రాక్సంధ్యాకిరణాల్లో
కొమ్మకొమ్మా, రెమ్మరెమ్మా చిగిర్చి
ఆకుపచ్చని ఆకుల్తో అందంగా నిండుగా
నిల్చున్నాయి చెట్లు...నిద్రలేచి నవజవ్వనుల్లా!

శిశిరానికి ముందు..ఊసరవిల్లిలా
ఎరుపు, పసుపు, గోధుమ రంగులు
మార్చిమార్చి చూపిస్తుంటే..ఆనందం
అవధులు దాటి వెల్లువై పొంగింది!

ఆకురాలు కాలంలో బోసిగా బోడిగా
బాల్యవితంతువుల్లా వెలవెలబోతూ
మోడుబారి దర్శనమిచ్చినప్పుడు
భరించలేని మనసు బావురుమంది!

పుడమితల్లి సాయంసంధ్యలో
కరుడుగట్టిన యామినీవిలాపం
మంచుపింజల మహావృష్టిగామారి
మరోలోకం సృష్టించింది!

హఠాత్తుగా..ఓ హేమంతశుభోదయాన
నిద్రలేచి చూస్తే...ఊరంతా ఊడ్చి
తెల్లని ముగ్గుల్తో నింపి, వీధి వీధీ..
వాడవాడా...ధవళకాంతులు వెదజల్లి...

కొండల్లో కోనల్లో మంచుతోరణాలు కట్టి
కొమ్మకొమ్మకీ, రెమ్మరెమ్మకీ హిమపుష్పాలు
పూయించి, ఎవరో...మహాశిల్పి....
ప్రకృతికన్యకు చేసిన సింగారం...
అమోఘం! అద్భుతం!! వర్ణనాతీతం!!!

(అమెరికా అతిథిగా వచ్చి మొదటిసారిగా, జనవరి 4న వచ్చిన మంచుతుఫానును చూసిన అనుభవంతో వ్రాసింది.)

—డా. ఆకెళ్ళ సత్యమూర్తి
*Lexington, KY*


# TRAVELLERS CHOICE

1170 Broadway, Suite 1202
New York, NY 10001
Phone: (212) 532-4006
Fax: (212) 532-4120

LOW DISCOUNTED FARES ON
ALL AIRLINES - ALL YEAR AROUND
(DOMESTIC AND INTERNATIONAL)

SPECIAL CORPORATE RATES
FOR BUSINESS TRAVELLERS

DISCOUNTED GROUP RATES
AND
TOUR PACKAGES

ASSOCIATED OFFICES AT
MADRAS, HYDERABAD, BANGALORE, & TRICHY

# వ్యర్థ త్యాగం

— మల్యాల పుష్పలత, Hyderabad, AP

అదొక ప్రైవేట్ నర్సింగ్ హోమ్. అప్పుడే రౌండ్స్ ముగించుకున్న డాక్టర్లు తమతమ వార్డ్స్ నుంచి బయటకి వస్తూ ఒకరనొకరు గ్రీట్ చేసుకుంటూ పలకరించుకుంటున్నారు. వాళ్ళ మెడల్లో వేళ్ళాడుతున్న స్టెతస్కోపులు వాళ్ళ కార్య దీక్షతను, సేవా తత్పరతను తెలుపుతున్నట్లు న్నాయి. హాస్పటల్ ఆవరణ లోని చెట్లు పేషంట్ల బాధలకు సానుభూతితో తలలూపుతున్నట్లుగా ఊగుతున్నాయి. ఫినాయిల్ అదొకరకమైన ఘాటు వాసన హాస్పటల్‌నంతా చుట్టుకుని వుంది.

స్త్రీల వార్డులో కాలిన గాయాలతో మంచంపై ఉన్న పద్మ ఎవరి రాక కోసమో ఆత్రంగా ఎదురు చూస్తూ ఉంది. పట్టుమని పాతిక సంవత్సరాలైనా లేని పద్మకు ముఖం తప్ప శరీరమంతా కాలి బొబ్బలెక్కి ఉంది. పద్మ తల్లి మంచం ప్రక్కనే కూర్చుని (కూతురు గాయాలకేసి చూస్తూ) కన్నీరు కారుస్తూ ఉంది. కానీ పద్మకిదేమీ పట్టినట్టులేదు. ఎక్కడో ఆలోచిస్తూ ఒళ్ళంతా కళ్ళు చేసుకుని భర్త రాక కోసం ఎదురు చూస్తూ ఉంది.

రాత్రి ఒళ్ళు కాలి హాస్పటల్‌లో అడ్మిట్ అయిన పద్మ ఆ క్షణం నుంచీ ఉదయం డాక్టర్లు రౌండ్సు పూర్తిచేసుకుని వెళ్ళేవరకు హాస్పటల్లో తనకు జరుగుతున్న ట్రీట్‌మెంట్ విషయంగానీ, తన తల్లితండ్రులు తన కోసం పడుతున్న ఆరాటంగానీ ఏదీ పట్టించుకోకుండా వార్డు చివరనున్న గుమ్మంకేసి చూస్తూ ఇంకా రాని భర్త గురించే ఆలోచిస్తూఉంది.

పద్మ ఆరాటం తెలియనివాడు కాదు ఆమె భర్త మోహన్. ఒళ్ళు కాలిన పద్మను ఆమె తలితండ్రులు ఆమెను ఆస్పత్రికి తరలించగానే వారి వెంటే ఆస్పత్రిదాకా వచ్చాడు. పద్మ ఆరోగ్యం పరిస్థితి చూసిన మోహన్‌కు ఆమె బ్రతుకుతుందన్న ఆశ ఏమాత్రం లేదనిపించింది. ఆ ఆలోచన రాగానే ఎవరో తనను తరుముతున్నట్లుగా వెళ్ళి తన మిత్రుడు రవి ఇంటికి వచ్చి చేరాడు. పద్మ కేమయినా అవుతే పద్మ తలితండ్రులు ఆమె ఒళ్ళు కాల్చుకోవటానికి కారణం తానే అని చెప్తారు. డాక్టర్స్ పద్మ కేసును లీగల్ కేసుకింద బుక్ చేసి పోలీసులకు ఇన్‌ఫామ్ చేస్తారు. పద్మ స్టేట్‌మెంట్ తీసుకున్న పోలీసులు ఈ పాటికి తన గురించి ఎంక్వయిరీ మొదలు పెట్టి ఉంటారు. తనకు జైలు ప్రాప్తి తప్పదు. ఇదంతా తన స్వయంకృతాపరాధం. అనుభవించక తప్పదు.

తమ పెళ్ళయిన కొత్తల్లో పద్మ అందంగా అమాయకంగా ఉండేది. తనంటే ఎంతో ఆరాధన. భారత దేశంలోనే కాదు ఆంధ్రరాష్ట్రంలోనే అంత సామాన్యమైన పౌరుడైన తాను పద్మకు మాత్రం ఒకఅపురూపమైన వ్యక్తి. అది నిజంగా అదృష్టమే. తనంటే ఎంత గౌరవమో. తనను పద్మ ఎంతగా ప్రేమించేదో తనూ ఆమెను అంతగా ప్రేమించాలని కోరుకుంది. కానీ ఇప్పుడు పద్మ చావును కోరుకోవటానికి తానే కారణమైనాడు. అత నిలోని బాధ ఉవ్వెత్తున ఎగిసి పడుతుంటే మోకాళ్ళలో ముఖం దాచుకుని ఒక ప్రక్కకు ఒదిగి కూర్చున్నాడు మోహన్. రవి స్వాంతన వచనాలేవీ అతన్ని ఊరడించలేకపోతున్నాయి.

కానీ ఇవేమి తెలియని పద్మ హాస్పటల్ బెడ్ మీద మోహన్ రాక కోసం నిరీక్షిస్తూ ఉంది. పద్మ ఒంటి నిండా కాలిన గాయాలు, బొబ్బలు విపరీతమైన మంట. నరాలు లాగేస్తున్నాయి. ప్రాణాలను తోడేస్తున్న బాధ. అంత బాధలోనూ ఆమె లెక్కచేయడం లేదు. శారీరకంగా తాను అనుభవించిన బాధ కోటి రెట్లు ఎక్కువ. అదే తన ఈనాటి ఈ స్థితికి కారణం. ఆ విషయం గుర్తు రాగానే అంతవరకూ ధైర్యంగా ఉన్న పద్మ ముఖకవళికలు దీనంగా మారిపోయాయి. కళ్ళనిండా కన్నీళ్ళు నిండి ఇరువైపులా చెంపలపై కారసాగాయి. వెక్కి వెక్కి ఏడ్చేసింది పద్మ. అట్లా ఎంతసేపు ఉందో తన ముఖం పైకి వంగి తన కన్నీళ్ళను తుడుస్తున్న రాణి ముఖం కనిపించింది. రాణిని చూసి బలవంతంగా నవ్వింది పద్మ.

అక్క ఏడుపు మానేసరికి టవల్‌తో ముఖం తుడిచి ముంగురులను సవరించి ఆమె బెడ్ ప్రక్కన ఉన్న స్టూలు మీద కూర్చున్నది రాణి. అందమైన తన చెల్లెలు రాణిని చూస్తూ పద్మ తన జ్ఞాపకాల పుటలను తిరగవేయసాగింది.

తనకంటే తన చెల్లెలు రాణి అందమైంది, చదువుకున్నది, తెలివి గలది, చురుకైంది. అందుకే పద్మకు తన చెల్లెలు రాణి అంటే ఎంతో గర్వకారణంగా ఉండేది. ఇంట్లో పిల్లలందరిలోకి పద్మ పెద్దది. కనుక పదవక్లాసుతో చదువు ఆపి ఇంటి పనులు చక్క దిద్దుకుంటూ అమ్మకి సహాయంగా ఉంటూ ఇంటి పట్టునే ఉండిపోయింది. తమ తల్లి ఒక అమాయకురాలు. ఆమెకు అత్తామామల సేవలు, వచ్చే పోయే బంధువులకు మర్యాదలు భర్త ఆజ్ఞలు తప్ప పిల్లల విషయం పెద్దగా పట్టేది కాదు. నారు పోసిన దేవుడు నీరు పోసినట్లు బిడ్డలనిచ్చిన దేవుడు వాళ్ళు పెరగటానికి కావలసిన హంగులు ఇస్తాడని ఆమె మూఢనమ్మకం. అందుకే పద్మ తన తమ్ముళ్ళు, చెల్లెళ్ళ బాధ్యత తనపై వేసుకుంది. వాళ్ళను చక్కగా ముస్తాబు చేసి బడికి పంపడం వాళ్ళ చదువూ సంధ్యా, ఆలనా పాలనా చూస్తూ సంతోషించేది

పెద్దచెల్లి రాణీ తమ వూళ్ళో పదో తరగతి పూర్తి చేసుకుని పట్నంలో ఉన్న కాలేజీలో చేరింది. తెలివి గలది కనుక చక్కగా చదువుకునేది. పట్నంలో ఉన్న తమ మేనమామగారి ఇంట్లో ఉండి చదువుకుంటున్న రాణి సెలవలకు ఇంటికి వచ్చినప్పుడు ఎంత అల్లరి చేసేదో దాని అల్లరి చూసి ఎప్పుడూ ఎంతో గంభీరంగా ఉండే నాన్నగారుకూడా ముసిముసిగా నవ్వుకునేవారు. అనుకుంటూ తనూ నవ్వుకోబోయింది పద్మ. కానీ కాలిన గాయాలు సలిపి ఆమె నవ్వును పెదవుల మధ్యే ఆగిపోయింది. బాధతో కళ్ళల్లో తిరిగిన కన్నీటి పొరలోంచి మోహన్ రూపు మసగ్గా కదలాడింది.

అవును తన తలితండ్రులు మెచ్చి తనకై తెచ్చిన వరుడు మోహన్! మోహన్ తో తన వివాహానికి ఆనందంగా అంగీకరించింది పద్మ. పెద్దల సమక్షంలో తమ వివాహం ఎంతో సంబరంగా జరిగింది. ఆ క్షణంనుంచీ పద్మకు తన భర్త తోడిదే లోకమయ్యింది. అతని సంతోషమే తన సంతోషంగా, అతన్ని ఎల్లవేళలా వెన్నంటి వుంటూ మురిపించీ మురిసి పోయేది. మోహన్ కూడా పద్మ పట్ల అదే విధంగా ప్రేమగా ఉంటూ ఆనందంగా గడిపేవాడు.

సంక్రాంతి పండుగకు పద్మను అల్లుణ్ణి తమ ఇంటికి రావాలని ఆహ్వానించారు పద్మ తండ్రి ఆనందరావు గారు. మోహన్ సంతోషంగా అంగీకరించాడు. పుట్టింటికి వెళ్తున్నానన్న ఆనందంతో పద్మకు అసలు కాలు నిలువలేదు. ఎప్పుడెప్పుడు పుట్టింటికి వెళ్ళి అత్తారింటి కబుర్లు చెపుతూ అమ్మకూడా తిరుగుతూ తమ్ముళ్ళతో చెల్లెళ్ళతో ఆడుకుంటానా అని తెగ ఆరాటపడిపోయింది.

అనుకున్న సంక్రాంతి పండగ రానే వచ్చింది. పద్మా, మోహన్ పండుగకు పద్మా వాళ్ళింటికి చేరుకున్నారు. అప్పటికే పండుగ సెలవుల్లో ఇంటికి వచ్చిన రాణి అక్కా బావగార్ల రాక కొరకు ఎదురు చూస్తూ ఉంది. పిల్లలంతా ఒక దగ్గర కలుసుకుని ఆనందరావు దంపతులకు వాళ్ళ కబుర్లు, అల్లర్ల మధ్య కాలమే మరచిపోయారు.

పండుగ మూన్నాళ్ళూ తమ్ముళ్ళతో, చెల్లెళ్ళతో కలిసి బావగారిని ఆట పట్టిస్తూ అక్కను ఉడికిస్తూ సందడిగాతిరుగుతూ అల్లరి చేస్తున్న రాణి చిలిపితనానికి అందరూ ఆనందించారు. మోహన్ అయితేఒళ్ళంతా కళ్ళు చేసుకుని రాణిని చూడటం మొదలు పెట్టాడు. ఎంత అందంగా ఉంది రాణి. పైగా పద్మలా అమాయకంగా కాకుండా చిలిపిగా నవ్వుతూ నవ్విస్తున్న రాణి మోహన్ కళ్ళకు మోహినీదేవతలా కనిపించ సాగింది. అంతే అప్పటినుంచీ మోహన్ కళ్ళలో కాంక్ష కదలాడ సాగింది. ఇవేవీ తెలియని రాణి బావగారితో చనువుగా తిరుగుతూ తమ కాలేజీ కబుర్లు చెపుతూ, బావగారితో కలిసి అక్కను ఆట పట్టిస్తూ హుషారుగా తిరగసాగింది.

రాణీని తనవైపుకు ఎట్లాగైనా తిప్పుకోవాలని నిర్ణయించుకుని అందుకు రంగం సిద్ధం చేసుకో సాగాడు మోహన్. దానికి నాందిగా ఆరోజు సాయంత్రం కాలువ గట్టుకు షికారుకెళ్ళే ప్రోగ్రాం వేశాడు. చల్లని సాయం కాలం, పచ్చని పొలాలు, పొలం గట్ల పక్కన పూచిన బంతులు, చేమంతులతో ప్రకృతి కాంత అందం మెరిసి పోతూ ఉంది. బంగారు నీరెండ చేలపై పడి ప్రకృతి అందాన్ని ద్విగణీ కృతం చేస్తోంది. దారిపొడుగునా రాణిని ఆకట్టుకో వాలని మోహన్ చేసే ప్రయత్నం, అతనిలో కనిపించిన లాలస పెళ్ళయిన పద్మ వెంటనే గ్రహించగలిగింది. ఇవేవి తెలియని రాణి అక్కా బావలతో మునపటిలాగే చనువుగా తిరగసాగింది. కానీ పద్మ అప్పటినుంచీ మోహన్ ప్రవర్తనకు ఒక కంట కనిపెట్టసాగింది. మోహన్‌లో తన చెల్లెలుపట్ల కని పిస్తున్న కాంక్షను చూసి అవాక్కయ్యింది పద్మ. తనభర్త నిజస్వరూపం ఆమెకు అర్థం అవుతోంది. తను భర్తను ఎంతగా ఆరాధించింది, ఎంత ప్రేమించింది. అతను తన పట్ల చూపిన ప్రేమను నిజమని నమ్మింది. అదంతా తన కళ్ళ ఎదుటనే గతంలా మారి పోయింది. తన భర్తకు రాణిపట్ల కలిగిన ఆసక్తి తెలుస్తూనే ఉంది. ఇప్పుడు అతనిహృదయంలో తనకు ఎలాంటి స్థానం లేదు. ఆ మాట తలచుకోగానే పద్మకు తన బ్రతుకు నిరర్థక మనిపించింది. మోహన్ ప్రేమకు దూరమై తాను బ్రతుక లేదు. మొహన్ కోరుకుంటే తన చెల్లెలు రాణిని అతనికిచ్చి పెండ్లి చేయటానికి తన కెల్లాంటి అభ్యంతరం లేదు కానీ తను బ్రతికుండగా తన తల్లి తండ్రులు రాణిని మోహన్ కిచ్చి పెళ్ళి చేయటానికి ఒప్పుకుంటారా. అసలు రాణి అంగీకరిస్తుందా. అందుకనే పద్మ వీళ్ళందరి దారికి తాను ఏదో అడ్డుగా ఉన్నట్లు తలంచ సాగింది. దాని పర్యవసానమే ఒళ్ళంతా కాలిన గాయాలతో తాను హాస్పటల్ పాలవ్వటం.

చిన్నగా నిట్టూర్చింది పద్మ. తానెలాగో బ్రతకదు కనుక తన చెల్లెలు రాణి దగ్గర తన మొహన్‌ను పెండ్లి చేసుకోమని మాట తీసుకోవాలి తన ఈ త్యాగానికి తాను కోరుకుంటున్న ఫలితమిదేకదా. అట్లా ఆలోచిస్తూనే 'రాణీ' అని చిన్నగా పిలిచింది. వెంటనే రాణి 'ఏమిటక్కా, ఏం కావాలి, గాయాలు నొప్పిగా వున్నాయా' అంటూ ఆత్రంగా అక్క ముఖం పైకి ఒంగి ఆప్యాయంగా ప్రశ్నించింది.

'ఫరవాలేదు రాణీ నాకు బాగానే ఉంది. నా గురించి నీవు దిగులు పడకు. నేను ఎలాగో చనిపోబోతున్నాను. నేను సుఖంగా చనిపోవాలంటే నీవు నాకొకోక మాట ఇవ్వాలి.' అంటూ ఆయాసంతో ఆగింది.

'చెప్పక్కా నీ కొరకు నేను ఏమైనా చేస్తాను.' అంటూ ప్రేమగా అడుగుతున్న రాణిని చూసి చిన్నగా నవ్వుతూ 'నాకు తెలుసు నా చెల్లి బంగారు తల్లని. నేను చనిపోయాక నీవు మొహన్ బావను పెండ్లి చేసుకోవాలి. అది నా కోరిక.' అంటూ రాణీ ముఖంకేసి ఆశగా చూసి భయపడింది పద్మ.

అప్పటికే రాణి ముఖం ఎర్రగా కంది పోయింది. జరిగిందేమిటంటే ఆమెకు స్పష్టంగా అర్థమవుతోందిప్పుడు. 'అక్కా! ఇదా నీవు చేసిన పని, అందుకా నీ ఒళ్ళు ఇట్లా కాలింది. ఇంకా నీవు పోలీసులతో రాత్రి స్టౌ అంటించ బోయి ఒళ్ళు కాలిందని చెప్తే నేను నిజం అనుకున్నాను. బావగారికి టీ చేయబోయి స్టౌ అంటించావేమో నీ చీర అంటుకుందను కున్నాను. ఎంత తెలివి తక్కువ పని చేశావక్కా అర్థం లేని త్యాగాలతో నిండు జీవితాన్ని బలి చేసుకోవాలనుకున్నావా. నీవు అట్లా అనుకున్నా నేను మాత్రం నీవు బ్రతికున్నా చచ్చినా బావను పెండ్లి చేసుకోను. నేను చదువుకుంటున్న అమ్మాయిని. నా చదువు పూర్తయిన తరువాత ఉద్యోగం చేస్తూ నా కాళ్ళమీద నేను నిలబడి నాకు నచ్చినవాడిని, నన్ను మెచ్చినవాడిని చూసి అమ్మ నాన్నల అంగీకారంతో పెండ్లి చేసుకుంటాను. అంతేగాని నీ పిచ్చి త్యాగానికి నేను విలువనివ్వను.'

'అక్కా నీలో ఆత్మ విశ్వాసం పెంచుకో నీ జీవితాన్ని పరమార్థాన్ని ఎంచుకో. పాతకాలం ఆడవాళ్ళలా పిచ్చి ఆలోచనలు మానుకో. నీ కోసం నీవు బ్రతకడం నేర్చుకో. నీవు నిజంగా నీ భర్త మోహన్ ఈ లోకంలో ఒంటరివాడు కాకూడదనుకుంటే నీ భర్తకొరకైనా తిరిగి బ్రతుకు. నీకు పూర్తి ఆరోగ్యాన్ని ప్రసాదించమని ఆ భగవంతుణ్ణే ప్రార్థించు. అందుకు తగిన ఆత్మబలం సంపాదించుకో.' ఆవేశంగా అంటూ, అవునూ ఇంకా తనకు బావ ఎక్కడా కనిపించండేం, ' ఉండు మోహన్ బావ ఎక్కడ ఉన్నా వెతికించి నీ కళ్ళ ముందుకు రప్పిస్తాను' అంటూ వడివడిగా అక్కడినుంచి వెళ్లిపోయింది.

చెల్లెలి మాటలు విన్న పద్మ అవాక్కయ్యింది. తను అనుకున్న దేమిటీ జరిగినదేమిటీ. రాణీ అన్నట్లు తనది త్యాగమేనా. అంతా అయోమయంగా ఉంది. ఎంత తొందర పడింది తను. ఆమె మనసు విలవిలలాడింది. తన నిండు ప్రాణాన్ని బలి చేసుకోవాలనుకుంది. తనను కన్నవారిని కన్నీటి పాలు చేస్తూ తనను నమ్ముకున్న వాళ్ళందరికీ అన్యాయం చేసింది. ఆలోచిస్తున్న పద్మ శారీరికమైన బాధలకు, మానసికమాన ఒత్తిడికి తోడై ఊపిరి అందక గిలగిల కొట్టుకోసాగింది. ఇది చూసిన పద్మ తల్లి ఏడుస్తూ డాక్టర్ దగ్గరికి పరుగెత్తుకెళ్ళింది.

డాక్టర్లు వెంటనే వచ్చి పద్మను పరీక్షించి ఆక్సిజన్ అమర్చి, గ్లూకోస్ పెట్టి ఇంజక్షన్ ఇచ్చారు. పద్మ పరిస్థితి క్లిష్టంగానే ఉంది. బ్రతుకుతుందన్న ఆశ కనిపించటం లేదు. అయినా డాక్టర్లుగా తమ కర్తవ్యం తాము నిర్వహించారు. ఇదంతా చూస్తున్న పద్మ తల్లికి కూతుర్ని గురించిన ఆందోళన ఎక్కువయ్యింది. 'ఏమయ్యింది బాబూ నా బిడ్డకు, బాబూ నా బిడ్డను బ్రతికించండి మీకు దండం పెడ్తాను.' అంటూ వాళ్ళని ప్రాధేయ పడ సాగింది. పద్మ వల్ల ఆరాటం చూస్తుంటే జాలేసింది డాక్టర్లకు. ' భయం లేదమ్మా, ఏమి కాలేదు నీ బిడ్డకు, ధైర్యంగా ఉండు . ఎవరినైనా పిలిపించుకుని నీకు సాయంగా వుంచుకో.' అంటూ ధైర్యం చెప్తూ ఇంకా చేయవలసిన పనులు నర్సుకు చెప్పి, 'పేషంట్ జాగ్రత్త.' అని హెచ్చరించి వెళ్ళారు.

రాణీ తమ్ముళ్ని పంపించి బావ స్నేహితుల ఇళ్ళకు వాకబు చేసి మోహన్ ఎక్కడ వున్నదీ కనుక్కొని అతనికి అన్ని సంగతులూ వివరించి, పశ్చాత్తాపంతో సిగ్గుపడుతూ క్షమార్పణ కొరుతున్న తన బావకు ధైర్యం చెప్పి అక్క దగ్గరకు తీసుకు వచ్చింది మోహన్‌ను.

హాస్పటల్‌లో పద్మ పరిస్థితి చూసి దిగ్భ్రాంతి చెందారు. ఇద్దరూ ఏడుస్తున్న తల్లిని అక్కున చేర్చుకుని అక్క కేసి దీనంగా చూస్తూ ధైర్యం కూడ గట్టుకోవటానికి ప్రయత్నం చేయసాగింది రాణి. మోహన్ పరిస్థితి సరేసరి. పశ్చాత్తాపంతో కుమిలిపోతూ తన పద్మను తనకు దక్కించ మని నిండు మనసుతో శ్రీ వెంకటేశ్వరుని ప్రార్థిస్తూ పద్మ పక్కనే ఉన్న స్టూలు పై కూర్చున్నాడు మోహన్.

భగవంతుని అనుగ్రహం వల్ల డాక్టర్ల వైద్యం ఫలించి, చెల్లెలు రాణి ఇచ్చిన ఆత్మ విశ్వాసంతో మరణంతో పోరాడిగెలిచింది పద్మ. ఆమె ముఖంలో తిరిగి జీవకళ తొణికిసలాడింది. కళ్ళు తెరవగానే కంటి ముందు మొహన్ కనిపించాడు. పద్మ తనవైపు చూడగానే 'పద్మా నన్ను క్షమించు దీనికంతటికీ కారణం నేనే.' అంటూ బావురుమన్నాడు. అది చూసిన పద్మ 'ఏమండీ అలా అమకండి. మీరే నన్ను క్షమించండి. మీ మనసు నా వైపు ఎట్లా మళ్ళించుకోవాలో తెలియక నేనే తెలివి తక్కువగా ప్రవర్తించాను. నా చెల్లి రాణీ మనసు తెలుసుకోలేక దాన్ని బాధ పెట్టాను. రాణీ నా కళ్ళు తెరిపించింది. మీ ఇద్దరి మమతానురాగాలతో నాకు పునర్జన్మ ప్రసాదించారు. మీ తప్పు మీరు తెలుసుకున్నారు. నా అవివేకాన్ని నేను గుర్తించాను. మనిద్దరం మళ్ళీ కొత్త జీవితం ప్రారంభిద్దాం.' అంటూ ఆనందంగా నవ్వింది.

---

ఏమోయ్ ఆనందం, నువ్వెప్పుడూ నవ్వుతూ కనిపిస్తావ్ - నిన్ను చూడటమే సంతోషంగా ఉంటుంది.

'అంతేనండి - పుట్టినవాడు తనపేరు సార్థకం చేసుకుంటే, జన్మధన్యమవుతుందని ఆ మధ్య ఒక పత్రికలో చదివానండి.'

---

మిమ్మల్ని బాగా పరీక్ష చేశాను. మీరేమీ దిగులు పడకండి. ఈ జబ్బు వంశపారంపర్యంగా సంక్రమించినది - అన్నాడు డాక్టరుగారు సుదర్శనంతో.

'చల్లటిమాట చెప్పారు. మీ బిల్లు మా తాతగారికి పంపించండి-'

# LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

*** SPECIALIZING IN DIABETES ***

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

# BHAVATH SAI ENTERPRISES

**30 Marigold Lane • Marlboro • NJ 07746**
**Phone/Fax (908) 308-1709**

**For All Your Saree Needs**

Marriages/Occasions/Latest Designs
Kanjeevaram, Mysore, Kosa Silks,
Kalakshetra, Venkatagiri, Paturu, Etc.

**For Sumeet Asia Kitchen Machine**

110V, 3 Year Warranty
Grinder, Blender, Food Processor
A Must For Every Indian Kitchen
Idly, Dosa, Vada, Chutney & More

**For Tortilla Chef** 110V Chapathi Machine

Quick, Clean & Perfect Chapathis
Roti, Puri, Batura, Alu Paratha, Etc.
**Wholesale/Retail/Mail Orders Welcome**


**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

Telugu Fine Arts Society

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: ________________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

SPOUSE: ________________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

________________________
Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ________________________

________________________

ADDRESS: ________________________
No. Street

________________________
City State/Zip Code

PHONE: ________________________
Home Office

OCCUPATION: ________________________
Member's Spouse's

**I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

SIGNATURE:____________________ DATE:__________

**MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR**
**US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR**
**CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS**

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054**

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

Change in Address:
Name:________________________
Address:________________________

City/State/Zip Code____________________

________________________

# మళ్ళీ అమరావతి స్వప్నాలు

సత్యం శంకరమంచి




తలుపు తెరిస్తే భళ్ళున ఇల్లంతా వెలుతురు కమ్ముకున్నట్టు కపిలవస్తు నగరంనిండా వెలుగు. జనం కళ్ళలో వెలుగు. గబ గబ పరుగులు. తోసుకోటాలు. సందడి. అందరి ముఖాల్లో చెరగని చిరునవ్వులు. గుండెలన్నీ ఉయ్యాల లూగుతున్నాయి. సంబరం తెర్లిపోతోంది.

''రాజకుమారుడు తిరిగొస్తున్నాడంట!''

''బుద్ధుడయ్యాడంట!''

''రాజ్యమేలవలసిన రాజు లోకాన్నంతా ఏలుతున్నాడంట!''

''రాజాధిరాజులు కాళ్ళబడి మొక్కు లిడుతున్నారంట.'' గుస గుసలుగా చెప్పుకుంటూ గునగున పరుగులు. పెద్దలు సంబరాలు చూస్తూ పిల్లల చప్పట్లు.

రాజవీథిన కర్పూరోదకం కల్లాపి చల్లారు, ఆడవాళ్ళు రంగు రంగుల ముగ్గులు వలయాలు వలయాలుగా తీరుస్తున్నారు. కాళ్ళ గజ్జెలు ఘల్లు ఘల్లు మనగా జారిపోతున్న కరకంకణాలు పైకి తీసుకుంటూ ముక్కు-రలు పులుకు పులుకున మెరుస్తుండగా, ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ, ముచ్చట్లు చెప్పుకుంటూ ముగ్గు లేస్తున్నారు.

''అంతోసి అందగాడు అడవుల పాలాయెనే!''

''ఓ రోజు రాజు వొంటిన ఎండ సోకితే వారంపాటు కొళ్ళు కందిందట!''

'పవ్వళిస్తే పట్టు పరుపు దారం గుచ్చుకుందట! పాలమీది మీగడ పొరలో పంచదార పలుకు పంటికి కంటకమైందట!''

''అంత సుకుమారుడు అడవుల ఏ ఎండకాస్తెనో, ఏ వాన తడిసెనో, ఏ ముళ్ళ బాట నడిచెనో, ఏ కసురు కాయ కొరికెనో...'' అని వూసులాడుకుంటుంటే కళ్ళ నీళ్ళు రాగా ముక్కులు ఎర్ర బడగా, పదే పదే తుడుచుకుంటుంటే, ముక్కరలోని పుష్యరాగాలు ఎండకు ఎర్రగా మెరిసి, ముక్కులను మరింత ఎర్రగా చేస్తున్నాయి.

బాట నిండా పువ్వులు పరిచారు. మెత్తగా వొత్తి చూశారు. స్వామి పాదాలు ఎక్కడ కసుగందుతా యోనని మరింత వొత్తుగా పువ్వులు పోశారు. అంతః పురంలో యశోధర!

అలనాటి అర్ధరాత్రి నన్ను విడిచివెళ్ళిన స్వామి! ఈనాటి సుప్రభాతాన విచ్చేస్తున్నావా? మాట చెప్పకుండా మాయమయ్యావే! నేనడ్డు వస్తాననుకున్నావా ప్రభూ! మనసులోని కోరిక సూచనగా అన్నా అన్ని సౌకర్యాలు చేసి పెడుదునే! నేనడ్డమైతే నన్నే తొలగించుకుందునే! ఈ రోజు స్వామికి ఎలాగున స్వాగత మివ్వను? అద్దం ముందు అలంకరించుకోబోయింది యశోధర. తల దువ్వుకోబోయింది. తన ముంగురులు సరిదిద్దే స్వామి వెళ్ళిపోయిం తరువాత తిరిగి జడు దువ్వుకోలేదు. తల జడలు కట్టింది. అలాగే ఉండనీ అనుకుంది. చెక్కిలి దిద్దుకోబోయింది. ఆ చెక్కిలికి పెదవు లతికించి తన్ని తన గుండెలో పొదువుకున్న స్వామి! తన కళ్ళలో కళ్ళు పెట్టి ''నీ కళ్ళలోనే ఉదయ సాయం సంధ్యలున్నాయంటూ పవళ్ళూ రాత్రిళ్ళూ తన వొళ్ళో పడుకున్న స్వామి! తన విశాలమైన బాహువులతో ఈ శరీరాన్నందుకుని ఏక శరీరంగా చేసి మసలిన స్వామి! ఇన్ని రోజులకి తిరిగి వస్తున్నాడు.ఎలా అలంకరించను ఈ శరీరాన్ని, ఈ ముంగురుల్ని, ఈ చెక్కిళ్ళని, ఈ పెదవుల్ని, ఈ శరీరాన్ని కాదని, వద్దని వెళ్ళిపోయావుగా స్వామీ? మరి వీటిని అలంకరించను, అలాగే వుండనీ. యశోధర అలంకరించుకోలేదు. అలనాటి అర్ధరాత్రి తన స్వామి తన్ని విడిచిపోయిన రాత్రి కట్టుకున్న పీతాంబరాన్నే తిరిగి కట్టుకుంది.

శుద్ధోదనుడు కళవళ పడుతున్నాడు. నా బిడ్డ తిరిగి వస్తున్నాడు. రాజాధిరాజుల చేత పాదాలు కడిగించుకుని నా కొడుకు తిరిగొస్తున్నాడనుకుంటూ వెండి గడ్డం మెరుస్తుండగా అస్తిమితంగా పచార్లు చేస్తు న్నాడు. అంతలో మనవడు రాహులుడు తాత దగ్గరకొచ్చాడు. రాహులుణ్ణి గుచ్చి ఎత్తుకుని ''మీ నాన్న వస్తున్నాడయ్యా! మన మంతా స్వాగతం చెప్పాలయ్యా! పదయ్యా... పద'' అంటూ పొంగుతున్న కన్నీళ్ళు ఆపుకుంటూ ముందుకు నడిచాడు.

మంగళ వాద్యాలు మోగాయి.వీథుల్లో జనం కిక్కిరిసి వున్నారు. అల్లదుగో బుద్ధుడు! అల్లదే వెలుగు! వీథుల నిండా వెన్నెల! అందరి కళ్ళల్లో వెన్నెల! ఆగని కన్నీటి ధారలు! గుబ గుబ లాడే గుండెలు! జలజల రాలుతున్న పూలు! వొళ్ళు పొంగి పోయేట్టు జయధ్వానాలు! బుద్ధుడు అందరివైపు చూశాడు.

జన సముద్రం నిశ్శబ్దమై పోయింది. అందరికీ దిగ్భ్రమ! మైమరపు! రాజకుమారుడు సన్యాసి అయ్యాడు. రత్నకిరీటం లేదు. మణిహారాలు లేవు. కాషాయంబరాలతో, చిరునవ్వు తూపులతో అందరి కళ్ళలోకి చూస్తున్నాడు. ఆకాశంలోంచి కాంతి గోళం భూమిని తాకినట్టుంది. అందరూ నిశ్చేష్టులై చూస్తున్నారు.

స్వామి ముందుకు నడుస్తున్నాడు. పువ్వులు నలిగి పోకుండా నడుస్తున్నాడు. పువ్వులు తమ జన్మ ధన్యమైనట్టు బుద్ధుడి పాదాల కంటుకుని వదలటం లేదు. జనం బుద్ధుని పాదాల మీద పడిపోతున్నారు. కన్నీళ్ళతో కాళ్ళు కడుగుతున్నారు. ఆ చూపు, ఆ నవ్వు, ఆ అభయం! అందరూ ద్రవించి పోతున్నారు.

యశోధర ముందుకు వచ్చింది. తన శిరోజాల్లాగే స్వామి శిరోజాలు కూడా జటలు కట్టాయి. బుద్ధుడు యశోధరని చూసి చిరునవ్వు నవ్వాడు. యశోధరకు మాట రాలేదు. గొంతు విచ్చుకోలేదు. బుద్ధుడి పాదాలు తాకింది యశోధర. ఆ స్పర్శ అతిలోకంగా తోచింది.

ముందుకు వస్తున్న బుద్ధుడికి తండ్రి శుద్ధోదనుడు అన్నాడు. ''అయ్యా! నువ్వు నా కొడుకువి. నేను నీకు తండ్రిని. నువ్వు లోకానికి తండ్రివయ్యావు. లోకాలకు తండ్రివయిన నీకు నీ తండ్రి ఏ మివ్వుకో గలడు? నీ కొడుకునే నీకు కానుకగా ఇచ్చుకుంటాను'' అంటూ రాహులుణ్ణి బుద్ధుడికి అర్పించాడు. ఆ దృశ్యాన్ని పాల రాతిలో పలికించి మన కందించాడు అమరావతి శిలి.

## నా పాట

సాగిపో నాపాట ఈ నీట సెలయేట
అలల దారులలోన కలల తేరుల్వైన

ఆ తరగ ఉయ్యాల ఈ నురగ జంపాల
వెన్నెలంతా కరిగి పదముల్లల్లే వేళ ॥సాగి॥

నింగినీడలు వంగి నీరుమెరిసిన చోట
నీటిగుండెలు పొంగి నింగినంటిన పాట ॥సాగి॥

సాగితే సరిగమలు ఆగితే లయగతులు
ఆగిసాగిన చోట వాగులై స్వరజతులు ॥సాగి॥

— దూసి ధర్మారావు

*Sringavarapukota, AP*





# నేర్చుకో

## సన్నపురెడ్డి వెంకట రామిరెడ్డి

పేషెంట్ తాలూకు బంధువుతో ఓ అర్థగంట ఘర్షణ పడి పిండవలసిన కాడికి పిండి జేబులో కుక్కుకుంటూ నా వైపు ఆలవోకగా చూసి "నేర్చుకో" అన్నాడు డాక్టర్ సుబ్బరాజు.

నేర్చుకొనేందుకే నేనక్కడ చేరాను.

అయితే నేర్చుకొనేదేమిటో నా కింకా పూర్తిగా అర్థం కాలేదు.

పది మందికి పెట్టేంత స్తోమత లేకున్నా చేతి సాయమన్నా చేద్దామనే తపన నాకు మొదట్నించీ వుంది.

ఇంటర్ పూర్తవగానే పై చదువులకు కుదరక బాగా ఆలోచించే నేనిక్కడ చేరాను. ఇందుకు నేనెంతో ఆనందపడ్డాను కూడా - దారిలోనే చావకుండా కనీసం టౌను వరకైనా మా పల్లె రోగుల్ని తీసుకెళ్లేందుకు నేను నేర్చుకొనే పని ఉపయోగపడుతుందని.

నా ఆరునెలల కాంపౌండర్ సర్వీసులో ఇప్పటికే చాలాసార్లు డాక్టర్ ఆ మాటన్నాడు కాని దానర్థం నాకింకా సరిగ్గా తెలీడం లేదు.

పేషెంట్ తెచ్చిన సూది మందును సిరంజికెక్కిస్తోంటే నా వైపు ఉరిమి చూసి బాటిల్‌ను లాక్కుని పక్కన పడేసి క్రితం పేషెంట్ తాలూకు మందు మిగిలిన బాటిల్ నాకిస్తూ "నేర్చుకో" అన్నాడు డాక్టర్ మొదటగా ఐదు నెలల క్రితం.

అందులో తిరకాసేదో నా కర్థం కాలేదు.

అవసరం లేనపుడు మందు తెప్పించుకొమ్మని చెప్పటమెందుకో మరి!

తర్వాత కలరా సీజన్‌లోననుకొంటా. నైట్ డ్యూటీ చేయాల్సి వచ్చినపుడు రోగుల బాధ చూడలేక తెల్లవార్లూ వాళ్ల బాగోగులు చూస్తూ మేలుకొని ఎర్రటి నిద్రమత్తు కళ్ళతో డాక్టర్ వద్ద కెళ్లినపుడు "తెల్లార్లూ మేలుకున్నావా! మరీ అంత సెన్స్‌లెస్‌గా ప్రవర్తిస్తే ఎలా?... నేర్చుకో!" అన్నపుడు కూడా ఆ మాటకు అర్థం తెలిసి చావలేదు.

నేర్చుకోవటమంటే నా దృష్టిలో రోగులకి సేవ చేయడం. కాని ఆ అర్థం నాకిక్కడ ఆయన మాటలో స్ఫురించట్లేదు.

కలరా సీజన్ ఆరంభంలో డాక్టర్ అనేవాడు- "ఇంకా వెధవ వర్షాలు రాలేదోయ్ భాస్కర్!" అని.

"వర్షాలు రాకుంటే మాలాంటి రైతులగ్గానీ - మీకేం ఇబ్బంది సార్?" అని నేనంటే-

"అక్కడే నువ్వు పొరబడ్తున్నావ్. వర్షాలొస్తేనే గదా మన బిజినెస్ మూడు సెలైన్‌లు, ఆరు ఫీజులుగా రన్నయ్యేది. పూర్ ఫెలో నేర్చుకో!" అన్నాడు.

వైద్యాన్ని బిజినెస్ అనటంలో గల మర్మం నా కప్పుడు సరిగ్గా అర్థం కాలేదు. తర్వాత పది రోజులకే బాగా స్పష్టంగా తెలిసి వచ్చింది.

'ఎండాకాలం నీళ్లమ్ముకొనే కూల్ డ్రింక్ షాపులకీ, వర్షాకాలం నీళ్ల మందు అమ్ముకొనే ఆస్పత్రులకీ మించిన బిజినెస్ మరొకటి లే'దని మా మిత్రుడొకడు అనే మాటకి అర్థం ఇప్పుడు బాగా అవగాహనకొస్తోంది.

ఆ రోజు పది గంటల ప్రాంతంలో ఏడుపుల భుజాల మీదుగా ఓ పేషెంట్ వచ్చింది.

వయస్సు అరవై ఏళ్లుంటాయి. అస్తి పంజరానికి వల్లిటి చర్మపు తొడుగును వేసినట్టుగా వుంది. వాంతులు, బేదులకు కూడా ఓపిక లేని స్థితిలో వుంది.

మా డాక్టరు బాగా హడావిడి చేశాడు.

పేషెంట్ వచ్చిన ప్రతి మొదటి క్షణాల్లో ఇలాగే కల్లోల సముద్రదువుతాడు. చివరి క్షణాలు సమీపించే కొద్దీ ఎందుకో మరి ప్రవాహం సాగిపోగా అక్కడక్కడా గుంటల్లో మిగిలిన నీళ్ళలా నిర్వేదంగా వుంటాడు.

సెలైన్ బాటిల్ లోంచి ఒక్కో బొట్టు నిశ్శబ్దంగా హృదయంలో క్షణాన్ని లెక్కబెడుతూ రాల్తోంటే అక్కడి పరిస్థితి కొద్దిగా సద్దుమణిగింది.

పేషెంట్లను చెక్ చేసి డాక్టర్ మధ్యాహ్న భోజనానికి ఇంటికి వెళ్ళాడు.

ముసలామెకు సంబంధించిన మనుష్యులు మంచం పక్కనే నిల్చుని వున్నారు. ఒకామె కూతురు కాబోలు చాలా ఆందోళనగా వుంది. వాంతులు, బేదులతో తడిసిన ఆమె బట్టల్ని సరిజేస్తోంది.

మిగిలిన ఇద్దరు మగాళ్ళూ కొద్దిగా అటూ ఇటూ తప్పుకు తిరుగుతున్నారు. నిజం చెప్పాలంటే అసహ్యం ఫీలవుతున్నారు.

"నీకేం గావాలమ్మా యామె?" అడిగాను మంచం పక్కన నిల్చున్నామెతో

"మా యమ్మ సార్!" చెప్పింది. "నేనొక్కదాన్నే మా యమ్మకు. బో కష్టం జేసే ముసిల్ది. నిన్న గూడా గంపెడు గడ్డి దెచ్చింది. సందెదు కట్టెల్దెచ్చింది. రెక్కలు ముక్కలయ్యేట్టు పన్జేసి ఇన్నాళ్లూ మమ్మల్ను సాకింది. వద్దే... సద్ది సంగటి తినొద్దే అంటే... పాసిపోయ్యిన సద్ది దాగింది. మా పానాల మీదికి దెచ్చింది." అంది ముక్కు చీదుకుంటూ.

"పొద్దుగూకే వయసు సారూ! రోగాలూ రొట్టలూ రాకుండా యాడుంటయ్... ఏదో బతికితే ఇంటికాడ ఆ పనీ యీ పనీ సేస్తావుంటదని తీస్కొచ్చినం" అన్నాడు ముసల్దాని అల్లుడు కాబోలు- చాలా తేలిగ్గా.

నాకు అసహ్యం కలిగింది అతని మీద. 'మనుష్యుల మధ్య ఇంత తేలిక సంబంధాలుంటాయా' అన్పించింది. జీవితాంతం వాళ్ల కోసం అవయవాల్ని అరగదీసికొన్న ముసలామె యిప్పుడు అవసరం లేనిదిగా కన్పిస్తోంది.

ఇదే రోగం - పని చేయలేని స్థితిలో ఆమెను త్రోయించి వుంటే, పరిస్థితి ఎలా వుండేదో మరి! హాస్పిటల్ అనేది ఒకటుందనే విషయం మెదడులో తట్టి వుండేది గాదేమో!

అర్ధగంట తర్వాత అతనే మాట్లాడాడు "బాటిల్లు ఇంకా తేవాల్నా సారూ?" అని.

"ఏమో! అవసరపడొచ్చు. డాక్టర్ రావాలి గదా!" చెప్పాను.

"ఇంటికి బోవాల సారో!" అన్నాడు.

నాక్కోపం వచ్చింది. "ఇద్దరైనా పేషెంట్ వద్ద వుండకుంటే ఎలా?" అన్నాను.

వెంటనే అతను చెప్పాడు "సారూ! కూలికి బోతే కడుపు నిండాల. ముసల్దాన్ని యిడ్సి పోవాలంటే నాకూ నొప్పిగానే వుంది. అయితే... సచ్చే దాని కోసం నేనిడుంటే ఇంటి కాడ పిల్లోల్లు కూటికి సావరా సారూ? కడుపుకింత కూడైనా కావాలి గద్సారూ!" అని.

నాకు తల తిరిగి పోయింది. వాళ్ల బాధ బాగా అర్ధమైంది. ఆర్థిక సమస్యల ముందు బంధుత్వాల బలమెంత?

వెల్తా వెల్తా కొంత డబ్బు భార్య చేతిలో పెట్టి వెల్లాడతను.

ముసలామె పరిస్థితి ఆందోళనకరంగానే వుంది.

సాయంత్రం ఐదు గంటల వరకూ డాక్టర్ కూడా అవీ ఇవీ ఇంజక్షన్లు చేసి పెదవి విరిచాడు.

"చాలా సీరియస్ కేస్" అన్నాడు ముఖమంతా ఆ భావం ప్రతిఫలించేలా.

"ఈమె అనేమిక్ పేషెంట్. అందులోనే సివియర్ కలరా. రెండ్రోజులు ముదరబెట్టి తెచ్చారు. పాతకాలపు పిండమై బతకింది. ఇంకొకరై వుంటే ఇంటి వద్దే... 'చావాల్సింది' అన్నట్లుగా చేయి వూపుతూ పెదవి విరుపుతో మరో పేషెంట్ వద్దకు నడిచాడు.

బద్దలయ్యేందుకు సిద్ధంగా వుంది ముసలామె కూతురు.

"మీ కాళ్లు బడతా సారో! మా యమ్మను బతికియ్యండి. ఈ ముండే మాకు పెద్ద దిక్కు సారో!" అంది డాక్టర్ కాళ్ళ మీద పడుతూ.

"మేముండేది బతికియ్యాలనే" అంటూ ఇంకో పేషెంట్ జబ్బలో సూది బలంగా దింపుతూ "డబ్బుందా?" అడిగాడు.

ఎవర్నో అర్ధం కాక ఆమె దిక్కులు చూస్తోంటే - "నిన్నే" అన్నాడు గట్టిగా.

"ఉంది సారూ!" చెప్పింది ఆమె.

"అయితే హెమాక్సిల్ అని మందు బాటలుంటది. రాసిస్తా. తెచ్చుకో" అంటూ సిరంజి లాగి నా కందిస్తూ తన సీటు వద్దకెళ్లాడు.

ప్రిస్క్రిప్షన్ రాసి ఆమె చేతిలో పెడుతోంటే అడిగింది "ఎంతయిద్ది సారూ?" అని భయం భయంగా.

"డెబ్బై ఐదు రూపాయిలు" చెప్పాడు.

ఆమె లబోదిబోమంది. "నా కాడ అంత లెక్కలేదు సారో. మా యింటాయన గూడా లేడు" అంటూ ఏడ్చింది.

"సెల్పుక రా పో" కోపంలో అసహ్యతను మిక్స్ చేసి గాండ్రించాడు.

ఆమె ఆదరా బాదరా బైటకెల్లింది.

వాళ్ల బతుకుల మీద నాకు చాలా జాలేస్తోంది. తల్లి కోసం నిజంగా బాధపడుతోందామె.

పావు గంటలో భర్తను వెంటేసుకొచ్చింది.

అతన్ని చూడగానే డాక్టర్ మండి పడ్డాడు.

"నీ కసలు బుద్ధుందటయ్యా? ఇంత సీరియస్ కండిషన్లో కూడా నీలాంటి వాళ్లు యిలా అజాగ్రత్తగా ప్రవర్తించబట్టే మేమేం చేయలేక పోతున్నాం. మాకుండే శ్రద్ధలో పదో వంతన్నా మీకుండాలిగా! హాస్పిటల్లో తీసికొచ్చి పడేస్తే సరిపోతుందా? డాక్టర్లేమన్నా దేవుడనుకొన్నారా? బుద్ధుండాలయ్యా - బుద్ధి" అంటూ గట్టిగా మందలిస్తూ "ఆ చీటిలో బాటిల్ తెచ్చుకుంటావా? పేషెంట్ని ఇంటికి తీసికెల్తావా?" అడిగాడు సీరియస్గా

అతను రెండు చేతులు ముకుళించి "దయ జూపండి సారూ! కూలీ నాలీ జేసుకునేటోల్లం. ఈడికే మా ఆడదాని తాలిబొట్టు కుదువబడింది" ప్రాధేయపడ్డాడు.

"నీకు తెలిసిన వాళ్ళ వద్ద అప్పు తీసుకొని పట్టా పో" డాక్టర్ గద్దించడంతో అతను బైటకు పరుగెత్తాడు.

ఆమె తల్లి మంచం వద్ద ఆరాటపడుతోంది. మంచం చుట్టూ తిరుగుతోంది. తల్లి ముఖంలోకి గుచ్చి గుచ్చి చూస్తోంది - లోతుల్లో దాగిన జీవ కళ సాక్షాత్కరిస్తుందేమోనని.

పావు గంటలో తిరిగి వచ్చాడు అతను - హెమాక్సిల్ బాటిల్తో.

అప్పటికే చీకటిపడింది. లో వోల్టేజి కారణంగా బల్బులు ఎర్రగా మినుకు మినుకుమంటున్నాయి.

బాటిల్ తీసుకొని కర్టన్ చాటు కెళ్ళాడు డాక్టర్.

"భాస్కర్......" పిల్చాడు లోపల్నించి.

ఖాళీ అయిన సెలైన్ బాటిల్ తీసి మరో బాటిల్ తగిలించి డాక్టర్ వద్ద కెల్లాను.

"కొద్దిగా మిగిలిన హెమాక్సిల్ బాటిల్ ఉండాలనుకొంటా -నిన్నటిది..." నాకేసి చూస్తూ అడిగాడు.

"ఉంది సార్!" చెప్పాను.

నాలో ఏదో ఆశ డాక్టర్గారు వాళ్ళకేమైనా సాయం చేయకపోతాడా? అని.

"తీసుకురా పో!"

స్టోర్ రూంలో కెళ్ళి నిన్నటి బాటిల్ గుర్తించి పట్టుకొచ్చాను. బాటిల్లో ఇంకొంత హెమాక్సిల్ ద్రావణం మిగిలి వుంది.

"కోడూరు పేషెంట్ పరిస్థితి ఎలా వుందో చూడు." బాటిల్ అందుకొంటూ అన్నాడు.

"ఇప్పుడే సెలైన్ మార్చాను సార్!"

"బాలాజి పల్లె పేషెంట్...?"

నేను పేషెంట్ల కేసి కదిలాను. ఒక్కొక్కర్నీ చెక్ జేసుకొంటూ వచ్చేసరికి డాక్టర్ హెమాక్సిల్ బాటిల్లో ముసలామె మంచం వద్ద కొచ్చాడు.

బాటిల్ స్టాండుకు తగిలించి నీడిల్ ఆమె చేతి నరానికి గుచ్చుతూ "ఇందులో మూడు ఇంజక్షన్లు కూడా ఎక్కించాను. బాటిల్ పూర్తయ్యేసరికి ఇచ్ఛితంగా కోలుకోవాలి" అన్నాడు.

రోగులందర్నీ ఒకసారి చెక్ చేసి ఇంటి కెళ్ళాడు.

రోగుల తాలూకు బంధువులు టిఫిన్ కారియర్లలో గుడ్డ మూటల్లో తెచ్చుకొన్న అన్నాన్ని భోం చేసేందుకు ఉపక్రమించారు.

కొందరు - రోగులకి బ్రెడ్డు, పళ్ళూ లాంటివి తినిపిస్తున్నారు.

బల్బులు ఒక్కసారిగా పూర్తి జీవం పుంజుకొన్నాయి.

నేనూ కర్టెన్ చాటుకెళ్ళి నాలుగు మెతుకులు తిని బైట కొచ్చేసరికి ముసలామె మంచం వద్ద ఆవిడ కూతురు ఆరాటపడుతూ కన్పించింది.

"నా కేందో బయమేస్తా వుంది సారో!" అంది పైట చెరను నోట్లో కుక్కుకొంటూ.

నేను మంచం దగ్గరగా వెళ్ళి నిల్చున్నాను.

ముసలామె ముఖంలో చైతన్యం ఓల్టేజి తగ్గిన బల్బులా క్రమంగా బలహీనమవుతోంది. పల్స్ కూడా వీక్ అయినాయి. ఊపిరి నెమ్మదిగా ఆడుతోంది. ఆమెలోంచి ఏదో జారిపోయే స్థితి.

నాకు కంగారేసి డాక్టర్ ఇంటి వద్ద కెళ్ళాను.

"ఏం భాస్కర్?" అడిగాడు నన్ను చూడగనే డాక్టర్" ఏనీ సీరియస్?" నేను చెప్పాను.

డాక్టర్ తాపీగా వూపిరి వదిలేశాడు." అది నాకు ముందే తెలుసు ఆఖరి ప్రయత్నం చేశాను... ఐయామ్ సారీ... ఆమె బతకదు -

నువ్వేం బాధపడాల్సిన పన్లేదు. ఇంటి దగ్గరే సీరియస్ కండిషన్... మనమేం చేద్దాం చెప్పు? ఆమె చనిపోవచ్చు. వాళ్ళ బంధువుల్ని తీసికెళ్ళమని చెప్పు. ఎవ్వరినీ ఏడవ నీయొద్దు - హాస్పిటల్‌కి చెడ్డ పేరు." అన్నాడు.

నేను హాస్పిటల్‌కు వెళ్ళాను.

ఇంకా పాతిక భాగం మందు వుంది బాటిల్‌లో. ముసలామె ప్రాణాలు జారిపోయే స్థితిలో వున్నాయి.

డాక్టర్ గారి చివరి సందేశం చెప్పాను.

తర్వాత పది నిమిషాలకే ముసలామె చివరి శ్వాస వదిలింది.

కొద్దిపాటి రోదనల వెనక శవం బైటకు కదిలింది. నేను పడుకున్నాను గాని నిద్ర రావట్లేదు.

వాళ్ల బీదతనమే కళ్ల ముందు మెదల్తోంది.

ముసలామె గాజు కళ్ళ నిశ్చలత్వమే కంటి రెటీనా మీద దృశ్యాలుగా అలుముకోంటోంది.

లేచి ఆమె మంచం వద్ద స్టాండుకున్న బాటిల్ తీశాను - స్టోర్ రూంలో వేద్దామని.

నాకేదో అసహజత్వం తోచింది బాటిల్. చేతిలోకి తీసికోగానే చాలా పల్చటి రంగు ఇందాకా నిశిత దృష్టితో చూడలేదు.

రంగు వెలిసిన ద్రావణంలా......

మందులు ఎక్కించానన్నాడు. అయినా రంగు మారదుగా?

నాలో అనుమానం వేరు పురుగైంది. కర్టెన్ల వెనక టేబుళ్ళ మీద వెదికాను. స్టోర్ రూంలో వెదికాను. ఉహూ... నా సందేహానికి సాక్ష్యం దొరక లేదు... బీరువా బీగాలు నా వద్ద లేవు.

తెల్లవార్లూ అనుమానం నన్ను పురుగులా తొలుస్తూనే వుంది.

ఉదయం పది గంటల ప్రాంతంలో...

హెమాక్సిల్ బాటిల్ నాచేతికిచ్చి "హైమ మెడికల్స్ వాళ్ళకిచ్చిరా. నేనిచ్చానని చెప్పు" అని డాక్టర్ అన్నప్పుడు నాకు ఒళ్ళంతా కంపరమెత్తింది.

"ఇది... రాత్రి ముసలామెకు......" నేను పూర్తి చేయబోయే లోపలే "అవును... వెళ్ళి ఇచ్చిరా" అన్నాడు.

డాక్టర్ మీద నాకు నరనరాల్లో అసహ్యం పెల్లుబికి వస్తోంది.

"అంత బీద వాళ్ళ వద్ద యీ పనిచేయటం బాగలేదు సార్! కొద్దిగా మిగిలిన మొన్నటి హెమాక్సిల్‌లో డిస్టిల్డ్ వాటర్ కలిపి ఆమెకు ఎక్కించినట్లున్నారు. అందుకే చచ్చింది. మీరు యీబాటిలే ఎక్కించి వుంటే బతికుండేదేమో!" అన్నాను.

"డోంటాక్ ఫూలిష్‌లా" గర్జించాడు!! అంత సీరియస్ కండిషన్లో వుండే ఏజ్డ్ పేషెంట్ బతకడం ఎక్కడైనా చూశావా! చావటం ష్యూర్. ఏదో మన ప్రయత్నం మనం చేయాలి గాబట్టే యీ వైద్యమంతా"

"అలాంటప్పుడు మీరు అనవసరంగా కూటికి కూడా గతి లేని బీద వాళ్ళ చేత తాళి అమ్మించి బాటిల్ తెప్పించటమెందుకు?" నాలో ఆవేశం పొంగుతోంది.

డాక్టర్ నాకేసి పిచ్చి వాణ్ణి చూసినట్టు చూశారు.

"ఆమె చస్తుంది. ఫిజెవడిస్తాడు? నువ్విస్తావా? ఇలాంటి కేసుల్ని నా సర్వీసులో ఎన్నో చూశాను. వాళ్ళ వద్ద ఫీజు రాబట్టాలంటే ఇంతకన్నా గత్యంతరం లేదు. ఫూలిష్‌గా ప్రవర్తించకు చూసి నేర్చుకో" అన్నాడు.

నాకు అసహ్యంతో బాటు కోపం కూడా పెరిగింది.

"ఛీ! నేను మీ వద్ద వైద్యం నేర్చుకొందామని వచ్చాను గానీ - శవాలతో వ్యాపారం చేసేందుక్కాదు. ఇది నేర్చుకోవటం కన్నా వీథుల్లో అడుక్కోవటం మేలు" గట్టిగా అంటూ బాటిల్‌ని నేలకేసి విసిరి విస విస బైటకు నడిచాను.

పగిలిన బాటిల్ శబ్దం నా చెవుల్లో భల్లుమంది.

పేషెంట్ల తాలూకు బంధువులు వింతగా నాకేసి చూడటం కంటి చివర్లోంచి స్ఫురిస్తూనే వుంది. ●

## శ్రీ కృష్ణుడు

లేకున్నచో శ్రీ కృష్ణుని చరితం
కొనసాగునా ముందుకు మహాభారతం
అధర్మానికి పట్టించి ఆయన భరతం
స్మరింపబడుచున్నాడు కదా నిరంతరం

– శ్రీనివాస్
*Hyderabad, India*

## భీషణ ప్రతిజ్ఞ

– కేశవరావు సలాది
విశాఖపట్టణం, ఆంధ్ర.

భరతదేశ పౌరులమ్ – మేము కర్మవీరులం
మాతృభూమికొరకు – మేము ప్రాణములను ఒడ్డెదమ్
దీక్షతో శ్రమించెదం – త్యాగములే చేసెదం భరత॥

జనని కన్న జన్మభూమి – మిన్నయంచు ఎంచెదం
మనం పెంచుకున్న జాతి – సంపదలను పంచెదమ్
మంచి మనలో పెంచెదం – శత్రుమూక నణచెదం భరత॥

దేశరక్షణే మనకు – ప్రాణమంచు ఎంచెదం
ఇరపై సూత్రాలమలుకు – ముందడుగును వేసెదం
వీరులపై నిలచెదం – మాతృ ఋణం తీర్చెదం భరత॥

మిత్రత్వమే మనకు – ఎప్పుడు శ్వాసయంచు తెలిపెదం
కాదని ఎదిరించిన – వారెవరినైన సహించం
దుష్టత్వము భరించం – మౌనాన్ని వహించం భరత॥

పరిశ్రమల పురోగతికి భుజం భుజం కలిపెదం
దేశప్రజల సుఖంకొరకు విరామమే మరచెదం
క్రమశిక్షణ పెంచెదం – ప్రగతి బాట నడిచెదం భరత॥

**JYOTHI SILKS & JEWELS**
19 RUTGERS LANE
PARSIPPANY, NJ 07054
201-882-2829 FAX 201-575-4482

*IMPORTERS AND DIRECT MARKETEERS OF PURE KANCHIPURAM SILK SAREES, FINE CREPE SILK SAREES & JADES & RICE PEARLS 22K GOLD JEWELRY.*

EVERY SAREE IS ONE OF ITS KIND.

**ALSO**

WE TAKE ORDERS FOR CUSTOM MADE
**22K GOLD JEWELRY**
PURE SILVER ARTICLES, SILVER IDOLS & COINS AS PER THE MODELS AVAILABLE WITH US OR AS PER YOUR MODELS.

SPECIAL PRICES FOR
RELIGIOUS ORGANIZATIONS AND MARRIAGE PURCHASE.

## ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS

K.V.Rao

1. The most bird is the cassoway(Australia and New Guinea). It has powerful legs and knife like claws. A kick from a cassoway can kill or cripple.
2. Most birds are edible, except for their intestines, eating which can lead to poisonous effects like vomiting and diarrohoea or even paralysis depending what the bird has in its stomach. About an year ago, scientists working at Galapagallos island found a particular bird totally poisonous to humans. They have not yet named it pending the classification and grouping it.
3. The flying dragon is a lizard that lives in Asia and in the East Indies. It can spread out folds of skin to form 'wings' that it uses to glide thro' air.
4. The hummingbird can fly straight up like a helicopter and can hover in front of a flower to suck nectar.
5. Eagle Owl is the largest of owl families, which has about 120 species. It has large orange colored eyes. It lays eggs on the ground itself !
6. Hummingbird ! The smallest one is about 5 cms long and its eggs are about the size of peas, white in color. Remember, there are many varieties of hummingbird, which are much bigger. All have long noses.
7. Swift is considered as the fastest bird, going up to recorded speeds of 80 mph without wind behind it.
8. Falcons, a type of eagle, is/was the pet of kings/Maharajahs. Even now, Saudi Arabian princes have them as pets.
9. Ostrich ! They grow upto 200 lbs.
10. Albatross, a sea bird, has been measured to have wingspans upto 8 ft.
11. They can fly really high ! During migrations, birds have been known to cross Himalayas !
12. The ostrich !
13. Small size parrots(sold in Woolworth stores) come in different colors both pure and mixed combinations. By genetic selective breeding, the scientists have got almost pure colors, except bright red ones. The South American Macaws come in different combination of colors, but none in one single color except white.and blue.
14. Kingfisher, a blue colored bird, seen mostly along streams and rivers is considered the best of all. It dives from branches of tree and and goes after its prey with amazing speed to catch the fish, in water.
15. The body of a male scorpion fly ends in what it looks like a scorpion's sting. That's how they got the name. It is a harmless insect living on fruits only.
16. Only one instance is known in this century. In Norway, many years ago, a small girl was playing in the backyard when a golden eagle swooped down and picked up the girl. Somehow the child slipped before the eagle could reach its nest, and fell into a bushy ledge. The search team found the girl later with minor abrasions.
17. The first known bird with claws on its wings lived some 150 million years ago, belonging to Archaeopteryx family. The South American hoatzin has rudementary claws on its wings in early life which it looses, as it grows.
19. It is very unusual to have really fierce fight among the birds, because, the 'defeated' bird flies away or runs away. When a wild turkey and a peacock fight for their territorial places, they really fight hard. Normally a defeated turkey lies down acknowledging its defeat. The peacock does not understand that gesture, and pecks at it until it dies.
18. Most commonly petted birds are the doves.
20. Of course, peacock ! Colorful mackaws come a close second.

.........................

DO YOU KNOW

The world's largest glacier 'Upsala' is 50 miles long and is in Argentina !

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

Hours
Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS Travel Agency Representative

Member ASTA American Society of Travel Agents